తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సోమవారం జనవరి 12, 2026 | సంపుటి :03 | సంచిక :192 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
తెలుగు-వెలుగు
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

# 1000 ఏళ్ల తర్వాత కూడా

## ఈ ఆలయంపై జెండా ఎగురుతూనే ఉంది: ప్రధాని మోదీ



- గత ప్రభుత్వాలు బానిస మనస్తత్వంతో సోమనాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు మరియు దాని ప్రాముఖ్యతను విస్మరించడానికి ప్రయత్నించాయని ప్రధాని విమర్శించారు.
- స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ పటేల్ చేపట్టిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నారని ఆయన ధ్వజమెత్తారు.
- భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ క్షత్రాన్ని సందర్శించాలని నిర్ణయించుకున్నప్పుడు కూడా అభ్యంతరాలు వ్యక్తం చేశారని పేర్కొన్నారు.
- విదేశీ దురాక్రమణదారులు అనేక దండయాత్రలు చేసినప్పటికీ, 1000 ఏళ్ల తర్వాత కూడా ఆలయంపై జెండా ఎగురుతూనే ఉండటం భారత దేశ స్ఫూర్తికి మరియు దృఢసంకల్పానికి నిదర్శనమని చెప్పారు.

ఇంటర్నెట్‌డెస్క్: సోమనాథ్ ఆలయ చరిత్రను తుడిచిపెట్టేందుకు గత ప్రభుత్వాలు ప్రయత్నించాయని ప్రధాని మోదీ అన్నారు. బానిస మనస్తత్వంతో దాని ప్రాముఖ్యతను విస్మరించారని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి విమర్శలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సర్దార్ పటేల్ చేసిన ఆలయ పునర్నిర్మాణ ప్రయత్నాలను అడ్డుకున్నారని విమర్శించారు. భారత తొలి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ ఈ పుణ్యక్షత్రాన్ని సందర్శించాలని నిర్ణయించుకున్నప్పుడు అభ్యంతరాలు వ్యక్తం చేశారని ధ్వజమెత్తారు. మూడు రోజుల గుజరాత్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ సోమనాథ్ ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు.
సోమనాథ్ పై విదేశీ దురాక్రమణదారులు అనేక దండయాత్రలు చేశారని ప్రధాని అన్నారు. ఈ ఆలయం.. ధైర్యం, త్యాగాలు, దృఢసంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. 1000 సంవత్సరాల తర్వాత కూడా ఆలయంపై జెండా ఎగురుతూనే ఉందని, అది భారత దేశ స్ఫూర్తిని ప్రపంచానికి చాటుతోందని వెల్లడించారు. సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్.. భారతదేశ విశ్వాసానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఆ స్వాభిమాన్ పర్వ్‌లో పాల్గొనడం ఒక గొప్ప జ్ఞాపకమన్నారు. పేజ 2లో ▶

## ఏదో ఒక రోజు కేరళలో అధికారంలోకి వస్తాం: అమిత్ షా



ఏదో ఒక రోజు భాజపాకు చెందిన నేత కేరళకు సీఎం అవుతారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తంచేశారు. భాజపాకు తిరువనంతపురం కీలక మైలురాయని అభివర్ణించారు. పేజి 2లో ▶

## ఫోన్, ఇంటర్నెట్ వాడని అజిత్ ఢోబాల్..




భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ ఫోన్, ఇంటర్నెట్ వాడరట.

# హైదరాబాద్-విజయవాడ

## హైవేపై ఒక్కసారిగా పెరిగిన రద్దీ




## అమరావతిపై అసంబద్ధ ప్రకటనలతో జగన్ నవ్వుల పాలు: యనమల



అమరావతి: రాజధాని అమరావతిపై అసంబద్ధ ప్రకటనలతో జగన్ నవ్వులపాలవుతున్నారని తెదేపా సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు అన్నారు. రాజ్యాంగంలో క్యాపిటల్ అనే పదం లేదనడం ఆయన అవగాహనారాహిత్యానికి నిదర్శమని చెప్పారు. ఈ మేరకు యనమల ఓ ప్రకటన విడుదల చేశారు. "రాజధానిపై వేర్వేరు మాటలు చెప్పడం.. జగన్ గందరగోళాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రపంచంలోని అనేక రాజధానులు నదీతీరాల పక్కనే ఉన్నాయి. అమరావతి అభివృద్ధి చెందకూడదనేదే జగన్ వ్యాఖ్యల ఉద్దేశం. రాష్ట్రానికి పెట్టుబడులు రాకూడదనే లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తోంది" అని యనమల పేర్కొన్నారు.

# ఘనంగా గండికోట ఉత్సవాలు ప్రారంభం

కడప: వైఎస్సార్ కడప జిల్లా పర్యాటక ప్రాంతం గండికోటలో ఆదివారం ఘనంగా వారసత్వ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన పర్యాటకులు, కళాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రులు, కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలు ప్రారంభించారు.
ఉత్సవాల్లో భాగంగా సంప్రదాయ నృత్యాలు, జానపద గీతాలు, వీణ, నాదస్వర ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. హస్తకళల ప్రదర్శన, స్థానిక వంటకాల స్టాళ్లు సందర్శకులకు ప్రత్యేక అనుభూతిని కలిగించాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాల ద్వారా గండికోటను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర మంత్రులు తెలిపారు. ఉత్సవాలు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి.



## శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిది: హరీశ్‌రావు



హైదరాబాద్: సినిమా టికెట్ల ధరల పెంపుపై హైకోర్టు మొట్టికాయలు వేసినా సర్కారు తీరు మారలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. థియేటర్లలో కంటే సచివాలయంలోనే సస్పెన్స్ థ్రిల్లర్ సినిమా నడుస్తోందని వ్యాఖ్యానించారు. సినిమాటోగ్రఫీ మంత్రికి తెలియకుండానే ధరల పెంపు జీవో ఇచ్చారని హరీశ్‌రావు విమర్శించారు. శాఖ ఒకరిది.. పెత్తనం మరొకరిదని ఎద్దేవా చేశారు. నచ్చిన వారి సినిమాల టికెట్ల ధరల పెంపునకు అనుమతి ఇస్తారా? అని ప్రశ్నించారు.

# అత్యాధునిక పద్ధతిలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలు: మంత్రి ఉత్తమ్




హైదరాబాద్: ఎస్ఎల్‌బీసీ పనుల పురోగతిపై మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్, ఇంజనీర్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, ఇంజనీర్లతో మంత్రి సమావేశమై పనుల పురోగతిపై చర్చించారు. యుద్ధ ప్రాతిపదికన పునఃప్రారంభ పనులు చేపట్టాలని ఆదేశించారు. సొరంగం తవ్వడానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించనున్నట్లు మంత్రి తెలిపారు.

## పవన్‌కల్యాణ్ అరుదైన ఘనత..

### 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' టైటిల్




సినీ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అరుదైన ఘనత సాధించారు. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యులైన ఆయన.. ప్రాచీన జపనీస్ కత్తిసాము కళ 'కెంజుట్సు'లో అధికారికంగా ప్రవేశం పొంది అంతర్జాతీయ గౌరవాన్ని సాధించారు.

# పోలవరం - నల్లమలసాగర్‌పై

## సుప్రీంలో విచారణ.. లీగల్ టీమ్‌తో మంత్రి నిమ్మల సమీక్ష

- లీగల్ టీమ్‌కు దిశానిర్దేశం: సోమవారం సుప్రీం కోర్టులో జరగనున్న విచారణలో రాష్ట్ర ప్రభుత్వం తరపున బలమైన వాదనలు వినిపించాలని మంత్రి లీగల్ టీమ్‌కు సూచించారు.
- పాల్గొన్న అధికారులు: ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ సాయిప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి మరియు అంతర్రాష్ట్ర సాగునీటి విభాగం ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు.
- రికార్డుల సమర్పణ: కేసుకు సంబంధించిన అన్ని రికార్డులను వెంటనే లీగల్ టీమ్‌కు అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.



# ఆరు పదుల వయసులో మహిళామణుల భరతనాట్యం



త్రిస్సూర్: వారందరి వయసు 60ఏళ్లపైనే. వారిలో కొందరు గృహిణులు, మరికొందరు ఉద్యోగ విరమణ చేసినవారే. వయసు మీదపడటంతో కొందరు ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. అయినప్పటికీ వారిలో అభిరుచులు ఏమాత్రం తగ్గలేదు. ఆరు పదుల్లోనూ శాస్త్రీయ నృత్యాన్ని సాధన చేస్తూ వేదికపై ప్రదర్శించడం విశేషం.

కేరళ త్రిస్సూర్‌లోని కుట్టనెల్లూర్ హిల్స్ గార్డెన్‌కు చెందిన ఓ పది మంది మహిళలు.. కొంతకాలం క్రితం జానపద నృత్యం 'తిరువతిరకళి'ని ప్రదర్శించారు. అయితే, అదే సమయంలో భరతనాట్యం ఎందుకు నేర్చుకోకూడదని వారి శిక్షకురాలు, నృత్యకళాకారిణి ఆర్ఎల్‌వీ సౌమ్య సుజీత్ చేసిన సూచన వారిలో ఆలోచనలో పడేసింది. తొలుత వెనుకంజ వేసినప్పటికీ.. సౌమ్య ప్రోత్సాహంతో భరతనాట్యంలో ఓనమాలు నేర్చుకున్నారు. ఆమె సారథ్యంలోనే కొవిడ్-19 సమయంలో ప్రారంభించి మూడేళ్లపాటు సాధన చేసి ప్రావీణ్యం సంపాదించారు. ఇటీవల స్థానికంగా నిర్వహించిన కార్యక్రమంలో మనవళ్లు, మనవరాళ్ల సహా కుటుంబ సభ్యుల ముందు ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు.

# కాటేసిన నాగు.. మూడు పాములతో ఆసుపత్రికి వెళ్లి!



రోహ్‌తాస్: బిహార్‌లోని సాసారామ్‌లోని ఓ ఆసుపత్రిలో ఊహించని పరిణామం చోటుచేసుకుంది. పాము కరిచిన ఓ వ్యక్తి చికిత్స కోసం వెళ్లాడు. అయితే, అతడి చేతిలో మూడు నాగుపాములు ఉండటాన్ని చూసి వైద్యులు, సిబ్బంది, రోగులు సహా అక్కడున్నవారంతా తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే, అతడికి పాములను పట్టడంలో నైపుణ్యం ఉందని తెలియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

రాజ్‌పుర్‌కు చెందిన గౌతమ్ కుమార్ ఇటీవల ఓ ప్రాంతంలో మూడు పాములను రెస్క్యూ చేశాడు. వాటిని అడవిలో విడిచిపెట్టేందుకు తీసుకెళ్లేందుకు బయటకు తీశాడు. ఆ క్రమంలో అందులోని ఓ నాగు గౌతమ్‌ను కాటేసింది. దీంతో వెంటనే చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాడు. అదే సమయంలో పాములను కూడా వెంట తీసుకెళ్లడంతో అక్కడున్నవారంతా భయపడ్డారు. అయితే, పరిస్థితిని వివరించడంతో వైద్యులు అతడికి చికిత్స అందించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉందని, పాములను కూడా అటవీశాఖ సాయంతో అడవిలో విడిచిపెట్టేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు.

# సీఎం కుర్చీ కోసం ఘర్షణల్లేవు: సిద్ధరామయ్య

బెంగళూరు: కర్ణాటకలో సీఎం కుర్చీ కోసం ఘర్షణలు జరుగుతున్నాయంటూ వస్తోన్న వార్తలపై సీఎం సిద్ధరామయ్య స్పందించారు. అనవసర ప్రశ్నలు అడుగుతున్నారని ఆయన విలేకర్లపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌లో సీఎం కుర్చీకోసం ఘర్షణలు జరుగుతున్నట్లు సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలను ఖండించారు. విద్వేష ప్రసంగాల నిరోధక బిల్లుపై గవర్నర్ థవర్ చంద్ గహ్లోత్‌తో చర్చించనున్నట్టు వెల్లడించారు. ఈ బిల్లు అంశం తనకు, డీకే శివకుమార్ మధ్య చిచ్చురేపిందనడం అవాస్తవమన్నారు. శాసనసభలో బిల్లు ఆమోదం పొందిందని, గవర్నర్ బిల్లును ఆమోదించవచ్చు లేదా వెనక్కు పంపవచ్చు అని పేర్కొన్నారు.

అల్లర్ల ఘటనపై బళ్లారి నుంచి బెంగళూరు వరకు పాదయాత్ర చేస్తామన్న భాజపా ప్రకటనపై ఎవరు వద్దన్నారని ప్రశ్నించారు. గతంలో తాము చేసిన పాదయాత్రకు బలమైన కారణం ఉందన్నారు. రాష్ట్రంలో బొగ్గు గనుల అక్రమ తవ్వకంపై 2010లో కాంగ్రెస్ తరఫున 320 కిలోమీటర్లు పాదయాత్ర చేశామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీని ఫలితంగా 2013లో కాంగ్రెస్ మెజారిటీతో గెలిచిందన్నారు.

# ముటుకూరు సిద్దార్థ స్కూల్ లో జరిగిన సంక్రాంతి సంబరాలు

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామంలో గల సిద్దార్థ స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్కూల్ లో బాల, బాలికలు వారి ముగ్గులతో, కోలాటాలతో, డ్యాన్స్ లతో అలరించారు. ఈ సంబరాల్లోద స్కూల్ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# అత్యాధునిక పద్ధతిలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వకాలు: మంత్రి ఉత్తమ్

మొదటి పేజీ తరువాయి

తొలగించిన టీబీఎం స్థానంలో అత్యాధునిక పద్ధతిలో టన్నెల్ తవ్వకాలు జరపనున్నారు. మిగిలిన సొరంగ మార్గం 9.8 కిలోమీటర్ల పరిస్థితులపై సమాచారం అందించే ఎలక్ట్రో మాగ్నటిక్ సర్వే పూర్తయినట్టు అధికారులు మంత్రికి వివరించారు. భూగర్భ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసే విధంగా సపోర్ట్ సిస్టం కూడా ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రపంచంలోనే అతి పొడవైన సొరంగ మార్గం ఎస్ఎల్‌బీసీని పూర్తిచేయడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందని ఉత్తమ్ వివరించారు. సొరంగ మార్గం పనుల్లో క్షత్ర స్థాయిలో పని చేసే సిబ్బందికి 25శాతం అదనపు జీతాలు ఉంటాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితి పదేళ్ల పాలన వల్లే ఎస్ఎల్‌బీసీ పనుల్లో ఆలస్యం జరిగిందన్న మంత్రి.. ప్రాజెక్టు పూర్తి చేసి నల్గొండను సస్యశ్యామలం చేయడమే కాకుండా, ఫ్లోరోసిస్‌ను శాశ్వతంగా లేకుండా చేస్తామని ప్రకటించారు.

# పవన్‌కల్యాణ్ అరుదైన ఘనత..

మొదటి పేజీ తరువాయి

మూడు దశాబ్దాలకు పైగా సాగించిన సాధన, పరిశోధన, అంకితభావానికి నిదర్శనంగా ఈ అరుదైన ప్రపంచ స్థాయి గుర్తింపు లభించింది. కరాటే, యుద్ధకళల పట్ల ఆసక్తి కలిగిన పవన్.. చెన్నైలో ఉండగానే కఠినమైన శిక్షణతో పాటు నిరంతర సాధన చేశారు. శారీరక సాధనకే పరిమితం కాకుండా, జపనీస్ సమురాయ్ మార్షల్ సంప్రదాయాలపై లోతైన అధ్యయనం చేసి, పరిశోధించి వాటిని అనుసరించారు. పలు సినిమాల్లో మార్షల్ కళలను తెరపై ప్రదర్శిస్తూ, వాటికి విస్తృత గుర్తింపు, ప్రజాదరణ తీసుకొచ్చారు.

జపాన్ సంప్రదాయ యుద్ధకళల్లో అత్యంత గౌరవనీయమైన సంస్థలలో ఒకటైన 'సోగో బుడో కన్‌రి కై' నుంచి ఆయనకు ఫిఫ్త్ డాన్ (ఐదో డాన్) పురస్కారం లభించింది. జపాన్ వెలుపల 'సోకే మురమత్సు సెన్సై'లోని 'టకెడా షింగెన్ క్లాన్‌'లో ప్రవేశం పొందిన తొలి తెలుగు వ్యక్తిగా ఆయన నిలిచారు. గోల్డెన్ డ్రాగన్స్ సంస్థ ఆయనకు 'టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్' అనే విశిష్ట బిరుదు అందించింది. ప్రముఖ బుడో నిపుణుడు హాన్షి ప్రొఫెసర్ డాక్టర్ సిద్దిక్ మహ్మూదీ మార్గ దర్శకత్వంలో పవన్‌కల్యాణ్ 'కెండో'లో సమగ్ర శిక్షణ పొంది, ఉన్నత స్థాయి సాంకేతిక నైపుణ్యం పొందారు. సినిమా, శాస్త్రీయ యుద్ధకళలు, యుద్ధ తత్వశాస్త్రాలను అంతర్జాతీయ వేదికపై సమన్వయం చేయగలిగిన అతి కొద్దిమంది భారతీయ ప్రముఖుల్లో ఒకరిగా పవన్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు.

ఇక సినిమాల విషయానికొస్తే, ప్రస్తుతం ఆయన నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రీకరణ పూర్తయింది. హరీశ్ శంకర్ దర్శకుడు. శ్రీలీల కథనాయిక. త్వరలోనే ఈ చిత్రాన్ని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఓ సినిమా చేసేందుకు పవన్‌కల్యాణ్ సిద్ధమవుతున్నారు. ఇటీవల ఇందుకు సంబంధించిన ప్రకటన కూడా వెలువడింది.

# సికింద్రాబాద్‌ను ముక్కలు చేస్తే సహించం: తలసాని




హైదరాబాద్: సికింద్రాబాద్ కార్పొరేషన్ కోసం ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. డీలిమిటేషన్ పేరుతో సికింద్రాబాద్‌ను ముక్కలు చేస్తే సహించేది లేదని.. కార్పొరేషన్‌తో పాటు జిల్లాను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. "ఈ నెల 17న నల్లబ్యాడ్జీలతో నిరసన తెలపాలని నిర్ణయించాం. సికింద్రాబాద్‌లో రైల్‌రోకో, బంద్‌లు నిర్వహిస్తాం. నిరవధిక దీక్షలు, అవసరమైతే ఆమరణ దీక్ష చేస్తాం. సికింద్రాబాద్ అస్తిత్వాన్ని దెబ్బకొట్టే కుట్ర జరుగుతోంది. జీహెచ్ఎంసీ డివిజన్ల పునర్విభజన తప్పుల తడకగా ఉంది. మేయర్‌కి కూడా తెలియకుండా డివిజన్లు విభజించారు" అని తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు.

# గోదావరి జిల్లాలను తలపించేలా విజయవాడలో పందేల బరులు



విజయవాడ: మూడు రోజులపాటు జరిగే సంక్రాంతి పండగ వచ్చిందంటే ఆ సందడే వేరు. విజయవాడ పరిసర ప్రాంతాల్లో ముందుగానే సంక్రాంతి పండగ సందడి కనిపిస్తోంది. గోదావరి జిల్లాలను తలపించేలా నగర శివారులో పందేల బరులు సిద్ధమవుతున్నాయి. వేలమంది పందేలను వీక్షించేలా భారీఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. ప్రధాన రహదార్లకు సమీపంలోని తోటలు, ఖాళీ లేఅవుట్లలో పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు.

మహిళలు, చిన్నారులు ఇళ్ల వద్ద పండగ జరుపుకొంటే.. పురుషులు కోడి పందేలు, పొట్టేల పందేల కోసం వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. చట్ట సమ్మతం కానప్పటికీ తరతరాలుగా వస్తున్న ఆచారాన్ని కొనసాగిస్తూ పండగ చేసుకోవడం అలవాటుగా మారింది. దీంతో.. కోడి పందేలు, పొట్టేల పందేల బరులను సిద్ధం చేస్తున్నారు. భారీ బరుల్లో ఒకేసారి 4, 5వేల మంది కూర్చునేలా వేదికను సిద్ధం చేస్తున్నారు. నిర్వాహకులు జారీ చేసిన టోకెన్లు ఉన్నవారినే లోపలికి అనుమతిస్తారు. వారికే శీతల పానియాలు, భోజనాలు అందించనున్నారు. కోడిపందేల బరులతోపాటు ఎగ్జిబిషన్లు, మహిళలకు ముగ్గుల పోటీలు, చిన్నారుల కోసం జెయింట్ వీల్స్ వంటివి పెడుతున్నారు. పిండివంటలతో ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేయనున్నారు. క్రీడా మైదానం మాదిరిగా కుర్చీలతో గ్యాలరీలను ఏర్పాటు చేసి వేదికను అందంగా తీర్చిదిద్దుతున్నారు. రంగురంగుల అలంకరణలతో బరులు కొత్త హంగులు

# 1000 ఏళ్ల తర్వాత కూడా ఈ ఆలయంపై జెండా ఎగురుతూనే ఉంది: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ఆలయంపై దాడికి వెయ్యేళ్లయిన సందర్భంగా ప్రధాని మోదీ ఇటీవల ప్రత్యేక వ్యాసం రాసిన సంగతి తెలిసిందే. పుణ్యక్షత్రంపై గజనీ మహమ్మద్ క్రూర, హింసాత్మక దండయాత్ర చేసింది 1026 జనవరిలోనేనని, ఆలయ పునరుద్ధరణ తర్వాత 1951 మే 11న ఆనాటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ సమక్షంలో ఆలయంలో భక్తులకు మళ్లీ దర్శనభాగ్యం కలిగిందని అందులో పేర్కొన్నారు. దాడి ప్రయత్నం జరిగిన ప్రతిసారీ ఆలయాన్ని కాపాడుకునేందుకు ప్రజలు దృఢంగా అడ్డుపడ్డారని, కొందరు ప్రాణత్యాగం చేశారని గుర్తుచేసుకున్నారు.

# పోలవరం - నల్లమలసాగర్‌పై సుప్రీంలో విచారణ.. లీగల్ టీమ్‌తో మంత్రి నిమ్మల సమీక్ష

మొదటి పేజీ తరువాయి

అమరావతి: పోలవరం - నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై సోమవారం సుప్రీం కోర్టులో విచారణ నేపథ్యంలో అధికారులతో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సమీక్ష నిర్వహించారు. ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ సాయిప్రసాద్, సలహాదారు వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి, న్యాయవాదులు, ఇంటర్ స్టేట్ ఇరిగేషన్ ఉన్నతాధికారులు సమావేశానికి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున బలమైన వాదనలు వినిపించాలని మంత్రి నిమ్మల.. లీగల్ టీమ్‌కు సూచించారు.కేసుకు సంబంధించిన అన్ని రికార్డులు లీగల్ టీంకు అందించాలని ఇరిగేషన్ ఉన్నతాధికారులను ఆదేశించారు. ఏటా వృథగా సముద్రంలో కలుస్తున్న 3వేల టీఎంసీలలో 200 టీఎంసీలు మాత్రమే తీసుకునేలా ఈ ప్రాజెక్టును ప్రతిపాదించామని తెలిపారు. గోదావరి జల వివాదాల ట్రైబ్యునల్ (+ఔఖు) అవార్డు ప్రకారం మిగిలిన నీటిని వినియోగించే హక్కు ఏపీకి ఉందని రామానాయుడు స్పష్టం చేశారు. గోదావరి బేసిన్‌లో ఆంధ్రప్రదేశ్ దిగువ ప్రవాహ రాష్ట్రం కావడంతో.. ఇతర రాష్ట్రాల హక్కులకు భంగం కలగకుండా మిగిలిన వరద నీటిని వాడుకోవచ్చన్నారు. వృథగా సముద్రంలోకి పోతున్న నీటిని రాయలసీమ ప్రాంతానికి తరలించి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే ఈ ప్రాజెక్టు లక్ష్యమని తేల్చి చెప్పారు. కేంద్రానికి ప్రాజెక్ట్ ఫీజుబులిటీ రిపోర్ట్ సమర్పించాం, వారి సూచనల మేరకే మార్పులు చేస్తున్నట్లు వెల్లడించారు. డీపీఆర్‌కి సంబంధించిన టెండర్లు కేవలం ముందస్తు సన్నాహక చర్య మాత్రమే అని తెలిపారు. చట్టపరమైన అన్ని అనుమతులు వచ్చాకే పోలవరం-నల్లమలసాగర్ ప్రాజెక్టు చేపడతామని స్పష్టం చేశారు.

# హైదరాబాద్-విజయవాడ హైవేపై ఒక్కసారిగా పెరిగిన రద్దీ

మొదటి పేజీ తరువాయి

చౌటుప్పల్ గ్రామీణం: సంక్రాంతికి వెళ్లే వాహనాలతో హైదరాబాద్-విజయవాడ హైవేపై రద్దీ కొనసాగుతోంది. పంతంగి టోల్‌ప్లాజా వద్ద ఆదివారం వేకువజాము నుంచి రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ఏపీ వైపు వెళ్లే వాహనాలు పెద్ద ఎత్తున తరలివస్తుండటంతో ఎక్కువ టోల్ బూత్‌లను ఓపెన్ చేశారు. కార్లు, ఇతర వాహనాలు నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 6 గంటల వరకు 70వేల వాహనాలు ఏపీ వైపు వెళ్లాయని పంతంగి టోల్ ప్లాజా సిబ్బంది తెలిపారు. ఇవాళ రద్దీ మరింత ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నామన్నారు. టోల్ ప్లాజా వద్ద వాహనాలకు ఫాస్టాగ్ స్కాన్ వేగంగా జరిగేలా ఏర్పాట్లు చేశారు. పంతంగి, కొర్లపహాడ్, చిల్లకల్లు టోల్‌ప్లాజాల వద్ద పెట్రోలింగ్ వాహనం, క్రేన్, అంబులెన్స్ అందుబాటులో ఉంచారు. మరోవైపు హైదరాబాద్ నుంచి వస్తున్న వాహనాలతో ఏపీలోని నందిగామ వద్ద ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండటంతో వైజంక్షన్ వద్ద రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.

ఇటీవల తిరువనంతపురం నగరపాలక ఎన్నికల్లో 50 స్థానాలతో భాజపా విజయభేరి మోగించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అక్కడ ప్రతినిధులను కలిసి.. కేరళ అభివృద్ధికి తమ పార్టీ అమలు చేయబోయే భవిష్యత్తు ప్రణాళికలపై షా ప్రసంగించారు. "ఈ విజయంతో మన లక్ష్య సాధనకు ఓ ముందడుగు పడింది. మన పార్టీకి చెందిన వ్యక్తి ఏదో ఒక రోజు సీఎం అవ్వడం ఖాయం. కేరళను పూర్తిగా అభివృద్ధి చేయడంతో పాటు జాతి వ్యతిరేకుల నుంచి రాష్ట్రాన్ని కాపాడటం ఎన్డీయే నేతృత్వంలోనే జరుగుతుంది. 2047 నాటికి వికసిత్ భారత్ సాధించడం ప్రధాని మోదీ ఆశయం. అది కేరళ అభివృద్ధితోనే సాధ్యమవుతుంది' అని అమిత్ షా ఉద్ఘాటించారు. అలానే ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాబల్యం తగ్గుతోందని, మరోవైపు దేశంలో కాంగ్రెస్ కూడా కనుమరుగవుతుందన్నారు.

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో 45 ఏళ్లుగా అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ఎదురుదెబ్బ తగిలింది. 101 వార్డుల్లో ఎల్డీఎఫ్ 29 గెలువగా, భాజపా నేతృత్వంలోని ఎన్డీయే 50 స్థానాలు గెలిచి విజయం సాధించింది.

# ఫోన్, ఇంటర్నెట్ వాడని అజిత్ ఢోబాల్..

మొదటి పేజీ తరువాయి

భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ఢోబాల్ ఫోన్, ఇంటర్నెట్ వాడరట. తన రోజూవారీ కార్యకలాపాల్లో వాటికి చోటివ్వరట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు.

"నేను ఇంటర్నెట్ ఉపయోగించననే మాట నిజమే. ఫోన్ కూడా వాడను. కుటుంబ సభ్యులు, ఇతర దేశాల్లోని ప్రజలతో మాట్లాడేందుకు కొన్ని సందర్భాల్లో మాత్రమే ఉపయోగిస్తాను. అది కూడా అవసరం అనుకుంటేనే. అవి రెండూ లేకుండా విధులు నిర్వర్తించేలా ప్లాన్ చేసుకుంటాను. కమ్యూనికేషన్‌కు చాలా మార్గాలు ఉన్నాయి. అందులో ప్రజలకు తెలియనివి ఎన్నో ఉన్నాయి. వాటిని కూడా పరిచయం చేయాలి" అని ఢోబాల్ సూచించారు. వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి.

ఈ అలవాటును విడిచిపెట్టొద్దు

1945లో ఉత్తరాఖండ్‌లో జన్మించిన ఢోబాల్.. 1968లో ఐపీఎస్‌లో చేరారు. విధుల్లో చూపిన ధైర్యసాహసాలకుగానూ కీర్తిచక్ర అందుకున్నారు. ఆ అవార్డు అందుకున్న పిన్నవయస్కుడైన పోలీసు ఆఫీసర్ ఆయనే కావడం విశేషం. మిజోరం, పంజాబ్, ఈశాన్య ప్రాంతాల్లో చోటుచేసుకున్న తిరుగుబాటు వ్యతిరేక ఆపరేషన్లలో కీలకంగా వ్యవహరించారు. కేరళ క్యాడర్‌కు చెందిన ఆయన నిఘా, అంతర్గత భద్రతా విభాగాల్లో ఎక్కువకాలం పనిచేశారు. జాతీయ భద్రతా నిర్ణయాల్లో కీలక పాత్ర పోషించారు. వాటిల్లో 2016 సర్జికల్ స్ట్రైక్స్, 2019 బాలాకోట్ స్ట్రైక్స్ ఉన్నాయి.

# మద్యం మత్తులో డ్రైవర్.. విజయవాడలో కారు బీభత్సం..



భవానీపురం(విజయవాడ): నగరంలోని భవానీపురం బొబ్బూరి గ్రౌండ్స్ ఎగ్జిబిషన్ ప్రాంగణంలో కారు బీభత్సం సృష్టించింది. రాజరాజేశ్వరి పేటకు చెందిన ఓ యూట్యూబర్ మద్యం మత్తులో కారు నడిపి ముగ్గురిని ఢీకొట్టాడు. క్షతగాత్రులను 108 వాహనంలో స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రమాదం తర్వాత డ్రైవర్ కారు ఆపకుండా అక్కడి నుంచి వేగంగా వెళ్లిపోయాడు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. గాయపడిన వారిలో ఓ బాలుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్టు సమాచారం.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**– బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ**



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి:11**
క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ మండల అధ్యక్షులు తట్టు నారాయణ అన్నారు. ఆదివారం బాగారెడ్డి క్రీడా మైదానంలో ఖిజర్ యప్పై గోల్డ్ కప్.4 నూతనంగా గెలుపొందిన సర్పంచ్ లు చస్మా ఉద్దీన్, చల్లా శ్రీనివాస్ రెడ్డి, రాథోడ్ మోహన్ లతో కలిసి మ్యాన ఆఫ్ ది మ్యాచ్
బహుమతులను ప్రధానం చేశారు. మధ్యాహ్నం జరిగిన మ్యాచ్ కు ముఖ్య అతిధులుగా హాజరైన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ, మండల బీఆర్ఎస్ సర్పంచులు మాట్లాడుతూ ఖిజర్ యప్పై గోల్డ్ కప్ తో జహీరాబాద్ లాంటి ద్వితీయ శ్రేణి నగరం పేరు దేశంలో మారుమోగుతుందని, దేశం నలుములల నుంచి క్రీడాకారులను పరిచయం చేసి స్థానిక యువకులను క్రికెట్ పై మక్కువ పెరిగే విదంగా ఖిజర్ యప్పై చొరవ చూపడం అభినందనీయం అని, దేశంలో ఎక్కడ లేని విదంగా ఒక వ్యక్తిగత టౌర్ని ఇంత పెద్ద మొత్తం 7 లక్షల విన్నర్, 4 లక్షల రన్నర్ ప్రైజ్ మనీతో టౌర్ని నిర్వహిస్తూ ఇక్కడి నుంచి ఆటగాళ్లను రంజి, జోనల్ స్థాయి ఆటల్లో ప్రమోట్ చెయ్యాలని అన్నారు. అస్రర్ సీసీ ఔరంగబాద్ మరియు నాయిమ్ ఎలెవన్ నిజామాబాద్ సీసీ మధ్య జరిగిన పోరులో టాస్ గెలిచి అస్రర్ సీసీ బ్యాటింగ్ ఎంచుకోవడంతో నిర్ణిత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టనికి 178 పరుగులు చేయడంతో 179 పరుగుల లక్ష్యంతో బరిలోకి నిజామాబాద్ సీసీ జట్టు 19.2 ఓవర్లలో 153 పరుగులు చేసి అలౌట్ అవ్వడంతో అస్రర్ సీసీ 26 పరుగుల తేడాతో ఘన విజయం సాధించి సెమి ఫైనల్ కు అర్హత సాధించింది. 21 పరుగులు చేసి, 3 వికెట్లు సాధించడంతో హమీద్ రజా కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఇచ్చారు. రెండవ మ్యాచ్ లో జోహార్ఫా శేకపూర్ సీసీ మరియు డిసి ఎలెవన్ ఫరిద్ జట్ల మధ్య జరిగిన పొరులో శేకపూర్ సీసీ టాస్ గెలిచి బ్యాటింగ్ చేస్తూ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టనికి 224 పరుగులు చేయడంతో 225 పరుగుల లక్ష్యంతో డిసి బరిలోకి దిగి 20 ఓవర్లలో 201 పరుగులే చేయడంతో 23 పరుగులతో శేకపూర్ సీసీ విజయం సాధించి క్వార్టర్ ఫైనల్లో ప్రవేశించింది. ముఖ్య అతిధులు తట్టు నారాయణ, మొహమ్మద్ చెష్మోద్దీన్ ,చల్లా శ్రీనివాస్ రెడ్డి ,రాథోడ్ మోహన్ చేతుల మీదుగా వెయ్యి రూపాయల నగదు, ట్రాఫీతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ప్రధానం మరియు అదనంగా తట్టు నారాయణ మరియు వారి సోదరుడు తట్టు విశ్వనాథ్ లు శేఖాపూర్ జట్టుకు పది వేయిల రూపాయలు నగదు రివార్డును సైతం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సురేష్ ,తులసి దాస్ గుప్తా ,ప్రభాకర్,శ్రీకాంత్ , ఫైయాజ్ ,సాయిరెడ్డి, బూడిదిపాడు రాజు, సన్నీ, శ్రీకాంత్, ప్రభు
ఆహ్వాన కమిటీ చైర్మన్ రాములు నేత, మీడియా ఇంచార్జ్ మహేబూబ్ అలీ, అదం యప్పై, అబుద్ యప్పై, తహ యప్పై, నిర్వాహకులు మాక్సుద్ అలీ, మొహమ్మద్ అలీ, రాంచరణ్, వ్యాఖ్యాతలు అబ్దుల్లా సిద్దిఖీ, తయ్యబ్ అలీ, జయచంద్ రాథోడ్, విజయ్ రాథోడ్, మొహమ్మద్ జుబేర్, మొహమ్మద్ అమెర్, మొయిజ్ లష్కరి, అబ్దుల్ మజీద్, అమీర్ రేగుండా, శ్రీనివాస్ ముదిరాజ్, హిరు రాథోడ్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, మొహమ్మద్ అబ్దుల్ వహీద్, రాకేష్ పబ్బతి తదితరులు పాల్గొన్నారు .

# మా మంత్రులు మంచోళ్లు -- న్యూస్ ఛానల్ అబద్ధం ప్రచారం

**– ఆధారాల్లేని కథనాలపై – కోర్టులో కేసు పెట్టాము**
**– మీడియా సమావేశం లో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తెలుగు వెలుగు: వికారాబాద్ ప్రతినిధి, జనవరి: 11,**
తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా కొనసాగుతున్న మా నాయకులు తప్పు చేయరు, చేసిన వారిని వదిలిపెట్టరని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారాసింగ్ లు అన్నారు. అధివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నీ అతిథి గృహము నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎటువంటి ఆధారాలు లేకుండా మంత్రులు, ఉన్నతాధికారుల పై తప్పుడు ప్రచారం చేసి బట్టకాల్చి వేసి, బురద జల్లడం జర్నలిజం అనిపించుకో దని, ఇది ముమ్మాటికీ రాజకీయ దుష్ప్రచారం" అని తాండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే ఆంధ్ర ఛానల్ కావాలనే అసత్య కథనాలు ప్రసారం చేస్తోందని, వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారాసింగ్ మాట్లాడుతూ ఒక బాధ్యతాయుత మైన మీడియా సంస్థగా వ్యవహరించాల్సిన ఛానల్, రేటింగ్ల కోసం అబద్ధాలను వార్తలుగా మలచి నిజాలుగా ప్రచారం చేయడం ప్రజాస్వామ్యాని కి ప్రమాదకరం అని అన్నారు. ఇటువంటి తప్పుడు కథనాల వల్ల అధికారుల మనోధైర్యం దెబ్బ తినడమే కాకుండా, ప్రజల్లో అనవసర అనుమానాలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు.
తక్షణమే ఆ ఛానల్ తప్పుడు వార్తలను వెనక్కి తీసుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పవని, దారాసింగ్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర మంత్రులపై ఆంధ్ర ఛానల్ ఇలా తప్పుడు ప్రచారం చేయడంపై తెలంగాణ ప్రజలు తిప్పి కొడతారని, ఇలాంటి తప్పుడు వార్తలని మా తెలంగాణ రాష్ట్ర ప్రజలు నమ్మరని తెలంగాణ ఉద్యమంలో మీ ఛానల్ లో వచ్చిన తప్పుడు కథనాలను గుర్తించిన ప్రజలు మీ ఛానల్ లపై దాడులు చేసిన ఘటనలు మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఇప్పుడు మా తెలంగాణ మంత్రులపై బురద చల్లడం మానుకోవాలని,కోర్టులో కేసు వేసినట్లు తెలిపారు. సదరు ప్రసారా మాధ్యమాలు బహిరంగ క్షేమాపణలు చెప్పాలని, లేని యెడల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

# "అనపర్తి"లో కోట్లాది రూపాయల అభివృద్ధి,సంక్షేమం: ఎమ్మెల్యే నల్లమిల్లి

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**
అనపర్తి నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు (ఏడాదిన్నరలో) 450 కోట్ల అభివృద్ధి పనులు నిర్వహించుకున్నామని, రూ.315 కోట్లు సంక్షేమ పథకాలకు ఖర్చు పెట్టామని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పెదపూడి మండలం గొల్లల మామిడాడ లో రూ. ఒక కోటి 29 లక్షల అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్యే నల్లమిల్లి, డి సి సి బి చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) ప్రారంభించారు.రూ.36 లక్షల వ్యయంతో నిర్మించిన ఐదు సీసీ రోడ్లు ప్రారంభించి రూ.67 లక్షలతో నిర్మించే మెంటల్ రోడ్ నిర్మాణానికి, 16 లక్షలతో నిర్మించే రెండు స్కూల్స్ కాంపౌండ్ నిర్మాణానికి, అసంపూర్తిగా నిలిచిపోయిన ఎస్సీ కమ్యూనిటీ హాల్ రూ.10 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నల్లమిల్లి,డిసీసీబి చైర్మన్ తుమ్మల శంకుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనపర్తి, మండపేట, రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక జన్మభూమి సూపర్ ఫాస్ట్ రైలు హాల్ట్



సాధించామని గర్వంగా చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పినట్టుగా 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండే విధంగా కూటమి నేతలు,కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అదే విధంగా ప్రజా వేదికలో భాగంగా ఎటువంటి ఇతర కార్యక్రమాలను చేపట్టడం లేదని అధికారులు చెప్పినప్పటికీ మొన్న జరిగిన సీఎం చంద్రబాబు నాయుడు రాయవరం పర్యటనలో కీర్తిశేషులు,మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి మూలారెడ్డి విగ్రహం ఆవిష్కరించడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి తెలిపారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక సభ్యులు అటువంటి నేతకు



గౌరవం ఇవ్వాలంటూ నల్లమిల్లి మూలా రెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని చేర్చాలని అధికారులను సిఎం ఆదేశించారని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు.ఇంకా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పలు విషయాలు ప్రస్తావించి మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఎమ్మెల్యే పై పలు విమర్శలను సంధించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, జనసేన అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త రావాడ నాగు ఇంకా పలువురు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్రాంతి కి కాళ్ళు దువ్వేందుకు సిద్ధమౌతున్న "కోడి పుంజులు"

**– "యథ ఆదేశాలు" "తథ పందాలు" అంటున్న నిర్వాహకులు**

**తెలుగు-వెలుగు,తూ.గో.జిల్లా డెస్క్ (రాజమహేంద్రవరం)**
సంక్రాంతి పండుగ వస్తుందంటే చాలు ముందుగా పందెం రాయుళ్ల కు గుర్తు కొచ్చేది, సందడి చేసేది కోళ్ళ పందెం.సంక్రాంతికి నాలుగైదు రోజుల ముందు నుంచి పోలీసులు కోడి పందాలు, గుండాట, జూదం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం తర్వాత అవన్నీ జరగడం అన్ని షరా"మామూలే" అంటు గుసగుసలు.సంక్రాంతి పండుగ అంటేనే ప్రధానంగా కోడి పందాలు గుర్తుకొస్తాయి.ఈ మూడు రోజులు లక్ష్యంగా కోడి పందాలను నిర్వహించడానికి పందెం రాయుళ్లు సిద్ధమవుతున్నారు.ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో అన్ని నియోజకవర్గాల్లో కోడి పందాల నిర్వహణకు బరులు సిద్ధమౌతున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతి సంప్రదాయం




పేరిట కోడి పందాల నిర్వహణకు సర్వత్రా రంగం సిద్ధమవుతోంది. బరిలో దిగి పోట్లాడేందుకు దిట్టంగా మేసిన కోడి పుంజులు సైతం సై అంటే సై అనడానికి సిద్ధం అవుతున్నాయ్. సంక్రాంతి సందర్భంగా కోడిపందాలు నిర్వహణ, విచ్చలవిడిగా జరుగుతున్న జూదాన్ని అడ్డుకోవాలని కోరుతూ గతంలో హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఆ సందర్భంలో కోడిపందాలు జరగకుండా చూడాలని హైకోర్టు అధికారులను ఆదేశించింది. జంతు హింస నిరోధక చట్టం-1960, ఏపీ జూద నిరోధక చట్టం-1974 ను కఠినంగా అమలు చేయాలని తేల్చి చెప్పడం కూడా జరిగింది.అయితే ఏ పార్టీ అధికారంలో ఉన్న, ఎంత కఠినంగా వ్యవహరించే అధికారి ఉన్న పండగ మూడు రోజులు కోడి పందాలు,గుండాట,జూదం ఆగదు అనేది అందరికీ తెలిసిన విషయమే.ముఖ్యంగా ఇవి జరగక పోతే సంక్రాంతి సందడే ఉండదని బహిరంగంగా చెప్పేవారు ఉన్నారనడంలో అతిశయోక్తి లేదు.మూడు రోజుల్లో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో కోట్లాది రూపాయలు చేతులు మారడం అనేది ఇక్కడ సహజం.ఒకప్పుడు కోడి పందాలు కొన్ని ప్రాంతాలకు మాత్రమే పరిమితం కాగా ఇప్పుడు అత్యధిక శాతం గ్రామాల్లో కోడి పందాలు, గుండాట, జూదం జోరుగా సాగడం విశేషం. బరులు సిద్ధం చేసేందుకు ఎక్కడ అనుకూలంగా ఉంటుందో ఏర్పాటు చేసుకునేందుకు కోడిపందాల నిర్వహణదారులు వెతుకులాట ప్రారంభించారని గుసగుసలు వినిపిస్తున్నాయి.అధికారుల హెచ్చరికలు పని చేస్తాయా? రాజకీయ నాయకుల ఒత్తిళ్లు బలంగా పని చేస్తాయో వేచి చూడాల్సిన సమయం ఆసన్నమౌతుంది. ఎప్పటిలానే "యథ ఆదేశాలు తథ పందాలు" అన్నట్టే ఉంటుందని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

## బ్రాహ్మణులకు క్షమాపణ తో వివాదానికి తెర



**తెలుగు-వెలుగు,తూ..గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):**
అనపర్తి కి చెందిన టెలిఫోన్ సత్యనారాయణ(గురు స్వామి) ఇటీవల బలభద్రపురంలో పాస్టర్ ప్రసాద్ రెడ్డి తో మాట్లాడుతూ బ్రాహ్మణులు దోచుకుంటున్నారనే వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆ వర్గానికి మనస్థాపం కలిగించింది.అదికాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడం తో బ్రాహ్మణ సంఘం టెలిఫోన్ గురు స్వామి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది.దీంతో అనపర్తి శివాలయంలో జరిగిన సమావేశంలో గురు స్వామి తాను చేసిన వ్యాఖ్యలు విచారం వ్యక్తంచేశారు.బ్రాహ్మణ వర్గ మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేయడం పట్ల టెలిఫోన్ గురు స్వామి క్షమారణ చెప్పడం తో ఆ వివాదానికి తెరపడింది.కాగా ఈ సమావేశంలో ప్రేమ సంఘ పెద్దలు మారెళ్ళ గంగరాజు శర్మ, చాగంటి సుబ్రహ్మణ్యం, జి యల్ రవిశంకర్, అనపర్తి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గరిగిపాటి సూర్యనారాయణమూర్తి,వాడపర్తి శ్రీనివాసరావు, నాగదేవర సూరిబాబు, నాగదేవర వాసు, పెద్దింటి వేణుగోపాల్, మారెళ్ళ కృష్ణ, రెడ్డి సతీష్, చింత ఆనంద్, బి ఎస్ ఆచార్యులు బట్టల కొట్టు మూర్తి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## మహిళలకు విద్యే ఆభరణం

**– స్ఫూర్తి ప్రదాత సావిత్రీబాయి పూలే**
**– అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి**

**తెలుగు వెలుగు, హైదరాబాద్,జనవరి 11:**
మహిళలకు విద్యే ఆభరణం కావాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం, పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను నిర్వహించారు.






ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలని కలలు కన్న ధీర మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప మానవతావాది సావిత్రీ బాయి పూలే అని అన్నారు. పూలే దంపతులను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వంగరి త్రివేణి, సోమ కవిత, డాక్టర్ గీత వెంకట్, మిర్యాల విశ్వరేఖ, గుంటక రూప, శశికళ, పోరండ్ల శారధ, మోతుకూరి విజయలక్ష్మీ, రేణుక పులిజాల, కృష్ణ సంతోషి, కీర్తన, అర్చన, శాంతి, సంతోషి, నిర్మల, అరసనపల్లి, శారద, కొక్కుల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రక్తదాన శిబిరం

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 11:**
స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఈ నెల 12న స్థానిక పద్మశాలి భవన్ లో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు పద్మశాలి యువజన సంఘం ఒక ప్రకటనలో పేర్కొంది. సోమవారం ఉదయం 8.30 నుండి 1.00 వరకు రక్తదాన శిబిరం కొనసాగుతుందని, 60 సంవత్సరాలలోపు యువతీ యువకులు ఎవరైనా ఈ శిబిరంలో పాల్గొని రక్తాన్ని దానం చేయవచ్చని పేర్కొన్నారు. రక్తం దానం చేయడం ద్వారా మరొకరికి ప్రాణదాతగా నిలుస్తారని శిబిరంలో రక్తదానం చేసినవారికి ధ్రువపత్రం కూడా జారీ చేయబడుతుందని వివరించింది. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో యువతీ యువకులు రావాలని పిలుపునిచ్చింది.




## హుగ్గెల్లిలో ఘనంగా 154వ పల్లె సంకీర్తన

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి11:**



జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలో ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం 154వ పల్లె సంకీర్తన ఘనంగా జరిగింది. గ్రామ ప్రధాన దేవాలయం శ్రీ ఆంజనేయ స్వామి మందిరం నుండి శోభాయాత్ర ప్రారంభమై గ్రామ ప్రధాన వీధుల గుండా సాగింది. హరేకృష్ణ హరేకృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ నినందిస్తూ భక్తి శ్రద్ధలతో కీర్తనలు ఆలపించారు. చిన్నారులు, మహిళలు, పురుషులు సాంప్రదాయ వస్త్రధారణ ధరించి భక్తి పూర్వకంగా ఈ శోభయాత్రలో పాల్గొన్నారు. గ్రామ ప్రధాన కూడళ్ళలో భక్తులు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకొన్నాయి. అనంతరం జహీరాబాద్ స్వస్తిక్ రెస్టారెంట్ యాజమాన్యం ప్రసాద వితరణ జరిపారు.

## కమనీయంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 11:**
జహీరాబాద్ పట్టణంలోని హనుమాన్ మందిరం ప్రాంగణంలో ధనుర్మాసం సందర్భంగా గోదాదేవి శ్రీ రంగనాథుల కళ్యాణం ఆదివారం నాడు కమనీయంగా సాగింది. ఆండాళ్ స్వరూపమైన గోదాదేవి శ్రీకృష్ణుడినే పరిణయం చేసుకోవాలనే తలంపుతో తన జీవిత సర్వస్వం అంకితం చేసినందుకు గాను ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక మహేశ్వరి సమాజ్ మహిళా భక్త బృందం



గోదాదేవి శ్రీరంగనాథ్ లను అందంగా అలంకరించి పరిణయ వేదికను ఏర్పాటు చేశారు. గోదా రంగనాథుల కీర్తనలు ఆలపిస్తూ ఘనంగా వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వధూవరులైన గోదా రంగనాథులకు పట్టు వస్త్రాలను సమర్పించి అట్టహాసంగా కళ్యాణం జరిపించారు. కమనీయంగా సాగిన ఈ వేడుకల్లో మహేశ్వరి మహిళా సమాజ్, హనుమాన్ మందిరం ఆలయ కమిటీ, నగర సంకీర్తన బృందం పాల్గొనగా, భక్తులకు మహాప్రసాదాన్ని అందజేశారు.

# మాజీ ఎమ్మెల్యే సత్తి కి సంక్రాంతి శుభాకాంక్షలు



**తెలుగు-వెలుగు,తూ. గో. జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/రామేశ్వరం):** అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ సమన్వయకర్త,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి పెదపూడి మండలం రామేశ్వరం పార్టీ నేతలు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి కి చెందిన గంగిరెడ్డి నర్సింగ్ హోమ్ ఆవరణలో గంగుమళ్ళ సుబ్రమణ్యం, కొటికలపూడి గోపి, నెక్కంటి ప్రసాద్, టి రాజ్ కుమార్, కంచుమర్తి సత్తిబాబు,పి నాగ రామకృష్ణ, తిరుమల శ్రీను, వై సాయిబాబు కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు శ్రమిస్తూ అంకిత భావంతో పనిచేస్తున్న పార్టీ నేతలు, కార్యకర్తల కృషిని అభినందించారు.

## బ్రాహ్మణులకు క్షమాపణ తో వివాదానికి తెర



**తెలుగు-వెలుగు,తూ..గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి, అనపర్తి):** అనపర్తి కి చెందిన టెలిఫోన్ సత్యనారాయణ(గురు స్వామి) ఇటీవల బలభద్రపురంలో పాస్టర్ ప్రసాద్ రెడ్డి తో మాట్లాడుతూ బ్రాహ్మణులు దోచుకుంటున్నారనే వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో ఆ వర్గానికి మనస్థాపం కలిగించింది.అదికాస్తా సోషల్ మీడియాలో వైరల్ కావడం తో బ్రాహ్మణ సంఘం టెలిఫోన్ గురు స్వామి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించింది.దీంతో అనపర్తి శివాలయంలో జరిగిన సమావేశంలో గురు స్వామి తాను చేసిన వ్యాఖ్యలు విచారం వ్యక్తంచేశారు.బ్రాహ్మణ వర్గ మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేయడం పట్ల టెలిఫోన్ గురు స్వామి క్షమాపణ చెప్పడం తో ఆ వివాదానికి తెరపడింది.కాగా ఈ సమావేశంలో బ్రాహ్మణ సంఘ పెద్దలు మారెళ్ళ గంగరాజు శర్మ, చాగంటి సుబ్రహ్మణ్యం, జి యల్ రవిశంకర్, అనపర్తి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గరిగిపాటి సూర్యనారాయణమూర్తి,వాడపర్తి శ్రీనివాసరావు, నాగదేవర సూరిబాబు, నాగదేవర వాసు, పెద్దింటి వేణుగోపాల్, మారెళ్ళ కృష్ణ, రెడ్డి సతీష్, చింత ఆనంద్, బి ఎస్ ఆచార్యులు బట్టల కొట్టు మూర్తి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఉప్పల్ లో మాంజాతో మరొకరి మెడ తెగింది.

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి ఉప్పల్**



ఉప్పల్ స్టేడియం మెట్రో స్టేషన్ సమీపంలో బైక్పై వెళ్తున్న సాఫ్ట్వేర్ ఇంజినీర్ సాయి వర్ధన్ రెడ్డి చైనా మాంజాతో తీవ్రంగా గాయపడ్డాడు. మెడపై లోతైన గాయం కావడంతో స్థానికులు అతడిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. మాంజా సమాచారం పోలీసులకు తెలియజేయాలని ఉప్పల్ పోలీసులు సూచిస్తూ, బాధ్యులపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు...

## సచ్చిదానందమే పరమానందం

**– కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ**

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి జనవరి 11:**



మనిషి తాత్కాలిక సుఖాల కోసం వేంపర్లాడుతూ శాశ్వతమైన ఆనందాన్ని కోల్పోతున్నాడని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు శ్రీ గోకులేష్ ప్రభుజీ ఆవేదన వ్యక్తం చేశారు. అనునిత్యం జ్ఞానంతో కూడిన చింతన చేస్తూ సదా కృష్ణ భక్తిలో లీనమైనవారికి సచ్చిదానందం కలుగుతుందని అదే జీవన పరమానందమని పేర్కొన్నారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక శ్రీ వెంకటేశ్వరాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సత్సంగ సమావేశంలో ఆయన పాల్గొని ప్రవచించారు.మనిషికి ఉన్న ఇంద్రియాలు స్వీయ తృప్తి కోసం కాకుండా శ్రీకృషుడి సేవకోసం వినియోగించాలని సోదాహరణంగా వివరించారు. ఇంద్రియాలను విషాపూరిత సర్పాలతో పోలుస్తూ ఇంద్రియాలను కట్టడి చేసినపుడే భగవద్భక్తి యందు ప్రేరణ కల్గుతుందని తద్వారా దుఃఖలయానికి నెలవుగా ఉన్న ప్రపంచంలో మనిషి ఆనందంగా గడపవచ్చని సెలవిచ్చారు. సాంఖ్య యోగంలోని 58 వ శ్లోకాన్ని వివరిస్తూ తాబేలు ఏ రకంగా తనకు అవసరమున్నపుడే తన శరీర భాగాలను బయటకు తీస్తుందో అదేవిధంగా మనిషి తన అవసరార్థం ఇంద్రియాలను ఉపయోగించుకుంటూ సత్కర్మలను ఆచరించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచం మొత్తం యుద్ధానికి కాలు దువ్వుతున్నాయని అయితే ఇది చెడు పర్యావసనాలకు దారి తీస్తుందని ఆందోళన వెలిబుచ్చారు. భవిష్యత్ తరాలకు ప్రభుపాదుల వారు అందించిన హితోపదేశాలు మానవాళి మనుగడకు దోహదపడే విధంగా ఉన్నాయని వాటిని అవగతం చేసుకొని ఆచరించడమే కృష్ణ భక్తుల కర్తవ్యమని బోధించారు.అంతకు ముందు రసరమ్యకర కీర్తనలు ఆలపిస్తూ మహీంద్రా కాలనీ వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. కీర్తనలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ భక్తులు పారవశ్యంలో మునిగిపోయారు.భక్తుల కోలాహలాలమధ్య 189వ నగర సంకీర్తన వైభవంగా ముగిసింది.

# పద్మశాలీలు రాజకీయంగా రాణించాలి

**– ఎమ్మెల్సీ ఎల్.రమణ**

**తెలుగు వెలుగు, హైదరాబాద్,జనవరి 11 : రాజకీయంగా వెనుకబడిన పద్మశాలీలందరు సమిష్టిగా ఉద్యమించి సత్తా** చాటితేనే రాజకీయ పార్టీలు గుర్తిస్తాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి అధ్యక్షతన ఆదివారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్లో స్థానిక సంస్థల్లో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సర్పంచ్, ఉప సర్పంచ్ల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ, రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో



సర్పంచ్లదే కీలక పాత్ర అని అన్నారు. దేశ ప్రథమ పౌరులు రాష్ట్రపతి ఎలాగో గ్రామానికి ప్రథమ పౌరులు సర్పంచ్ అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ స్థాయి నుంచే రాజకీయాల్లో రాణించాలని, అప్పుడే పద్మశాలీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నాయకుడిగా ఎదగాలంటే నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం తమవంతు కృషి చేయాలని సూచించారు. రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ అందివచ్చే అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా 70 మందికి పైగా పద్మశాలి సర్పంచ్, ఉప సర్పంచ్లను వారు సన్మానించారు. తెలంగాణలో 300 వందలకు పైగా పద్మశాలి సర్పంచ్లు, 5వేలకు పైగా వార్డు సభ్యులు ఎన్నికై ఉంటారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సైతం పద్మశాలీలు సత్తా చాటాలని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు గడ్డం జగన్నాథం, కొక్కుల దేవేందర్, డాక్టర్ పుట్ట పాండురంగయ్య, వనం దుశ్యంతల, గుంటక రూపా సదాశివ్, బొల్ల శివశంకర్, మాచెర్ల రాంచందర్, గుర్రం శ్రామణ్, అంబటి శ్రీనివాస్, చిక్క వెంకటేశ్వర్లు, మెతుకు సత్యం, డాక్టర్ సమత, ప్రవళిక, స్వప్నరాజ్, శశిరేఖ పెద్ది జగదీష్, బిక్షపతి, వెంకటేశ్వర్లుఅ, నరేందర్, ఆనందం, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# సహస్ర సంకల్ప యాత్ర

**అమీర్పేట్ (తెలుగు వెలుగు ప్రతినిధి నరేష్) జనవరి 11**

సోమనాథ్ సోమనాథ్ ఆలయంపై జరిగిన దాడులకు 1000 సంవత్సరాలు పూర్తి కావడం, అలాగే 1951లో జరిగిన చారిత్రక పునర్నిర్మాణానికి 75 సంవత్సరాలు (అమృతోత్సవం) పూర్తిఎ అయిన శుభ సందర్భంగా నిర్వహించిన సోమనాథ్ స్వాభిమాన పర్వ్ కార్యక్రమం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా సోమనాథ క్షేత్రంలో ప్రారంభించబడిన "సహస్ర సంకల్ప యాత్ర"కు మద్దతుగా ఈ రోజు ఉదయం గురుమూర్తి నగర్, ఎస్.ఆర్. నగర్ -- గణేష్ ఆలయం (శివాలయం) లో విజయవంతంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమాన్ని



అనంత పవన్ కుమార్ -- అమీర్పేట్ డివిజన్ అధ్యక్షులు చందు ముదిరాజ్ జనరల్ సెక్రటరీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది.

ఈ ప్రత్యేక పూజలో

కె. శ్రీశైలం గౌడ్ (మహంకాళి జిల్లా ఉపాధ్యక్షులు), సీనియర్ నాయకులు భిక్షపతి గౌడ్, ఆకుల సత్యనారాయణ, ఆర్. లక్ష్మణ్ రావు, కె. రమేష్ గౌడ్, ప్రమీల బాయి, మనీలా, పద్మ, మల్లేశ్వరి,

బీజేపీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు, భక్తులు పాల్గొని హాజరై కార్యక్రమాన్ని మరింత ఘనంగా తీర్చిదిద్దారు.

ఈ స్వాభిమాన పర్వ్ ద్వారా ధర్మం, సంప్రదాయం, సాంస్కృతిక విలువలు మరియు జాతీయ భావం, ముఖ్యంగా యువతలో మరింత బలపడింది.

కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు, భక్తులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

## కాంట్రాక్టర్ అలసత్వం ,అధికారుల నిర్లక్ష్యం,ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేమి....

**» శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ నాసిరకంతో నిర్మిస్తున్న వైనం....**

**» మట్టి తీయకుండా మొరం పోయకుండా పాత రోడ్డు మీదనే నిసిరకం డస్ట్ పోసి నిర్మిస్తున్న రోడ్డు.**

**» నత్తనడక రోడ్డు పనుల వలన లక్షలాది మంది ప్రజలు ప్రజలు,వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు.**

**» పాత రోడ్ తీయకుండానే కొత్త రోడ్ వేయటం వలన రోడ్ కు ఇరువైపుల ఉన్న ఇండ్లు గుంతల మయంగా మారుతున్నాయి.**

**» చానెల్స్ వారి కెమెరాలు ఒక సారి శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ వైపు చూపించాలని అభ్యర్ధన...**

**» పత్రిక విలేకరుల సోదరులు ఒక్క సారి శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ వైపు చూడాలని సూచన...**

**» రోడ్ నిర్మాణం,ప్రజల సౌకర్యం కోరకా? లేక ప్రజలను ఇబ్బంది పెట్టడం కోరకా?**



**» కాంట్రాక్టర్ ,అధికారులు,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వలన నరక యాతన పడుతున్న ఇంటి యజమానులు,వాహనదారులు...**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**

శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ 150 అడుగుల రోడ్డుని అధికారుల పర్యవేక్షణ లో,నాణ్యత తో త్వరగా పూర్తి చేయాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్న మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.

శేరిలింగంపల్లి నియోజకవర్గం,చందానగర్



డివిజన్ లో శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ ను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి.నవత రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టర్ అలసత్వం ,అధికారుల నిర్లక్ష్యం,ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లేమి.... క్షుణ్ణంగా కనిపిస్తుందని,శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ నాసిరకంతో నిర్మిస్తున్నరు అని,మట్టి తీయకుండా మొరం పోయకుండా పాత రోడ్డు మీదనే నిసిరకం డస్ట్ పోసి రోడ్డును నిర్మిస్తున్నరు అని,నత్తనడక రోడ్డు పనుల వలన లక్షలాది మంది ప్రజలు ప్రజలు,వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు అని,పాత రోడ్ తీయకుండానే కొత్త రోడ్ వేయటం వలన రోడ్ కు ఇరువైపుల ఉన్న ఇల్లు గుంతల మయంగా మారుతున్నాయి అని, చానెల్స్ వారి కెమెరాలు ఒక సారి శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ వైపు చూపించాలని అభ్యర్ధన అని,పత్రిక విలేకరుల సోదరులు ఒక్క సారి శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ రోడ్ వైపు చూడాలని సూచన అని,రోడ్ నిర్మాణం,ప్రజల సౌకర్యం కోరకా? లేక ప్రజలను ఇబ్బంది పెట్టడం కోరకా?అని కాంట్రాక్టర్ ,అధికారులు,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వలన నరక యాతన పడుతున్న ఇంటి యజమానులు,వాహనదారులు అని,శ్రీదేవి థియేటర్ అమీన్పూర్ 150 అడుగుల రోడ్డుని అధికారుల పర్యవేక్షణలో,నాణ్యత తో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నాం.

ఈ కార్యక్రమంలో ఎం.డి సలీం,చందర్ రావు,గౌస్,రామా రావు,విజయ్,బాబా,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సంతూర్ సోప్స్ వారి ఆధ్వర్యంలో ముగ్గులపోటీ

**» మహిళలు అన్ని రంగాల్లో ముందుండి రాణించాలి.....**

**గజ్వేల్ జనవరి 11, తెలుగు వెలుగు**

గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో సంతూర్ సోప్స్ వారి గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ ఘనంగా నిర్వహించడం జరిగింది గ్రామంలోని దాదాపు 200 మందికి పైగా పాల్గొని అందమైన రంగవల్లులను వేసి తమ లోని కళా ప్రతిభను ప్రదర్శించారు.అందమైన రంగులతో పాటు ఆలోచింప చేసే విధంగా వేసిన ముగ్గులు చూసి కార్యక్రమానికి వచ్చిన అతిధులతో పాటు గ్రామస్థులంతా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న ప్రతిభావంతులైన మహిళలందరికీ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఘనమైన సన్మానం చేసి వారి ప్రతిభను ప్రశంసించారు. గ్రామంలో ఉన్న మహిళా టీచర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, ఎంబిబిఎస్ సీట్లు పొందిన డాక్టర్లను, సాఫ్ట్వేర్ రంగంలో అత్యుత్తమ ప్యాకేజి సాధించిన మహిళలందరినీ సన్మానించారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రముఖ వైద్యురాలు ఎలిశాల శైలజ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల



అధ్యాపకురాలు ఆడెపు భవాని, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు అన్నపూర్ణ, సర్పంచ్ బ్యాగరి ప్రభాకర్ లు మాట్లాడుతూ మన సంస్కృతిలో భాగమైన ముగ్గుల పోటీలో వందలాది మంది మహిళలు పాల్గొని తమ విశేషమైన ప్రతిభను చాటడం గొప్ప విషయం అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో విశేషమైన ప్రతిభాపాటవాలను చూపుతున్నారని అన్నారు. స్త్రీ తన చుట్టూ ఉన్న అన్ని బంధనాలను దాటుకొని వచ్చి ఇట్లాంటి పోటిల్లో ఉత్సాహంగా పాల్గొనడమే గొప్ప విజయమని,మహిళలు అనుకుంటే దేనినైనా సాధించే శక్తి యుక్తులు మహిళలు కలిగి ఉన్నారని అన్నారు. ఈ గ్రామంలో ఇంత చైతన్యాన్ని మహిళలు ప్రదర్శించడం గొప్ప విషయమని భవిష్యత్తు లో కూడా మహిళలు మరింత స్ఫూర్తితో అన్ని కార్యక్రమాల్లో



భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.పోటీలో ప్రథమ బహుమతి శ్రీలత ద్వితీయ బహుమతి హాసిని తృతీయ బహుమతి లత చతుర్ధ బహుమతి పాల భారతి మరో 12మంది కనసోలేషన్ బహుమతి పొందగా వీరందరికీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డుమెంబర్లు బహుమతులు ఇవ్వగా పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు అన్నపూర్ణ,ప్రభుత్వ ఉపాధ్యాయుడు మల్లికార్జున్ గిఫ్ట్ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి వార్డ్ మెంబర్లు కనక రాజు, శ్రవంతి, రాజు, భాగ్యలక్ష్మి, కుమార్, రజిత, మంజుల, స్వప్న, సంతోష్, రాంచంద్రం, రాములు,నాగరాజు పవనసుత ఏజెన్సీ నిర్వాహకురాలు లింగం పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో...జిల్లాలను కుదించడం అవాస్తవం

**- మంత్రి కోమటిరెడ్డిపై...**
**- వస్తున్న కథనాలు నిరాధారం**
**- ప్రజలను తప్పుదోవ పట్టించే చర్యలు శ్రేయస్కరం కాదు...**
**- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి**

**గజ్వేల్ జనవరి 11, తెలుగు వెలుగు**

రాష్ట్రంలో జిల్లాలను కుదించే ఆలోచన ప్రభుత్వానికి ఉన్నట్లు జరుగుతున్న ప్రచారంలో



ఎంత మాత్రం వాస్తవం లేదని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూశీకుంట నర్సారెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ కొంతమంది రాజకీయ ప్రయోజనాలు ఆశించి ప్రజలను రెచ్చగొడుతున్నట్లు స్పష్టం చేశారు. పరిపాలన సౌలభ్యం కోసం గతంలో కొత్త జిల్లాలు ఏర్పాటు కాగా, అవి యధావిధిగా కొనసాగుతాయని అన్నారు. అంతేకాకుండా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై వస్తున్న నిరాధార వార్తలు తగదని స్పష్టం చేస్తూ గత నాలుగు దశాబ్దాల కాలంగా పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వారు ముందుకు సాగినట్లు గుర్తు చేశారు. అయితే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కొన్ని సంఘటనలు అపాదిస్తూ వ్యక్తిగత జీవితాన్ని రాజకీయంగా దెబ్బతీసే చర్యలు ఎవరు ప్రోత్సహించినా మంచి పద్ధతి కాదని హెచ్చరించారు. కష్టపడి అంచెలంచెలుగా ఎదిగిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి మహా వృక్షమని అన్నారు. గత రెండేళ్ల కాలంగా సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని కొంతమంది తమకు నచ్చని వారిపై దుష్ప్రచారం చేస్తూ అడ్డగోలు వ్యవహారం నడిపిస్తుండగా, వారి తీరుకు కాలమే బుద్ధి చెబుతుందని వివరించారు.

# హక్కుల కాలరాసేందుకే కేంద్రం నూతన కార్మిక చట్టాలు!

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**

కార్మికుల హక్కులను కాలరేసేందుకే కేంద్రం నూతన కార్మికుల చట్ట రూపకల్పనకు ప్రయత్నించడం అని, ఇది ఎంత మాత్రం ఆమోదగ్యమైనది కాదని, కార్మికుల హక్కుల కోసం బిఆర్ఎస్ ఎప్పుడు వాళ్లకు అండగా ఉంటుందని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ ఎమ్మెల్యే, హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఆదివారం భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు ఆదివారం రోజున ఉద్యోగ కార్మిక హక్కుల సాధన కోసం నిర్వహించనున్న జిల్లా స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. శ్రామికులు దశాబ్దాల పోరాటాల ద్వారా, రక్తం చిందించి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం"ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెసు (వ్యాపారం సులభతరం చేయడం) అనే ముసుగులో, కార్మికుల జీవితాలను "ఈజ్ ఆఫ్ ఫైరింగు (సులభంగా తీసివేయడం) గా మార్చేస్తోంది. వంద ఏళ్ల క్రితం పోరాడి 29 కార్మిక చట్టాలను సాధించడం జరిగిందని, కేంద్రంలోని బీజేపీ సర్కారు ఉద్యోగ, కార్మికులు ఎంత వ్యతిరేకించినా... కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా 44 కార్మిక చట్టాలను రద్దు చేసిందని అన్నారు. పాత కార్మిక చట్టాల రద్దు పూర్తిగా కార్మిక సంక్షేమ వ్యతిరేక చర్య అని విమర్శించారు

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులకు వ్యతిరేకంగా 4 నూతన చట్టాలను తీసుకొచ్చి కార్మిక, ఉద్యోగులకు కనీస హక్కులు లేకుండా కాలరాసే ప్రయత్నం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం, రైతులను, కార్మికులను నూతన చట్టాల పేరుతో మోసం చేయాలని ప్రయత్నిస్తోందని వివరించారు. కేంద్రం నూతనంగా తెచ్చిన 4 కార్మిక కోడ్‌ల కారణంగా కార్మికులు కనీసం వేతనం, సెలవులు, నిరసన చేసే హక్కులను సైతం కోల్పోతున్నారని తెలిపారు

» నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయబోమని తెలంగాణ సర్కారు తీర్మానించాలి
» మాజీ పార్లమెంట్ సభ్యులు, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్
» కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
» ఫిబ్రవరి 12న కార్మికుల సమ్మెలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నాలి
» కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి

నూతన కార్మిక చట్టాల కారణంగా చిన్న తరహా పరిశ్రమల్లో పని చేసే కార్మికులు వారి పూర్తి హక్కులను కోల్పోతారన్నారు. 8 గంటల పని విధానంపోయి నిర్బంధ 12 గంటల విధానం రాబోతోందని, కార్మికులు వారి హక్కుల కోసం నిరసన, ధర్నాలు చేయకుండా, వారిని ఉద్యోగాల్లోంచి తొలగించడం, పరిహారం కోసం అడిగే హక్కు లేకుండా చేసే విధంగా నూతన కార్మిక చట్టాలను కేంద్రం ప్రభుత్వం రూపొందించిందన్నారు.

ఉద్యోగ, కార్మిక, కర్షకులు హక్కులకు రక్షణ కల్పించాలి, కేంద్ర కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గతంలో రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తెస్తే రైతులు ఉద్యమానికి తలవంచిన కేంద్రం వాటిని వెనక్కి తీసుకోవడం జరిగిందని, ఆ రైతుల ఉద్యమ స్ఫూర్తితో కేంద్రంపై పోరాడుదాం అన్నారు. కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన ఫిబ్రవరి 12 దేశ వ్యాప్త







సమ్మెలో పాల్గొందాం అన్నారు. అదే విధంగా మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ..కార్మికుల శ్రమ దోపిడీకి కేంద్రం వత్తాసు పలుకుతోందని,

హక్కుల కాలరాసేందుకే కేంద్రం నూతన కార్మిక చట్టాలు తెచ్చిందని ధ్వజమెత్తారు. నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయబోమని తెలంగాణ సర్కారు తీర్మానించాలన్నారు. కార్మికుల హక్కులను కాలరాసేలే విధంగా కేంద్ర ప్రభుత్వ వైఖరి ఉందని, ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేస్తోందని, వ్యవసాయ కార్మికులకు క్షమాపణ చెప్పి పార్లమెంటులో ఆమోదపరిచిన బిల్లులను ఏ విధంగా రద్దు చేసుకున్నారో అదే విధంగా ఈ కార్మిక చట్టాలను సైతం వెనక్కి తీసుకోవాలని, అలాగే కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

కార్మిక ఉద్యోగ సంక్షేమం కోసం పాటుపడే చట్టాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రపూరితంగానే రద్దు చేసిందన్నారు. రాజ్యాంగ హక్కులను రక్షించాల్సిన కేంద్ర ప్రభుత్వం... తన బాధ్యత నుంచి తప్పించుకొని సమాజంలో వ్యత్యాసాలను పెంచే విధంగా ధనవంతులు మరింత ధనవంతులుగా, పేదవారు మరింత కడు పేదవారిగా జీవించే విధానాన్ని ప్రోత్సహించడం చాలా బాధాకరం అని, కేంద్రం 29 చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ లను కార్మికులపై బలవంతంగా రుద్దడాన్ని బీఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత 10 ఏండ్లలో పార్లమెంట్‌లో ఎటువంటి చర్చ లేకుండానే అనేక బిల్లులను, చట్టాలను ఏకపక్షంగా ఆమోదం తెలుపుతొంది. ఈ విధానం ప్రజాస్వామ్యానికి హానికరమన్నారు. కేంద్రంలోని బీజేప హయాంలో ప్రభుత్వ రంగ సంస్థలు అన్ని మూతపడుతున్నాయి. భారత రాష్ట్ర సమితి పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ.. నూతన కార్మిక చట్టాల రద్దు కోసం భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు కేసీఆర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ ఇప్పటికే రాష్ట్ర స్థాయి కార్మికుల కోసం సదస్సును నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు..బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలల్లో కార్మికుల పక్షాన సదస్సు నిర్వహించనున్నట్లు, దానిలో భాగంగా హనుమకొండ జిల్లా సదస్సును దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించామని అన్నారు.

కేంద్రానికి తోడు రాష్ట్ర ప్రభుత్వం సైతం ఉద్యోగుల, కార్మికల పొట్టకొడుతోందని విమర్శించారు..రిటైర్డ్ ఉద్యోగుల రిటైర్డ్ బెనిఫఫిట్స్ సైతం చెల్లించలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాల కారణంగా ఉద్యోగులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికుల పొట్టకొట్టి వారు ఆత్మహత్యలకు పాల్పడేలా చేస్తోందని అన్నారు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాల కారణంగా ఉద్యోగ, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని అన్ని సంఘాలను కలుపుకొని ఐక్య ఉద్యమాలను రూపొందించనున్నట్లు తెలిపారు.

సదస్సు చేసిన 10 తీర్మానాలు...

బేషరతుగా 4 నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలి, 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, అలాగే కార్మిక హక్కుల కోసం పోరాడిన పోస్టల్ డిపార్టమెంట్ జాతీయ నాయకుడు మహదేవయ్య ను తిరిగి విధుల్లోకి తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని లేబర్ కోర్టుల్లో ట్రిబ్యునల్స్‌ని పునరుద్ధరించాలి, పూర్తి స్థాయి న్యాయమూర్తులను నియమించాలని, పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల క్లెయిమ్స్‌లను వెంటనే విడుదల చేయాలి, కార్మికులకు వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన ఎన్నికల హామీలు రూ.12 వేల భృతి, ఆటో కార్పొరేషన్, చనిపోయిన ఆటో కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అందించాలని, షాపింగ్ మాల్స్‌లో పని చేస్తున్న కార్మికులకు మౌలిక వసతులు, ఉద్యోగ రక్షణ కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్‌ను వెంటనే విడుదల చేయాలని, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలో 80 శాతం ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వాలన్నారు. అన్ని కార్మిక సంఘాలు ఆర్థిక పరిపుష్టి కోసం పరస్పర సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని, ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై పునరాలోచించాలి... ఫీల్డ్ అసిస్టెంట్స్ వేతనాలు పెంచాలి, ఉపాధి హామీని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయాలి, నూతన నియామకాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నాయిని రవి, జిల్లా కో కన్వీనర్ మల్లేశం, పోస్టల్ ఉద్యోగ సంఘాల నాయకులు యాదవ రెడ్డి, వెంకటేశ్వర్లు, బీఎస్ఎన్ఎల్ కార్మిక సంఘం నాయకులు సంపత్ రావు, వివిధ కార్మిక సంఘాల నాయకులు తేలు సారంగపాణి, కాటాపురపు రాజు , మంజుల యువరాజు, ఈసంపల్లి సంజీవ, జయరాం, బాబు, ధర్మరాజు,రఘు, స్వామి, భిక్షపతి, మహేందర్,రమేష్, మంజుల, రమ, రాజు, సమ్మయ్య, గిరి, శ్రీధర్, శివరాజ్, చంద్రమోహన్, పరుశురాములు, తిరుపతి, గోపాల్, రవి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ సంఘటిత అసంఘటిత రంగా కార్మిక నాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ గుర్తింపు పొందిన హన్మకొండ యువ ఇంజనీర్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**



హన్మకొండ జిల్లా సుబేదారి ప్రాంతానికి చెందిన డాక్టర్ ఫజల్ ఉర్ రెహమాన్ మొహమ్మద్ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించారు.దార్ అల్ రియాద్ సంస్థలో మెకానికల్ డిజైన్ ఇంజనీర్‌గా విధులు,నిర్వహిస్తున్న,ఆయన,వృత్తిపరమైన బాధ్యతలతో పాటు చేసిన పరిశోధన ద్వారా విశేష గుర్తింపు పొందారు.టర్బైన్ హెల్త్ అసెస్‌మెంట్‌కు సంబంధించిన ఆయన పరిశోధనకు ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ ఇండియా జర్నల్‌లో పేటెంట్ ప్రచురణ లభించడం విశేషం.ఈ పరిశోధన ద్వారా యంత్రాల్లో తలెత్తే లోపాలను ముందుగానే గుర్తించడంతో పాటు, డౌన్‌టైమ్‌ను గణనీయంగా తగ్గించి పారిశ్రామిక వ్యవస్థల విశ్వసనీయతను పెంచే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.అంతర్జాతీయ స్థాయిలో సాధించిన ఈ విజయంతో డాక్టర్ ఫజల్ ఉర్ రెహమాన్ మొహమ్మద్ యువ ఇంజనీర్లకు ప్రేరణగా నిలుస్తూ, హన్మకొండ జిల్లాకు గర్వకారణంగా మారారు.

## నేడు కాంగ్రెస్ భవన్ లో జరిగే 'ముఖ్య కార్యకర్తలు" సమావేశాన్ని విజయవంతం చేయండి

» 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**

నేడు(సోమవారం) హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరిగే 'ముఖ్య కార్యకర్తల" సమావేశానికి నా ప్రాణ సమానులైన 63వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విభాగం కు చెందిన నాయకులకు, డివిజన్ పెద్దలకు నమస్కరిస్తూ.. నేటి ఈ 'ముఖ్య కార్యకర్తల" సమావేశానికి ప్రియతమ నాయకుడు, అభివృద్ధి ప్రధాత వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమక్షంలో సమావేశం ఉంటుందని, కావున 63వ డివిజన్ సంబంధించిన కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా

పెట్టుబడుల పేరుతో మాజీ ఐపీఎస్ అధికారి భార్యకు సైబర్ నేరగాళ్లు వలవేసి, దాదాపు రూ.2.58 కోట్లు కొల్లగొట్టారు.స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్‌లో చిట్కాలు చెబుతామంటూ తొలుత వాట్సప్ సందేశం పంపించారు. ఆమెకు అవగాహన లేకపోకవడంతో.. తన భర్త నెంబరును ఆ వాట్సప్ గ్రూప్‌లో యాడ్ చేయించారు. స్టాక్స్‌లో 500శాతం లాభాలు వస్తాయని, ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని నమ్మించారు. వాట్సప్‌లో నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. దీంతో సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వరకు మాజీ ఐపీఎస్ భార్య లావాదేవీలు నిర్వహించారు.

## మేడారానికి బారులు తీరిన భక్తులు

» కిక్కిరిసిన సమ్మక్క-సారలమ్మ గద్దెలు
» మధ్యాహ్నం వరకే మూడు లక్షల మంది రాక

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**

మేడారం మహా జాతర మరో 18 రోజులు ఉండగానే ఆదివారం భక్తజనం మేడారానికి పోటెత్తింది. శనివారం సాయంకాలం నాలుగు గంటల నుంచి భక్తజనం మేడారం వైపు పరుగులు పెట్టగా ఆదివారం తెల్లవారుజామున మూడు గంటల నుండి వేలాది వాహనాలు మేడారం వైపు పరుగులు పెట్టాయి. ఆదివారం మధ్యాహ్నం 12 గంటల వరకే మూడు లక్షల మంది భక్తులు అమ్మవార్లను దర్శించుకోవడానికి గద్దెల ప్రాంతంలో బారులు తీరారు. ఒకవైపు ఆరుగురు మంత్రులు మేడారంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించడానికి వస్తున్న క్రమంలో జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాటు చేయగా



జిల్లా యంత్రాంగం భక్తుల ఏర్పాటులో నిమగ్నమైంది.గోవిందరావుపేట మండలం బాసర గ్రామం నుంచి నార్లాపూర్ వరకు వాహనాలు నిలిచిపోకుండా పలు దారుల గుండా మేడారం వైపు భక్తులను తరలించడానికి చర్యలు తీసుకున్నారు. జంపన్న వాగు కు చేరుకున్న వాహనాలను గద్దెల ప్రాంతానికి నేరుగా వెళ్లకుండా పలు ప్రాంతాల ద్వారా తరలించారు. ఈ క్రమంలో భక్తులు అనేక ప్రయాసలకు గురై గద్దెల ప్రాంతానికి చేరుకున్నారు. గద్దెల ముందు దాదాపు కిలోమీటర్ వరకు భక్తజనం అమ్మవార్ల దర్శనం కోసం క్యూ లైన్ లో నిలబడ్డారు. ఆదివారం సెలవు దినం కావడంతో పాటు సంక్రాంతి సెలవులు రావడంతో మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి తండోపతండాలుగా భక్తులు మేడారం వైపు పరుగులు పెట్టారు.ఆదివారం ఉదయం 3 గంటల నుంచి ప్రారంభమైన దర్శనాలు సాయంత్రం మూడు గంటల వరకు యధావిధిగా కొనసాగుతూనే ఉన్నాయి. కాగా, జిల్లా కేంద్రానికి సమీపంలోని ములుగు గట్టమ్మ వద్ద భక్తుల సందడి నెలకొని ఉంది. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో నుంచి పలు వాహనాలు, ఆర్టీసీ బస్సుల్లో వచ్చే భక్తులు గట్టమ్మ తల్లి వద్ద తలవంచందే ముందుకు సాగలేదు. దీంతో గట్టమ్మ తల్లి పరిసర ప్రాంతాలు భక్తులతో నిండిపోయింది. మేడారం, ఘట్టమ్మ తల్లి దేవాలయం వద్ద ఇసుక వేస్తే రాలనంత భక్తజనం నెలకొని ఉంది.

## అణగారిన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక వడ్డే ఓబన్న

▪ 63 డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**

వడ్డే గోపన్న ఒక వ్యక్తి కాదని, ఒక శక్తి అని, అణగారిన వర్గాల ఆత్మగౌరానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు వడ్డే ఓబన్న అని 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి అన్నారు. ఆదివారం కాజీపేట చౌరస్తాలో వడ్డే ఓబన్న 2019వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్, 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి, నేతలతో కలిసి ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లను, నేతలను ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ఘనంగా సన్మానించారు.






అనంతరం కార్పొరేటర్ విజయశ్రీ-సయ్యద్ రజాలి మాట్లాడుతూ.. విద్య, ఉపాధి, గౌరవమే నిజమైన అభివృద్ధి అని చాటి చెప్పిన నాయకుడు వడ్డే ఓబన్న అని ఆమె అన్నారు. సమాజ సేవనే జీవన లక్ష్యంగా తీసుకుని ప్రజల మధ్యే జీవించిన వ్యక్తి వడ్డే ఓబన్న అని, ప్రజల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, వారి హక్కుల కోసం ధైర్యంగా గళమెత్తిన ప్రజానాయకుడు ఆయన. మాటల్లో నిజాయితీ, పనుల్లో నిబద్ధతతో ప్రజల మనసుల్లో చెరగని స్థానం సంపాదించుకున్నారన్నారు. పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికే తన జీవితాన్ని అంకితం చేసిన వడ్డే ఓబన్న సేవలు సమాజానికి శాశ్వత ఆదర్శంగా నిలుస్తాయి. ఆయన చూపిన సేవా మార్గం రాబోయే తరాలకు మార్గదర్శకంగా నిలవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డె సంఘం నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాజీపేట చౌరస్తాలో ఘనంగా వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు..

▪ ఓబన్న చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే నాయిని

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని కాజీపేట చౌరస్తాలో వడ్డే ఓబన్న 219వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హాజరై వడ్డే ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. వడ్డే ఓబన్న కేవలం ఒక వ్యక్తి మాత్రమే కాదని, అణగారిన



వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని అన్నారు. కష్టజీవుల హక్కుల కోసం, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన యోధుడు వడ్డే ఓబన్నని పేర్కొన్నారు. అప్పటి కాలంలోనే అన్యాయాలకు ఎదురు నిలబడి, వడ్డే (వడ్డెర) కులస్థుల సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లిన గొప్ప నాయకుడని తెలిపారు. విద్య, ఉపాధి, గౌరవమే నిజమైన అభివృద్ధి అని చాటి చెప్పిన నాయకుడు వడ్డే ఓబన్న అని,




ఇలాంటి మహనీయుల జయంతులను కేవలం పూలమాలలతో ముగించకుండా, వారి ఆశయాలను జీవితాల్లో, పాలనలో అమలు చేసినప్పుడే వారికి నిజమైన నివాళి అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం, వడ్డే సమాజం అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. విద్య, ఉపాధి, నివాసం, ఆర్థిక స్వావలంబన దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అలాగే వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో వడ్డే సమాజానికి సంబంధించిన సమస్యలను ప్రత్యేక దృష్టితో పరిష్కరించేందుకు తాను ఎప్పుడూ మీతో పాటు ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వడ్డే సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాల పునర్నిర్మాణ ప్రక్రియపై ప్రభుత్వానికి సానుకూల దృక్పథం ఉంది

» వరంగల్, హనుమకొండ కలపాలని ఉద్యమకారుల దీక్ష
» నిరసన దీక్షకు ఎమ్మెల్యే, కుడా చైర్మన్ మద్దతు
» వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**
జిల్లాల పునర్నిర్మాణ ప్రక్రియపై ప్రభుత్వానికి సానుకూల దృక్పథం తో ఉందని, ప్రభుత్వం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ బాల సముద్రం ఏకశిల పార్క్ వద్ద వరంగల్ అభివృద్ధి లక్ష్యంగా నిర్వహించిన నిరసన దీక్ష కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్,డీసీసీ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి హాజరై సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వరంగల్ నగరం వరంగల్ జిల్లా, హనుమకొండ జిల్లాగా విడిపోయిన తర్వాత పారిశ్రామికంగా, పరిపాలనాపరంగా అభివృద్ధి నిలిచిపోయిందని, ఈ విభజన వల్ల నగర భవిష్యత్తు దెబ్బతింటోందని నగరానికి చెందిన విద్యావంతులు, మేధావులు, పౌర సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తూ ఈ నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలే చరిత్రాత్మకమైన 1300 సంవత్సరాల చరిత్ర గల వరంగల్ నగరానికి అపార నష్టం తెచ్చాయని స్పష్టం చేశారు. ఉమ్మడిగా ఉన్న జిల్లాను ప్రజల అవసరాలు, ప్రాంత భవిష్యత్తును పరిగణలోకి తీసుకోకుండా ఇష్టానుసారంగా విభజించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని అన్నారు. జిల్లాల విభజనపై తాను గతంలోనే అనేక వేదికలపై స్పష్టంగా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశానని గుర్తు చేశారు. ఇప్పటికే జిల్లా నేతలందరూ ఈ అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, వారు కూడా సానుకూలంగా స్పందించారని తెలిపారు. జిల్లా విభజన వల్ల వరంగల్‌కు చెందిన చారిత్రక కట్టడాలు, వైభవోతమైన భవనాలు తమ ఉనికిని కోల్పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాధాన్యతను పట్టించుకోకుండా కేవలం నాయకుల స్వప్రయోజనాల కొరకే చేపట్టిన ఈ విభజన వల్ల సాంకేతిక, పరిపాలనా, సామాజిక సమస్యలు తీవ్రంగా ఏర్పడుతున్నా యని అన్నారు. వరంగల్ జైలును కూలగొట్టి వేల కోట్ల రూపాయలను స్వాహా చేశారని, సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణం మధ్యలోనే నిలిపిన విషయం గుర్తు చేస్తూ నూతన భవనం వరంగల్ జిల్లాలో ఉండగా పార్కింగ్ హనుమకొండ జిల్లాలో ఉండడం ఈ గందరగోళానికి స్పష్టమైన ఉదాహరణ అని తెలిపారు. అలాగే తన నియోజకవర్గ పరిధిలోని 11, 29 డివిజన్లు వరంగల్ జిల్లాలో ఉండగా, మొత్తం నియోజకవర్గం హనుమకొండ జిల్లాలో ఉండటం వల్ల ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, జిల్లాల పునర్నిర్మాణ ప్రక్రియపై ప్రభుత్వానికి సానుకూల దృక్పథం ఉందని తెలిపారు. వరంగల్ భవిష్యత్తు కోసం ఈ పోరాటంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, పౌరులు ముందుకు రావడం సంతోషిస్తున్నానని రాజకీయాలకు అతీతంగా నగర నిర్మాణం జరగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూర పాటి వెంకటనారాయణ, ఫోరం ఫర్ వరంగల్ అధ్యక్షుడు పుల్లూరు సుధాకర్, మాజీ మేయర్ డాక్టర్ టి. రాజేశ్వరరావు,వివిధ పౌర సంఘాల నాయకులు, కాకతీయ

# 18కి 18 వార్డులు గెలిచి ప్రత్యర్థుల చెంప చెల్లుమనిపించాలి

» స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరాలి
» మున్సిపాలిటీ అభివృద్ధికి అత్యధికంగా 50 కోట్ల నిధులు తీసుకువచ్చాం
» 8.50కోట్ల పనులకు రేపు శంకుస్థాపన చేసుకోబోతున్నాం
» త్వరలోనే మరో 11 కోట్ల పనులు ప్రారంభం కానున్నాయి
» స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**
స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని ఎట్టిపరిస్థితుల్లో గెలవాలని బిఆర్ఎస్ విశ్వప్రయత్నాలు చేస్తోందని కానీ 18కి 18వార్డులు గెలిచి ప్రత్యర్థుల చెంప చెల్లుమనిపించేల కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీ శ్రేణులు పిలుపునిచ్చారు. ఆదివారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మున్సిపాలిటీ ఎన్నికలను ఎవరూ ఆశామాషిగా తీసుకోవద్దని 100శాతం గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ రాజయ్య ఒక్కడే సరిపోదని మున్సిపాలిటీ ఎన్నికలకు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి లను నియమించినట్లు సమాచారం ఉందని అన్నారు. ఏది ఏమైనా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని గెలవాలనే ఉద్దేశ్యంతో విశ్వ ప్రయత్నాలు చేసేందుకు సిద్ధం అవుతోందని తెలిపారు. ప్రత్యర్థుల చెంప చెల్లుమనే విధంగా మన గెలుపు ఉండాలని అన్నారు. ప్రతీ ఒక్కరు గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని తెలిపారు. అభ్యర్థుల ఎంపికలో ఎలాంటి ఫైరవీలు ఉండవని గెలిచే వారికే అవకాశం వస్తుందని వెల్లడించారు. ప్రతీ వార్డుకు పది మంది సభ్యులతో కమిటీ ఏర్పాటు చేయాలని కమిటీలో ఇద్దరు మహిళలు ఉండాలని సూచించారు. పది మంది కూడా ఆ వార్డువారే అయి ఉండాలని తెలిపారు. వీరికి తోడు వేరే మండలానికి చెందిన ఇద్దరు ఇంచార్జ్ లు ఉంటారని తెలిపారు. ఘనపూర్ ను మున్సిపాలిటీ చేసింది మనం అని అభివృద్ధికి నిధులు తీసుకువచ్చింది మనం అని ఈ విషయాన్నీ ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో అత్యధిక నిధులు మన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికే ముఖ్యమంత్రి ఇచ్చారని తెలిపారు. అందులో 8.50కోట్ల పనులకు రేపు శంకుస్థాపన చేసుకోబోతున్నామని అలాగే మరో రూ. 11కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నాయని అవి కూడా త్వరలోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. 100కు 100శాతం స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగురావేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని ముఖ్య నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డులో ప్రజాకవి, తత్వవేత్త, బ్రహ్మశ్రీ ఆధ్యాత్మిక విశ్వ గురువు డాక్టర్ నాగుల సత్యం గౌడ్

**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**
కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతి అధ్యక్షులు, ప్రజాకవి రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు, అంతర్జాతీయ స్థాయి వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత, తత్వవేత్త బ్రహ్మశ్రీ ఆధ్యాత్మిక విశ్వ గురువు డాక్టర్ నాగుల సత్యం గౌడ్ సామాజిక సేవలు రచనలు వారి ఆధ్యాత్మిక సేవలను ఇంటర్నేషనల్ గ్లోబల్ ఈవెంట్ మరియు అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డ్ పలు సంస్థల వ్యవస్థాపకులు కదరి వెంకటరమణ రావు ... సత్యం గౌడ్ సేవలను గుర్తించి ... వీరిని ఇంటర్నేషనల్ యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డుకు ఎంపిక చేసి, ఈ యొక్క అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ హాల్లో .. పలు సంస్థల వ్యవస్థాపకులు కదిరి వెంకట రమణారావు, ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథి ఫార్మర్ చైర్మన్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ తెలంగాణ స్టేట్, కోలేటి దామోదర్ గుప్తా మరియు డాక్టర్ శివ నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీరామ్ గార్లు సత్యంగాడుకు పట్టు శాలువా కప్పి, మెడల్ ధరింపజేసి, బొకేను అందజేసి, సన్మాన పత్రంతో పాటు యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు ప్రధానం చేసి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఈ యొక్క కార్యక్రమ నిర్వాహకులు, ఈ కార్యక్రమంకు వచ్చిన ముఖ్య అతిథి కోలేటి దామోదర్ గుప్తా, దైవజ్ఞ శర్మ, డాక్టర్ శివ నాగార్జున రెడ్డి గార్లు మాట్లాడుతూ... సత్యం గౌడ్



ఆధ్యాత్మిక సేవలు, వారి రచనలు సామాజిక సేవలు, వెలకట్టని విలువలన్నారు. ఇంతటి అపార జ్ఞానం కలిగిన సత్యం గౌడ్ దైవాంశ సంభూతులన్నారు. ఇంతటి ఆధ్యాత్మికంగా మనం ఏర్పరచుకున్న విలువలపై అనార్కళంగా మాట్లాడే శక్తి కలిగిన సత్యం గౌడ్ సమాజానికి ఎంతో ఉపయోగపడటం అభినందనీయం అన్నారు. అనంతరం ఆధ్యాత్మిక విశ్వగురువు సత్యంగాడు మాట్లాడుతూ ... ప్రతి ఒక్కరూ మనసును అదుపులో పెట్టుకొని, మనసు నిర్మలం పరుచుకొని ప్రశాంతంగా బతకాలి అన్నారు. ఎందరో కళాకారులను, ఆర్టిస్టులను నృత్య కళాకారులను కవులను రచయితలను సామాజిక వేత్తలను ప్రోత్సహిస్తూ వారిని ఆదరిస్తూ వారిలో ఉన్న ప్రతిభను బయటికి తీసి ఎందరికో వారి సంస్థల వక్షణ అవార్డులు రివార్డులు సత్కారాలు చేసి తనదైన శైలిలో వెంకట రమణారావు గారు చేస్తున్న వారి సేవలు అపారమన్నారు. మనుషులు ఒకరికి ఒకరు నష్టం చేసుకోకుండా మనిషి మనిషికి సహకరించే దృక్పథాన్ని అలవర్చుకొని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. మనిషి జన్మలో మనిషికి మహోన్నతమైన మంచి మనసు ఉంటుందని, ఆ యొక్క మనసును సత్ప్రయోజనాలకు, సేవా భావాలకు ఆదర్శప్రాయంగా మెదులుతూ, మనం ఏర్పరచుకున్న మంచి మానవత్వాన్ని కాపాడుకుంటూ, ఆదర్శవంతంగా జీవించలనున్నారు. సమాజాని, కిదేశానికి మూల స్తంభాలాంటి వారు నేటి యువత విద్యార్థులేనని, ఇందుకు ప్రతి విద్యార్థి ప్రయోజకుడుగా ఎదిగి నవ సమాజ నిర్మాణానికి పునాదిగా నిలవాలన్నారు. విద్యార్థులు యువత చెడు వేసినాలకు దూరంగా ఉండి దేశ అభివృద్ధికి తోడ్పడుతూ, సమాజ సేవలో భాగస్వాములు కావాలని సత్యంగాడు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు అంటరాని స్వార్థాన్ని వదులుకొని లోక కళ్యాణంలో భాగస్వాములు కావాలని సత్యంగాడు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల వ్యవస్థాపకులు, సామాజికవేత్తలు గురువులు కవులు రచయితలు డాన్స్ మాస్టర్లు, టీవీ సీరియల్ ఆర్టిస్టులు, నటులు నృత్య కళాకారులు వారి యొక్క పేరెంట్సుదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలీలు రాజకీయంగా రాణించాలి

» ఎమ్మెల్సీ ఎల్.రమణ




**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**
రాజకీయంగా వెనుకబడిన పద్మశాలీలందరు సమిష్టిగా ఉద్యమించి సత్తా చాటితేనే రాజకీయ పార్టీలు గుర్తిస్తాయని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కమర్తపు మురళి అధ్యక్షతన ఆదివారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్లో స్థానిక సంస్థల్లో నూతనంగా ఎన్నికైన పద్మశాలి సర్పంచ్, ఉప సర్పంచ్ల సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఎల్.రమణ, రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్ కుమార్, అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ.. దేశ అభివృద్ధిలో సర్పంచ్లదే కీలక పాత్ర అని అన్నారు. దేశ ప్రథమ పౌరులు రాష్ట్రపతి ఎలాగో గ్రామానికి ప్రథమ పౌరులు సర్పంచ్ అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. గ్రామ స్థాయి నుంచే రాజకీయాల్లో రాణించాలని, అప్పుడే పద్మశాలీల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నాయకుడిగా ఎదగాలంటే నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం, గ్రామాల అభివృద్ధి కోసం తమవంతు కృషి చేయాలని సూచించారు. రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ అందివచ్చే అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా 70 మందికి పైగా పద్మశాలి సర్పంచ్, ఉప సర్పంచ్లను వారు సన్మానించారు. తెలంగాణలో 300 వందలకు పైగా పద్మశాలి సర్పంచ్లు, 5వేలకు పైగా వార్డు సభ్యులు ఎన్నికై ఉంటారని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో సైతం పద్మశాలీలు సత్తా చాటాలని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు గడ్డం జగన్నాథం, కొక్కుల దేవేందర్, డాక్టర్ పుట్ట పాండురంగయ్య, వనం దుశ్యంతల, గుంటక రూపా సదాశివ్, బొల్ల శివశంకర్, మాచెర్ల రాంచందర్, గుర్రం శ్రామణ్, అంబటి శ్రీనివాస్, చిక్క వెంకటేశ్వర్లు, మెతుకు సత్యం, డాక్టర్ సమత, ప్రవళిక, స్వప్నరాజ్, శశిరేఖ పెద్ది జగదీష్, బిక్షపతి, వెంకటేశ్వర్లుఅ, నరేందర్, ఆనందం, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓసీల డిమాండ్లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా..

▪ ఓసీ సింహగర్జనలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**
ఓసీల డిమాండ్లను, కోర్కెలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడానికి కృషి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఓసి జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన సింహ గర్జన సభకు హనుమకొండ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాలు, అన్ని కమ్యూనిటీల సమావేశాలకు హాజరవుతున్నామని, అదే విధంగా ఓసీల సమస్యలు, కోరికలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు తాను కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారు. ఓసీల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వ స్థాయిలో చర్చ జరగేలా ప్రయత్నిస్తానన్నారు. క్రిమిలేయర్ ప్రవేశపెట్టి దాన్ని ఆమోదిస్తే అన్ని కులాలలో అన్ని వర్గాలకు అన్ని కమ్యూనిటీలకు సరైన న్యాయం జరుగుతుందని శాసనసభ్యులు రాజెందర్ రెడ్డి అన్నారు. ఈ సభలో మాజీ ఎమ్మెల్యే టి. రాజేశ్వరరావు మాట్లాడుతూ.. ఎవరు దేశ వ్యాప్తంగా కోరుకున్న ప్రధాని నరేంద్ర మోడీ ఈబిసి ప్రవేశపెట్టి దేశవ్యాప్తంగా ఓసీలకు కొంత ఊరట కల్పించారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓసి జేఏసీ కన్వీనర్ గోపు జైపాల్ రెడ్డి, గంగు ఉపేంద్ర శర్మ,దుబ్బ శ్రీనివాస్, నాయకులు, వివిధ జిల్లాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఓసి సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# మహిళలకు విద్యే ఆభరణం

▪ స్ఫూర్తి ప్రదాత సావిత్రీబాయి పూలే
▪ అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి





**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**
మహిళలకు విద్యే ఆభరణం కావాలని అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి అన్నారు. అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం, పద్మశాలి అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (పోపా) సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నారాయణగూడ లోని పద్మశాలి భవన్ లో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మహిళ విద్యావంతురాలు కావాలని కలలు కన్న ధీర మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప మానవతావాది సావిత్రీ బాయి పూలే అని అన్నారు. పూలే దంపతులను స్పూర్తిగా తీసుకొని మహిళలు ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వంగరి త్రివేణి, సోమ కవిత, డాక్టర్ గీత వెంకట్, మిర్యాల విశ్వరేఖ, గుంటక రూప, శశికళ, పోరండ్ల శారధ, మోతుకూరి విజయలక్ష్మీ, రేణుక పులిజాల, కృష్ణ సంతోషి, కీర్తన, అర్చన, శాంతి, సంతోషి, నిర్మల, అరసనపల్లి, శారద, కొక్కుల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన శ్రీ మహా భాగవత్ కథ ప్రవచనాలు

▪ బేగంబజార్ లో వెల్లువిరిసిన ఆధ్యాత్మిక శోభ



**తెలుగు వెలుగు చీఫ్ బ్యూరో, జనవరి 11**
ప్రముఖ సంఘ సేవకులు, మోతిలాల్ తివాడి, విష్ణు గోపాల్ తివాడి ల నేతృత్వంలో బేగంబజార్ లోని శ్రీకృష్ణ దేవాలయంలో శ్రీ మహా భాగవత్ కథ ప్రవచనాలు, అత్యంత భక్తి ఆధ్యాత్మిక వాతావరణం లో ఘనంగా ముగిసాయి. ఈ భాగవత్ కథ ప్రవచనాల కార్యక్రమానికి విశాఖపట్నం పీఠాధిపతి కేశవ్ మహారాజ్, వైజాగ్ పీఠాధిపతి పర్వత్ మహారాజ్, బృందావన్ నుంచి భక్తి భూషణ్ బుదయాల్ మహారాజ్, దామోదర్ మహారాజ్ లు ముఖ్య అతిథులుగా హాజరై శ్రీకృష్ణ భగవాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు శ్రీ భగవద్గీత కథ ప్రవచనాలను,వినిపించారు. జై కృష్ణ జై జై కృష్ణ, హరే కృష్ణ హరే కృష్ణ, అంటూ నామస్మర నాలతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా ఆధ్యాత్మిక వాతావరణం వెల్లవిరిసింది. ఈ ముగింపు కథ కార్యక్రమానికి శ్రీ కెవిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కల్వకుంట్ల వంశీధర్ రావు, శ్రీధర్ గౌడ్, రాకేష్, సాయిలు ముఖ్య అతిథులుగా హాజరై భగవద్గీత ప్రవచనాలు బోధిస్తున్న పీఠాధిపతుల మహారాజులను శాల్వా పూలమాలతో ఘనంగా సత్కరించి ఆశీర్వాదం తీసుకున్నారు, ఈ సందర్భంగా వంశీధర్ తిలక్ మాట్లాడుతూ ప్రముఖ సంఘ సేవకులు, మోతిలాల్ తివాడి, విష్ణు గోపాల్ తివాడీలు, ఇంతటి పెద్ద మహా భాగవత్ కథ ప్రవచనాల కార్యక్రమం నిర్వహించి భక్తుల్లో మరింత ఆధ్యాత్మిక భావన, కల్పించేందుకు చేస్తున్న కృషి, మరువలేనిదని ఆయన కొనియాడారు. అనంతరం వంశీధరావును నిర్వాహకులు మోతిలాల్, వాడి విష్ణు గోపాల్ తివారిలు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహేందర్ వ్యాస్, పవన్ ఉపాధ్యాయ, శ్రీరామ్ వ్యాస్, విజయ్ ఉపాధ్యాయ, శాంతి లాల్ బిలాల్, సునీల్ వ్యాస్, సుధీర్ సింగ్, సుభాష్ తివారి, లతోపాటు, వేలాదిమంది, శ్రీకృష్ణ పరమాత్మ ని, భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, సాయంత్రం నుండి రాత్రి, వరకు కొనసాగిన, శ్రీ మహా భగవద్గీత ప్రచనాలు అనంతరం, భక్తులకు అన్నదానం తీర్థ ప్రసాదాలు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోటోజు అశోక్ ఆధ్వర్యంలో కిసాన్ నగర్ 28వ డివిజన్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 11**
ఆదివారం కిసాన్ నగర్ 28వ డివిజన్ లో జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ కార్పొరేషన్ డిసిసి అర్బన్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ జెండా కార్యక్రమం ఆవిష్కరణ చేశారు. జెండా కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు రోళ్ళ సతీష్,దికొండ శేఖర్ బాబు ,మంద మహేష్, పొన్నాల రాజేష్,దేవరాజ్, విజయ్,ప్రశాంత్,రంగోజు నరేష్, శ్రీకాంత్, కిరణ్, చందు, అరుణ్, హరీష్, దిలీప్, లడ్డు,కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాల నాయకులు , కార్యకర్తలు ,అభిమానులు, యూత్ నాయకులు ,డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జెండా కార్యక్రమం విజయవంతం చేశారు.

# శ్రీ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న జబర్దస్త్ నటుడు ఫణి



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో ప్రముఖ హాస్య నటుడు కవులూరి వెంకట ఫణి కుమార్ అలియాస్ జబర్దస్త్ ఫణి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచన మండపంలో అర్చకులుఆశీర్వచనం గావించగా, ఆలయ పర్యవేక్షకులు ఎన్.రాజేందర్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ జబర్దస్త్ ఫణికి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యాచకులకు దుప్పట్ల పంపిణీ



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణంలో చలి తీవ్రతను తట్టుకోలేక రాజన్న ఆలయ సమీపంలో ఇబ్బంది పడుతున్న యాచకులకు, నిరాశ్రయులకు యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు గొడిశెల తిరుపతి మాట్లాడుతూ యువ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పోలీస్, ఆర్మీ ఉద్యోగాల కోసం శిక్షణ తీసుకుంటున్న అభ్యర్థులు, ఉద్యోగం లో చేరిన యువతీ యువకులు ఇలాంటి సేవా కార్యక్రమాలలో పాల్గొని సమాజ సేవ చేయటం అభినందనీయం యువకులను అభినందించారు. అనంతరం యువ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కానిస్టేబుల్ గొడిశెల రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ చలి తీవ్రత అధికంగా ఉన్నందున, వృద్ధులు, నిరాశ్రయులు చలి తీవ్రతను తట్టుకోలేకపోతున్నారని, అలాంటి వారిని గుర్తించి దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్, యువ ఫౌండేషన్ ఉద్యోగులు రాజు, అరవింద్, అభ్యర్థులు మనోజ్, వినయ్,రామ్ కుమార్,మోహన్,రాహుల్, హేమంత్, రాకేష్, ఫౌండేషన్ జనరల్ సెక్రటరీ గడ్డం ప్రశాంత్, చిన్నారులు సింధూజ,సిరి చందన,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భీమన్న ఆలయంలో భక్తులు సందడి



**- మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకున్న భక్తులు**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి బాలాలయంగా రూపుదిద్దుకున్న శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. సమ్మక్క--సారలమ్మ జాతర ప్రారంభం కావడంతో మొదటగా రాజన్నను దర్శించుకోవడం ఆనవాయితీ.. అందులో భాగంగా భక్తులు వేములవాడకు విచ్చేసి స్వామివారికి మొక్కులు చెల్లించుకొని, భీమన్నను దర్శించుకున్నారు. రాజన్న ఆలయ అభివృద్ధిలో భాగంగా రాజగోపురం వద్ద ఏర్పాటు చేసిన స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులు అనంతరం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారికి కోడె మొక్కులు, వివిధ రకాల మొక్కులు భక్తిశ్రద్ధలతో చెల్లించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. వరుసగా సంక్రాంతి సెలవులు రావడంతో భక్తుల తాకిడి పెరుగుతుండడంతో రద్దీ కనుగుణంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. భక్తులు స్వామివారిని సులభతరంగా దర్శించుకునే విధంగా ఏర్పాటు చేయాలని ఆలయ అధికారులను ఆమె ఆదేశించారు.

# ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ అర్బన్ మండలం పరిధిలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు 07 లక్షల 95 వేలు,వేములవాడ రూరల్ మండల పరిధిలోని 30 మంది లబ్ధిదారులకు 8 లక్షల 91 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..

## శ్రీ వేంకటేశ్వర స్వామి వారి సేవలో రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో భాగంగా ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# రేవంత్ రెడ్డి నిజాయితీ కలిగిన మోసగాడు అన్ని వర్గాలను మోసం చేస్తున్నాడు: కేటీఆర్

**మహేశ్వరం:రాజేంద్రనగర్ జనవరి 11,తెలుగు వెలుగు ప్రతినిధి.**





నిరుద్యోగుల ఆందోళనపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయాలి: బీఆర్ఎస్ డిమాండ్

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాయితీ కలిగిన మోసగాడని, అధికారంలోకి రావడానికి ఇచ్చిన హామీలను ఒక్కటినీ అమలు చేయకుండా 24 నెలలుగా ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.ఈ రోజు తెలంగాణ భవన్‌లో రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, వారి అనుచరులు కేటీఆర్, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత కార్తీక్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రెట్టింపు పెన్షన్లు, రైతుబంధు, దళిత బంధు, రెండు లక్షల ఉద్యోగాలు, పీఆర్సీ వంటి అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం కనీస స్పందన చూపడం లేదని మండిపడ్డారు.నిరుద్యోగ యువతీ--యువకులను వెంటనే పిలిచి ప్రభుత్వం భరోసా ఇవ్వాలని, ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేవలం మీడియా హెడ్‌లైన్ల కోసమే విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను వాస్తవంగా అమలు చేయాలని కోరారు. దిల్‌సుఖ్‌నగర్, ఆర్టీసీ క్రాస్‌రోడ్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న విద్యార్థులు, నిరుద్యోగుల ఆందోళనలను ప్రభుత్వం గౌరవించాలని సూచించారు. ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లో బట్టల షాపు ప్రారంభోత్సవానికి వెళ్లిన ముఖ్యమంత్రి, పక్కనే ఉన్న గాంధీనగర్‌లో నిరుద్యోగులతో సమావేశం కావడానికి ఎందుకు వెళ్లలేదని కేటీఆర్ ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగ నియామక పత్రాలను చూపించి అవి తనవేనని చెప్పుకోవడం పూర్తిగా అబద్ధమని, ఇటువంటి మోసాలు ఎక్కువ కాలం నిలవవని హెచ్చరించారు.

రేవంత్ రెడ్డి రైతులు, రైతు కూలీలు, కౌలుదారులు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, ప్రభుత్వ ఉద్యోగులు ఇలా అన్ని వర్గాలను మోసం చేశారని ఆరోపించారు. హామీలు అమలు చేయమని ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి బూతుల భాషలో మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి తెలిసిన ఏకైక భాష అదే అని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ పార్టీ 24 నెలల వైఫల్య పాలన కారణంగా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు దిగజారాయని, వ్యాపారాలు కుదేలయ్యాయని, ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని తెలిపారు. ఈ పరిస్థితికి పూర్తిగా రేవంత్ రెడ్డి ప్రభుత్వమే కారణమని స్పష్టం చేశారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిచిందని, గత పది సంవత్సరాల్లో హైదరాబాద్ నగరంలో జరిగిన అభివృద్ధిని ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని అన్నారు. గతంలో ఉన్న కరెంట్ కోతలు, తాగునీటి సమస్యలు, అస్తవ్యస్త రోడ్లను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా పరిష్కరించిందని గుర్తు చేశారు. మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సమస్యలు 90 శాతం పైగా పరిష్కరించామని తెలిపారు.

పార్టీ మారి కాంగ్రెస్‌లో చేరిన ఫిరాయింపు ఎమ్మెల్యేల పరిస్థితి దయనీయంగా మారిందని కేటీఆర్ విమర్శించారు. నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలమని, స్పీకర్ వద్ద మాత్రం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలమని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్‌లో చేరడానికి గల అభివృద్ధి కారణాలు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్‌కు రావాల్సిన మెట్రో ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేసిన అంశంపై సీఎం రేవంత్ రెడ్డితో కలిసి సమాధానం చెప్పాలని కేటీఆర్ కోరారు.

# 13న కరీంనగర్ కు వెలిచాల రాజేందర్ రావు రాక.



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 11**
అల్గునూరు చౌరస్తా నుంచి భారీ ర్యాలీ ఘన స్వాగత కార్యక్రమం
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన వెలిచాల రాజేందర్ రావు మొట్టమొదటిసారిగా ఈ నెల 13వ తేదీన మంగళవారం కరీంనగర్ రానున్నారు. అలుగునూరు చౌరస్తా వద్ద మంగళవారం ఉదయం 11 గంటలకు కాంగ్రెస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ వివిధ సంఘాల నాయకులు ముఖ్యులు, అభిమానులు వెలిచాల రాజేందర్ రావుకు ఘన స్వాగతం పలుకనున్నారు. అనంతరం వారితో కలిసి భారీ ర్యాలీ మధ్య వెలిచాల రాజేందర్ రావు గీత భవన్ చౌరస్తా వద్దకు చేరుకుంటారు. అక్కడ జరిగే సంబురాల్లో పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1:00గంటకు డిసిసి కార్యాలయంలో రాజేందర్ రావు ప్రెస్ మీట్ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమానికి డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, గ్రంథలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్, ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్, కాంగ్రెస్ నేత ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు మాజీ ఎమ్మెల్యేలు వివిధ నామినేటెడ్ హోదాల్లోని నాయకులు ముఖ్య నేతలు. బ్లాకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధాల సంఘాలు అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, రాష్ట్ర జిల్లా కాంగ్రెస్ ప్రతినిధులు, జిల్లా కార్యవర్గ సభ్యులతోపాటు కాంగ్రెస్ నాయకులు,పలువురు నేతలు హాజరుకానున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ఉపసర్పంచులు కార్యకర్తలు వెలిచాల అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వెలిచాల ప్రజా కార్యాలయం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

# ఐఎంఏ ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు

**తెలంగాణ పల్లెల సంప్రదాయాలను మైమరిపించిన సంక్రాంతి వేడుకలు**



**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 11**
తెలంగాణ గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలను తలపించేలా ఐఎంఏ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలు కన్నుల పండుగగా, అంగరంగ వైభవంగా సాగాయి. తెలంగాణ ఆచారాల ప్రకారం పిల్లలకు భోగిపండ్ల రుహోత్సవం, సంప్రదాయ వంటకాలతో ఆడంబరంగా భోజన కార్యక్రమం నిర్వహించామని ఐఎంఏ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ఆకుల శైలజ తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, సంక్రాంతి వేడుకలు కేవలం పండుగ పరిమితంగా కాకుండా మన సంస్కృతి, విలువలను భావితరాలకు పరిచయం చేసే వేదికలుగా నిలుస్తాయన్నారు. వైద్యులు తమ బిజీ వృత్తి జీవితంలో నుంచి కొంత విరామం తీసుకొని ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం మానసిక ప్రశాంతతనూ, సామాజిక అనుబంధాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్యులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు, సంప్రదాయ వస్త్రధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. బొమ్మల కొలువు, భోగిమంటలు, గంగిరెద్దులు, హరిదాసు వేషధారణలతో పల్లె వాతావరణాన్ని సజీవంగా ప్రతిబింబించారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి.

ఈ వేడుకలకు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి. కిషన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సంస్కృతిని కాపాడుకోవడంలో ఇటువంటి సంఘాల పాత్ర కీలకమని ప్రశంసించారు. ఉమెన్స్ డాక్టర్ వింగ్ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ స్వీటీ అనూప్, మాజీ ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బి.ఎన్. రావు, డాక్టర్ విజయేందర్ రెడ్డి, డాక్టర్ శోభ, డాక్టర్ అలీమ్, డాక్టర్ ఎం.ఎల్.ఎన్. రెడ్డి తదితర ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు. ?

# ప్రజాకవి తత్వవేత్త బ్రహ్మశ్రీ ఆధ్యాత్మిక విశ్వ గురువు డాక్టర్ నాగుల సత్యం గౌడ్ కు యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్సు లో చోటు

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్ జనవరి 11**
కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతి అధ్యక్షులు, ప్రజాకవి రచయిత వ్యక్తిత్వ వికాస నిపుణులు, అంతర్జాతీయ స్థాయి వరల్డ్ రికార్డ్ అవార్డు గ్రహీత, తత్వవేత్త బ్రహ్మశ్రీ ఆధ్యాత్మిక విశ్వ గురువు డాక్టర్ నాగుల సత్యం గౌడ్ సామాజిక సేవలు రచనలు వారి ఆధ్యాత్మిక సేవలను ఇంటర్నేషనల్ గ్లోబల్ ఈవెంట్ మరియు అంతర్జాతీయ భారత్ వరల్డ్ రికార్డ్ పలు సంస్థల వ్యవస్థాపకులు కదరి వెంకటరమణ రావు ... సత్యం గౌడ్ సేవలను గుర్తించి ... వీరిని ఇంటర్నేషనల్ యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డుకు ఎంపిక చేసి, ఈ యొక్క అవార్డును హైదరాబాదులోని రవీంద్ర భారతి మెయిన్ హాల్లో .. పలు సంస్థల వ్యవస్థాపకులు కదిరి వెంకట రమణారావు, ఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథి ఫార్మర్ చైర్మన్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ తెలంగాణ స్టేట్, కోలేటి దామోదర్ గుప్తా మరియు డాక్టర్ శివ నాగార్జున రెడ్డి, ఫిలిం ఆర్టిస్టు ఐశ్వర్య, డాక్టర్ పి. ఝాన్సీరామ్ సత్యంగాడుకు పట్టు శాలువా కప్పి, మెడల్ ధరింపజేసి, బొకేను అందజేసి, సన్మాన పత్రంతో పాటు యూనివర్సల్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డు ప్రధానం చేసి ఆదివారం ఘనంగా సన్మానించారు .. ఈ సందర్భంగా ఈ యొక్క కార్యక్రమ నిర్వాహకులు, ఈ కార్యక్రమంకు వచ్చిన ముఖ్య అతిథి కోలేటి దామోదర్ గుప్తా, దైవజ్ఞ శర్మ, డాక్టర్ శివ నాగార్జున రెడ్డి మాట్లాడుతూ...





సత్యం గౌడ్ ఆధ్యాత్మిక సేవలు, వారి రచనలు సామాజిక సేవలు, వెలకట్టని విలువలన్నారు. ఇంతటి అపార జ్ఞానం కలిగిన సత్యం గౌడ్ దైవాంశ సంభూతులన్నారు. ఇంతటి ఆధ్యాత్మికంగా మనం ఏర్పరచుకున్న విలువలపై అనార్కళంగా మాట్లాడే శక్తి కలిగిన సత్యం గౌడ్ సమాజానికి ఎంతో ఉపయోగపడటం అభినందనీయం అన్నారు. అనంతరం ఆధ్యాత్మిక విశ్వగురువు సత్యంగాడు మాట్లాడుతూ ... ప్రతి ఒక్కరూ మనసును అదుపులో పెట్టుకొని, మనసు నిర్మలం పరుచుకొని ప్రశాంతంగా బతకాలి అన్నారు. ఎందరో కళాకారులను, ఆర్టిస్టులను నృత్య కళాకారులను కవులను రచయితలను సామాజిక వేత్తలను ప్రోత్సహిస్తూ వారిని ఆదరిస్తూ వారిలో ఉన్న ప్రతిభను బయటికి తీసి ఎందరికో వారి సంస్థల వక్షణ అవార్డులు రివార్డులు సత్కారాలు చేసి తనదైన శైలిలో వెంకట రమణారావు చేస్తున్న వారి సేవలు అపారమన్నారు. మనుషులు ఒకరికి ఒకరు నష్టం చేసుకోకుండా మనిషి మనిషికి సహకరించే దృక్పథాన్ని అలవర్చుకొని, ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. మనిషి జన్మలో మనిషికి మహోన్నతమైన మంచి మనసు ఉంటుందని, ఆ యొక్క మనసును సత్ప్రయోజనాలకు, సేవా భావాలకు ఆదర్శప్రాయంగా మెదులుతూ, మనం ఏర్పరచుకున్న మంచి మానవత్వాన్ని కాపాడుకుంటూ, ఆదర్శవంతంగా జీవించలనున్నారు. సమాజాని, కిదేశానికి మూల స్తంభాలాంటి వారు నేటి యువత విద్యార్థులేనని, ఇందుకు ప్రతి విద్యార్థి ప్రయోజకుడుగా ఎదిగి నవ సమాజ నిర్మాణానికి పునాదిగా నిలవాలన్నారు. విద్యార్థులు యువత చెడు వేసినాలకు దూరంగా ఉండి దేశ అభివృద్ధికి తోడ్పడుతూ, సమాజ సేవలో భాగస్వాములు కావాలని సత్యంగాడు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు అంటరాని స్వార్థాన్ని వదులుకొని లోక కళ్యాణంలో భాగస్వాములు కావాలని సత్యంగాడు ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల వ్యవస్థాపకులు, సామాజికవేత్తలు గురువులు కవులు రచయితలు డాన్స్ మాస్టర్లు, టీవీ సీరియల్ ఆర్టిస్టులు, నటులు నృత్య కళాకారులు వారి యొక్క పేరెంట్సుదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలే ప్రాణ రక్షణకు మూలాధారం

**- హుజురాబాద్ ఎంవీఐ కంచి వేణు**

**తెలుగు వెలుగు ప్రతినిధి హుజురాబాద్,జనవరి:11**
రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించినప్పుడే ప్రమాదాలను నివారించగలమని, తద్వారా తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడుకోవచ్చని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ఎంవీఐ కంచి వేణు మాట్లాడుతూ, వాహనాల్లో పరిమితికి మించి లోడ్ మోసుకెళ్లడం లేదా అనుమతికి మించి ప్రయాణికులను రవాణా చేయడం భారతీయ రహదారి భద్రతా నిబంధనల ప్రకారం తీవ్రమైన నేరమని స్పష్టం చేశారు. ముఖ్యంగా ఓవర్‌లోడింగ్ వల్ల వాహనాలపై నియంత్రణ తగ్గిపోతుందని, అధిక బరువు కారణంగా బ్రేకులు సరిగా పనిచేయక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.

అలాగే పరిమితికి మించిన బరువు కారణంగా వాహనాల టైర్లు పేలిపోయే ప్రమాదం ఉండడంతో పాటు, వాహనం సడన్‌గా ఆగిపోవడం లేదా బోల్తా పడే అవకాశాలు కూడా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ విధమైన ప్రమాదాల్లో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని, కుటుంబాలు రోడ్డు ప్రమాదాల వల్ల తీవ్రంగా నష్టపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.



ఓవర్‌లోడ్ వాహనాల వల్ల రహదారులు వేగంగా పాడైపోతాయని, దీని వల్ల ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని తెలిపారు. రోడ్ల మరమ్మతులకు కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని, ఈ పరిస్థితికి ప్రధాన కారణాల్లో ఓవర్‌లోడింగ్ ఒకటని అన్నారు. అందువల్ల ప్రతి వాహన యజమాని తన వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (ఆర్‌సి)లో పేర్కొన్న గ్రాస్ వెహికల్ వెయిట్ (జీవీడబ్ల్యూ)ను ఎట్టి పరిస్థితుల్లోనూ మించకూడదని సూచించారు.

ప్రయాణికుల వాహనాల విషయానికొస్తే, సీటింగ్ సామర్థ్యానికి మించి ప్రయాణికులను తీసుకెళ్లడం చట్టవిరుద్ధమని తెలిపారు. ముఖ్యంగా ఆటోలు, బస్సులు, ట్రాక్టర్లు, టాటా ఏసులు వంటి వాహనాల్లో అధిక సంఖ్యలో ప్రయాణికులను తరలించడం అత్యంత ప్రమాదకరమని, చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని హెచ్చరించారు.

నిబంధనలు అతిక్రమించిన వాహనాలను గుర్తించినప్పుడు, అదనపు లోడ్‌ను డ్రైవర్ లేదా వాహన యజమాని స్వంత ఖర్చుతో అక్కడికక్కడే అన్‌లోడ్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా నిబంధనలు ఉల్లంఘించిన డ్రైవర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, డ్రైవింగ్ లైసెన్స్‌ను మూడు నెలల పాటు రద్దు చేయడంతో పాటు, అవసరమైతే వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌ను కూడా సస్పెండ్ చేయవచ్చని హెచ్చరించారు.

రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, కేవలం రవాణా శాఖ అధికారుల మీదే బాధ్యత వేసి తప్పించుకోవద్దని ఆయన అన్నారు. వాహనదారులు స్వయంగా బాధ్యత తీసుకొని రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తేనే ప్రమాదాలను పూర్తిగా తగ్గించవచ్చని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం, వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి అంశాలపై కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్ తదితరులు పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని, ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను తగ్గించగలమని ఎంవీఐ కంచి వేణు తెలిపారు.

# రెస్పాన్సిబుల్ ఫౌండేషన్ చైర్మన్ పానగంటి హేమలత పుట్టినరోజుం శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ సిబ్బంది



**రంగారెడ్డి జిల్లా:చంపాపేట్ డివిజన్, జనవరి 11, తెలుగు వెలుగు ప్రతినిధి.**
చంపాపేట్ డివిజన్ లో ఈ రోజు రెస్పాన్సిబుల్ ఫౌండేషన్ చైర్మన్ పానుగంటి హేమలత పుట్టిన రోజు సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు మున్సిపల్ సిబ్బంది జ్ఞాపికను అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడిన ఫౌండేషన్ చైర్మన్ పానుగంటి హేమలత, మున్సిపల్ సిబ్బంది ప్రజల ఆరోగ్యం కోసం తమ స్వంత ఆరోగ్యాన్ని కూడా పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారని ప్రశంసించారు. మున్సిపల్ సిబ్బందికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, వారికి ఏ విధమైన సేవ చేసినా దానిని ముక్తి ఫలంగా భావిస్తానని తెలిపారు. వారికి ఎలాంటి సహాయం అవసరం ఉన్నచో మానవతా దృక్పథంతో ప్రతి ఫలాపేక్ష లేకుండా సహాయం చేయగలనని ఆమె మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శరత్ బాబు, సంతోష్, బాయమ్మ, సంపూర్ణ, నీలమ్మ, బి. భారతమ్మ, అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

# పాత వేతనాలు కొనసాగించకుంటే నేటి నుంచి విధుల బహిష్కరణ



**తెలుగు వెలుగు ప్రతినిధి, జ్యోతి నగర్(రామగుండం), జనవరి 11:**
పాత వేతనాలైన రూ. 23,800 కొనసాగించకుంటే సోమవారం నుంచి అద్దె వాహన డ్రైవర్లందరూ విధులు బహిష్కరిస్తున్నట్లు ఐఎన్టియూసి అనుబంధ అద్దె వాహన డ్రైవర్ల వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు భూమళ్ల చందర్ తెలిపారు. ఎన్టిపిసి పిటిఎస్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డ్రైవర్ల తో కలిసి ఆయన మాట్లాడారు. ఇటీవల ఎన్టిపిసి యాజమాన్యం కొత్త వాహనాలను అద్దె ప్రాతిపదికన తీసుకుందని తెలిపారు. ఇందులో వాహన యజమానులు తక్కువ వేతనాలకు కొత్తవారిని డ్రైవర్లు గా తీసుకొని పాత డ్రైవర్లను వేధింపులకు గురి చేస్తున్నారని వివరించారు. గతంలో ఎన్టిపిసీ యజమాన్యం, వాహన యజమానులతో కలిసి తాము వేతనాల పెంపుపై నిర్ణయం తీసుకోవడంతో అద్దె వాహనాల అద్దెలను యాజమాన్యం పెంచిందని గుర్తు చేశారు. కొత్తగా అద్దె వాహన కాంట్రాక్టు పొందిన యజమానులు 20 ఏళ్లుగా పనిచేస్తున్న డ్రైవర్లను పక్కన పెట్టాలని చూస్తున్నారని తెలిపారు. పాత డైవర్ల కొనసాగింపుపై స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ సానుకూలంగా స్పందించి.. న్యాయం చేయాలని ఎన్టిపిసిని కూడా ఆదేశించారని వివరించారు. సోమవారం నుంచి అద్దె వాహన యజమానులు పాతవేతనం కొనసాగించకుంటే విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. విలేకరుల సమావేశంలో డ్రైవర్లు ఈ.శ్రీనివాస్ యాదవ్, బి.సాగర్, బి.ప్రశాంత్, టి.నరేష్, పి.సంతోష్ యాదవ్, ఎం.సతీష్, ఎస్.ధనుంజయ్, ఎం.శ్రీరాములు, నారాయణ, రాజేందర్, వంశీ, మధు, అజయ్, సాయికుమార్, శివసాయి తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం.. మానవత్వాన్ని చాటుకున్న గ్రామీణ వైద్యులు

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట, జనవరి 11:**
మండల పరిధిలోని చిన్న కోమటి పల్లె గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు తిరునగరి వేణుగోపాల్ సతీమణి వైష్ణవి ఇటీవల అకాలంగా మృతి చెందడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ హృదయవిదారక ఘటనతో దిగ్భ్రాంతికి గురైన గ్రామీణ వైద్యులు, మానవతా దృక్పథంతో బాధిత కుటుంబానికి అండగా నిలిచారు.జిల్లా అధికార ప్రతినిధి పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో ఆదివారం వేణుగోపాల్ నివాసానికి చేరుకున్న వైద్యులు, కుటుంబ సభ్యులను పరామర్శించి వారి దుఃఖాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పుతూ, ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షంచారు.

అనంతరం వైష్ణవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అక్కడున్న వారంతా మౌనం పాటిస్తూ ఆమెకు నివాళులర్పించడంతో వాతావరణం విషాదంగా మారింది. చిన్న వయసులోనే వైష్ణవి మృతి చెందడం పట్ల పలువురు కన్నీటి పర్యంతమయ్యారు.



ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి పైడిపల్లి భీమన్న మాట్లాడుతూ, వేణుగోపాల్ కుటుంబానికి ఈ కష్టసమయంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. "ప్రాణ నష్టం ఎప్పటికీ తీరదు.. కానీ మనం చూపించే సానుభూతి, సహాయం కొంతైనా మనోధైర్యాన్ని ఇస్తుంది" అని పేర్కొన్నారు. వేణుగోపాల్ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు.

గ్రామీణ వైద్యుల ఐక్యతను చాటుతూ జమ్మికుంట, ఇల్లందకుంట మండలాలకు చెందిన పలువురు వైద్యులు ముందుకొచ్చి బాధిత కుటుంబానికి రూ.40 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కేవలం వైద్య సేవలకే పరిమితం కాకుండా, సమాజానికి మానవీయ సేవలు అందించడంలో గ్రామీణ వైద్యులు ముందుంటారని ఈ సందర్భంగా మరోసారి రుజువైంది.

ఈ సహాయ కార్యక్రమం గ్రామస్థుల మన్ననలను పొందింది. కష్టకాలంలో తోడుగా నిలిచిన వైద్యుల చర్యను గ్రామ ప్రజలు అభినందించారు. సమాజంలో ఐక్యత, సహకారం ఎంత అవసరమో ఈ సంఘటన చాటి చెప్పిందని పలువురు వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల అధ్యక్షుడు మండల జయమూర్తి, వేముల అశోక్, సలీం పాషా, పంజాల తిరుపతి, ధీటి భీమన్న, కొడం శంకర్, నాగేశ్వర్ రావు షిండే, అశోక్ రాజేందర్, హరి, శీను, చిరంజీవి, దామోదర్, తుక్కరావు తదితరులు పాల్గొని బాధిత కుటుంబానికి సానుభూతి తెలిపారు.

గ్రామీణ వైద్యులు చూపిన ఈ మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని, ఇలాంటి సహాయక చర్యలు మరింత మందికి ప్రేరణగా మారాలని పలువురు అభిప్రాయపడ్డారు.

# అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంఖుస్థాపన చేసిన సుడా చైర్మన్

**తెలుగు వెలుగు కరీంనగర్ జనవరి 11**
26 వ డివిజన్ ఆదర్శనగర్ లో 20 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంఖుస్థాపన చేశారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇరుకు రోడ్లు ఉన్న చోట్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నామని దీని వల్ల రోడ్లు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు.చాలా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతిని ఉందని ఒక్కొక్కటి గా అన్ని రోడ్లు డ్రైనేజీలను మెరుగు పరచుకుంటూ ముందుకు వెళ్తున్నామని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు అంజన్ కుమార్,మాజీ కార్పొరేటర్ ఆర్ష మల్లేశం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,దండి రవీందర్,గీసా శ్రీనివాస్,మన్నె పద్మారావు,కొందటి లక్ష్మినారాయణ, మన్నె పద్మావతి,గీసా కాంతమ్మ,దినేష్,సిగిరి రవి,కుంభం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ప్రవేశించేందుకు యత్నం

భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించేందుకు యత్నించిన ఓ చైనా మహిళ అరెస్ట్ అయ్యారు. ఆమెను ఉత్తర్‌ప్రదేశ్‌లోని మహారాజ్‌గంజ్ జిల్లా ఇండో-నేపాల్ సరిహద్దు ప్రాంతంలో సశస్త్ర సీమా బల్ బలగాలు అదుపులోకి తీసుకున్నాయని ఓ సీనియర్ అధికారి వెల్లడించారు. సదరు మహిళల వద్ద ఉన్న డాక్యుమెంట్ల ఆధారంగా ఆమె పేరు హువాజియా జీ అని, ఆమెను చైనా దేశీయురాలిగా గుర్తించినట్టు నౌతన్వా స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు. సరైన వీసా, పాస్‌పోర్టులు లేకుండానే హువాజియా ఇండియాలోకి చొరబడేందుకు ప్రయత్నించిందనీ. అందుకే ఆమెను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు.

# మా నాన్న విలేకరి అని చెప్పుకోవడానికి నేనుచాలాగర్వపడుతున్నాను.

## - తండ్రి వృత్తి పట్ల కూతురి గర్వం,
## - డాక్టర్: పర్కాల పావని




**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధిజనవరి 11**

అక్షరమే ఆయుధం.. ప్రజాహితమే లక్ష్యం, సీనియర్ జర్నలిస్ట్ పర్కాల సమ్మయ్య గౌడ్ అక్షర ప్రయాణం.

36 ఏళ్ల సుదీర్ఘ పాత్రికేయ ప్రస్థానం,విలువలజర్నలిజానికి నిలువెత్తు సాక్ష్యం పర్కాల సమ్మయ్య గౌడ్. కూతురు పార్కాల పావని గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూనిజం రాయడంలో నిర్భీతి.. ప్రజాక్షేత్రంలో అక్షర విజేత, మా నాన్న ఒక ఆదర్శ జర్నలిస్ట్. అనిరాజకీయ పరిశోధనా పాత్రికేయంలో సరికొత్త ఒరవడి..పర్కాల సమ్మయ్య గౌడ్

జర్నలిజం పాఠం.కష్టాల కొలిమిలో కాకలు తీరిన యోధుడు, అక్షర విజేత పర్కాల సమ్మయ్య గౌడ్‌కు కూతురి నీరాజనం. తెలియజేశారునేర్చుకోవడంలో శిష్యుడు.. నేర్పడంలో గురువు. వార్తలు రాయడం నేర్చుకున్న దగ్గరి నుండి ఇతరులకు నేర్పే స్థాయి వరకు ఎదిగిన తీరుకు నిప్పుల మీద నడక లాంటి వృత్తిలో నిబద్ధత, ఆకలిని, కష్టాలను ఓర్చి పనిచేస్తున్న తీరుకురాజకీయ పరిశోధనలో పదునైన అక్షరం, ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం గురించికుట్రలను దాటుకుని.. ప్రజా పక్షపాతిగా...ఎదురైన అవమానాలు, వెన్నుపోట్లను అధిగమించిన తీరుకు

తండ్రి వృత్తి పట్ల కూతురి గర్వం,సమాజానికి సందేశం. డాక్టర్: పర్కాల పావని భావోద్వేగం.అక్షరమే శ్వాస.. ప్రజా హితమే ధ్యాస, సీనియర్ జర్నలిస్ట్ పర్కాల సమ్మయ్య గౌడ్ 36 ఏళ్లప్రస్థానం.రాజకీయ పరిశోధనా పాత్రికేయంలో తనదైన ముద్ర.. నేటి తరం విలేకరులకు ఆదర్శప్రాయం మా డాడీ అని డాక్టర్: పర్కాల పావని అభినందన లు తెలిపారుమా నాన్న విలేకరి.

ఇప్పటికీ మా నాన్న నా శిష్యుడు. మా నాన్నంటే నాకు ప్రాణం. మా నాన్న విలేకరి అని చెప్పుకోవడానికి నేను గర్వపడుతున్నాను.మా నాన్న విలేకరి. మా నాన్న న్యూస్ కవరేజ్ కి వెళితే ఎక్కడ తింటాడో ఎక్కడ కడుపు కాలుతుందో తెలియదు. మా నాన్న చేసేది అంతా ప్రజాహితం కోసం,

మా కోసమే, మా నాన్నే మాకు మొదటి దైవం. మా నాన్నకు కష్టాలు తెలుసు కష్టాల్లోని సుఖాలు తెలుసు. మా నాన్నకు ఎండా తెలుసు వాన తెలుసు చలి తెలుసు ఇప్పటికి కూడా వాటికిలెక్కచేయకుండా ప్రయాణిస్తూనే ఉంటాడు విలేకరిగా..వార్తలు ఇలా రాయాలి అని వేలు పెట్టి చూపాను. ఇప్పుడు మా నాన్న కొండెక్కాడు రాజకీయ పరిశోధన పాత్రికేయుడు అయ్యాడు. మా నాన్న ఎందరికో విలేకరి వృత్తిలో మేలుకోలుపులు నేర్పాడు గురువుగా తయారయ్యాడు.

నిజాన్ని నిర్భయంగా రాయడమే మా నాన్నకు అలవాటు.ఎన్నో కేసులు అనుభవించాడు రక్షణకు మాస్కులు పెట్టుకున్నాడు మాస్ లాంటి వార్తలు రాస్తున్నాడు అదే మాకు గర్వం మానాన్నఅనిచెప్పుకోవడానికి.

36 ఏళ్ల ఆయన సుదీర్ఘ జర్నలిజం వృత్తిలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు ఇప్పటికికూడాఎదుర్కొంటూనే ఉన్నాడు ఏది ఏమైనా మా నాన్న అక్షర విజేత అని

మా నాన్నకు వెన్నుపోట్లు తెలుసు ఎవరు కుట్రలు పన్నుతున్నారో తెలుసు. ఎవరు అభినందిస్తుంటారో

తెలుసు.ఎవరుఅవమానిస్తున్నారో తెలుసు. అన్నీ తెలుసు వాటిని పక్కకు నెట్టి జర్నలిజం వృత్తిలో తన ప్రయాణం సాగిస్తూనే ఉంటాడు అందుకే మా నాన్నంటే నాకు ప్రేమ గౌరవం, మా నాన్న విలేకరి అని చెప్పుకోవడానికి గర్విస్తున్నాను... డాక్టర్: పర్కాల పావని. సీనియర్ జర్నలిస్ట్, రాజకీయ పరిశోధన పాత్రికేయులు సంపాదకులు పర్కాల సమ్మయ్య గౌడ్జర్నలిజం వృత్తిలోకి వచ్చే కొత్త తరానికి ప్రస్తుతం కొనసాగుతున్న విలేకరులకు ఒక మార్గదర్శిగా, ఆదర్శంగా ఉండేలా ఈ వ్యాసాన్ని మరింత లోతుగా, పదునైన పదజాలంతో ఇక్కడ మలిచాను.అక్షరమే ఆయుధం.. ప్రజాహితమే లక్ష్యం, సీనియర్ జర్నలిస్ట్ పర్కాల సమ్మయ్య గౌడ్ ప్రస్థానం.జర్నలిజానికి ఒక దిశానిర్దేశం.నేటి కాలంలో జర్నలిజం అంటే కేవలం సమాచారం అందించడం మాత్రమే కాదు, అది ఒక సామాజిక బాధ్యత. విలువలతో కూడిన పాత్రికేయానికి నిలువెత్తు సాక్ష్యం పర్కాల సమ్మయ్య గౌడ్. 36 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో ఆయన గీసుకున్న అక్షర గీత ఎందరో యువ పాత్రికేయులకు పాఠ్యగ్రంథం. ఒక సామాన్య విలేకరిగా ప్రయాణం మొదలుపెట్టి, రాజకీయ పరిశోధనా పాత్రికేయుడిగా ఎదిగిన మా నాన్న ప్రస్థానం ప్రతివిలేకరిఅలవర్చుకోవాల్సిన ఆదర్శం.నిరంతర అన్వేషణ, వయసుతో నిమిత్తం లేని తపన.

జర్నలిజంలో ఉండాల్సింది వయసు కాదు, వార్త పట్ల ఆసక్తి. సమ్మయ్య గౌడ్ నేటికీ అదే ఉత్సాహంతో పనిచేయడం జర్నలిస్టులకు ఒక సందేశం. ఎండ, వాన, చలి, ప్రకృతి వైపరీత్యాలను సైతం లెక్కచేయకుండా క్షేత్రస్థాయిలోకి వెళ్లి వార్తలు సేకరించడం ఆయన వృత్తి నిబద్ధతకు నిదర్శనం. వార్త కోసం ఆకలిని సైతం మర్చిపోయే ఆయన తత్వం, వృత్తి పట్ల ఉండాల్సిన అంకితభావాన్ని చాటి చెబుతుంది. అక్షర గౌరవం: శిష్యుడి స్థాయి నుంచి గురువు వరకు నేర్చుకోవడానికి వయసు, హోదా అడ్డంకి కాదు అని నిరూపించిన వ్యక్తి మా నాన్న. వార్తలు ఎలా రాయాలో నా దగ్గరే నేర్చుకున్న నిగర్వి. తనలోని ఆ నేర్చుకునే తత్వమే ఆయనను నేడు ఎందరో విలేకరులకు గురువుగా, మార్గదర్శిగా నిలబెట్టింది. తన అక్షరాల్లో నిజాన్ని నింపడం, ఆ నిజాన్ని నిర్భయంగా సమాజం ముందు ఉంచడం ఆయన అలవాటు. విలువల జర్నలిజం: ఒత్తిళ్లకు లొంగని ధైర్యంరాజకీయ పరిశోధనలో లోతుపాతులు తెలిసిన సమ్మయ్య గౌడ్ కి ఎన్ని సవాళ్లు ఎదురైనా వెనక్కి తగ్గలేదు. నిర్భీతి: అక్రమ కేసులు, బెదిరింపులు ఎదురైనా, మాస్కులు పెట్టుకుని రక్షణ పొందారు తప్ప, కలం పోరాటాన్ని ఆపలేదు.విజ్ఞత: కుట్రలు చేసేవారు, వెన్నుపోటు పొడిచేవారు సమాజంలో ఎందరో ఉంటారు. కానీ వాటన్నింటినీ పక్కకు పెట్టి, వృత్తి ధర్మాన్నే దైవంగా భావించడం ఆయన గొప్పతనం. మాకు కూడా గొప్పతనం, ప్రజా పక్షపాతి అక్షర విజేత: ఒక జర్నలిస్ట్ ఎప్పుడు విజేత అవుతాడు.? తన అక్షరం సామాన్యుడి గొంతుకగా మారినప్పుడు. సమ్మయ్య గౌడ్ రాసే ప్రతి వార్త ప్రజా హితం కోసమే ఉంటుంది. అందుకే ఆయన 'అక్షర విజేత'. కుటుంబం కంటే వృత్తికే ప్రాధాన్యతనిస్తూ, సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించే ఆయన జీవనశైలి నేటి తరం జర్నలిస్టులకుస్ఫూర్తిదాయకం.

నిజమైన జర్నలిస్ట్ ఎప్పుడూ అలసిపోడు. పర్కాల సమ్మయ్య గౌడ్ 36 ఏళ్ల ప్రయాణం మనకు నేర్పే పాఠం ఒక్కటే, నిజాన్ని నమ్ము.. అక్షరాన్ని ఆయుధంగా మలుచుకో.. అప్పుడు నువ్వే అక్షర విజేతవు అవుతావు. అటువంటి గొప్ప పాత్రికేయుడి వారసురాలిగా, నేను ఆయన కూతురిగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం. ఆయన అక్షర ప్రయాణం నిరంతరం సాగాలని, మరెందరో జర్నలిస్టులకు ఆయన ఆదర్శంగా నిలవాలని కోరుకుంటున్నాను.

అక్షర సేద్యంలో మూడు దశాబ్దాల సమ్మయ్య గౌడ్ ప్రస్థానం. తండ్రికి కూతురి అక్షర నీరాజనవ్యాసం: డాక్టర్ పర్కాల పావని.ఒక విలేకరి జీవితం నిరంతరం నిప్పుల మీద నడక వంటిది. సమాజం కోసం, ప్రజాహితం కోసం తన కాలాన్ని, కడుపు ఆకలిని సైతం లెక్కచేయకుండా అక్షర యుద్ధం చేసే యోధుడు జర్నలిస్ట్. అటువంటి నిబద్ధత గల పాత్రికేయ వృత్తిలో 36 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసుకుని, నేటికీ అదే ఉత్సాహంతోదూసుకుపోతున్న అక్షర విజేత పర్కాల సమ్మయ్య గౌడ్. రాజకీయ పరిశోధనా పాత్రికేయుడిగా, సంపాదకులుగా ఆయన సాగిస్తున్న ప్రస్థానం ఒక స్ఫూర్తిదాయకపాఠం.గురువుగాశిష్యుడిగా అక్షర యోధుడిగా.. సమ్మయ్య గౌడ్ ప్రయాణంలో ఒక అద్భుతమైన మలుపు ఉంది. వార్తలు ఎలా రాయాలో తన బిడ్డ దగ్గరే ఓనమాలు నేర్చుకున్న శిష్యుడిగా ప్రారంభమై, నేడు వందలాది మంది విలేకరులకు మార్గదర్శిగా, గురువుగా ఎదిగిన తీరు అమోఘం. అక్షరం శక్తి తెలిసిన వ్యక్తి కాబట్టే, ఆయన రాజకీయ పరిశోధనలో లోతైన విశ్లేషణలు చేస్తూ 'మాస్ట వార్తలతో ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారు.

కష్టాల కొలిమిలో కాకలు తీరిన యోధుడువిలేకరిగా ఆయన ప్రయాణం పూల బాట కాదు. ఎండకు ఎండి, వానకు తడిసి, చలిని లెక్కచేయకుండా వార్తల కవరేజ్ కోసం ఆయన పడ్డ శ్రమ వర్ణనాతీతం. నిజాన్ని నిర్భయంగా రాయడం ఆయన నైజం. ఆ క్రమంలో ఎదురైన అక్రమ కేసులు, బెదిరింపులను ఆయన చిరునవ్వుతో ఎదుర్కొన్నారు. అనుభవం: తన వృత్తిలో ఎందరో మిత్రులను, మరెందరో విమర్శకులను చూశారు. వెన్నుపోట్లు పొడిచేవారు, కుట్రలు పన్నేవారు ఎదురైనా.. వాటన్నింటినీ పక్కకు నెట్టి తన లక్ష్యం వైపు సాగడం ఆయనకే చెల్లింది.తండ్రి గర్వపడేలా.. కూతురిభావోద్వేగం:సమాజపు మాట: మా నాన్న విలేకరి అని చెప్పుకోవడానికి నేను గర్వపడుతున్నాను అని డాక్టర్ పర్కాల పావని చెప్పే మాటల్లో ఒక తండ్రి పట్ల ఉన్న గౌరవం, ఒక వృత్తి పట్ల ఉన్న నిబద్ధత కనిపిస్తాయి. తన తండ్రే తనకు మొదటి దైవమని, ఆయన కష్టాల్లోని సుఖాలను చూస్తూ పెరిగానని ఆమె పేర్కొన్నారు. సమాజ శ్రేయస్సే ధ్యేయంగా, అక్షరాన్ని ఆయుధంగా మలచుకుని 36 ఏళ్లుగా ప్రజాక్షేత్రంలో పోరాడుతున్న పర్కాల సమ్మయ్య గౌడ్ నిజమైన 'అక్షర విజేత'. రాజకీయ విశ్లేషణలో ఆయన వేసే అడుగులు, చేసే పరిశోధనలు భావి తరాల జర్నలిస్టులకు ఒక పాఠం. ఒక తండ్రిగా ఆయన సాధించిన విజయం కంటే, ఒక నిబద్ధత కలిగిన పాత్రికేయుడిగా ఆయన సంపాదించుకున్న గౌరవం. అక్షరం ఉన్నంత వరకు ఆయన ప్రస్థానం సాగుతూనే ఉంటుంది. సమాజంలో తండ్రి కష్టాలకు అక్షర సేద్యంతో, కన్న కూతురు.ఆవిష్కరించడం,కూతురు కన్న తండ్రికి ఇచ్చే సమాజానికిఆదర్శవంతకరమైన, అపురూపమైన గర్వం. అని ఆమె తెలియజేశారు

# శివంపేట మండలం గుండ్లపల్లి సర్పంచ్ మమత నరసింహ యాదవ్ నుసన్మానించిన బంజారాహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు భూమన్న

### - గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తా గుండ్లపల్లి సర్పంచ్ మమత నరసింహ యాదవ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధిజనవరి 11**

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం శివంపేట మండలం గుండ్ల పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిచిన మమత నరసింహ యాదవ్ ను తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు భూమన్న బంజర హిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ పిలుపు మేరకు ఆదివారం నాడుఅప్పిగూడ హైదరాబాద్ నందు సన్మానం కార్యక్రమంలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తెలంగాణ సర్పంచ్ లా ఫారం అధ్యక్షుడు భూమన్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ రాజ్యసభ సభ్యుడు బడుగు లింగన్న యాదవ్ నల్గొండ మాజీ ఎంపీగడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలంగాణ ప్రశ్నించే గొంతు పృధ్వి చేతుల మీదుగా సన్మానం చేయడం జరిగింది కార్యక్రమంలో మన గుండ్లపల్లి గ్రామస్తులు చిట్టబోయిన శ్రీనివాస్ యాదవ్ నక్కలపల్లి మల్లేష్ యాదవ్ పెంజర్ల యాదగిరి యాదవ్ పెంజర్ల ఆనంద్ యాదవ్ అగ్రహారం ఎల్లయ్య యాదవ్ చిట్టబోయిన మల్లేష్ యాదవ్ కొలుగూరి నరసింహ పాల్గొన్నారు ఈ సందర్భంగా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని శివంపేట మండలంలోని ఉన్నటువంటి తమ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేయడానికి తమ యాదవ సంఘం సభ్యులు కూడా





ఎంతో తనకు వారి అండ దండలతో మా యొక్క గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపి విధంగానే తెలంగాణ రాష్ట్ర యాదవ సంఘ సభ్యులమే కాకుండా ప్రతి పార్టీలో ఉన్నటువంటి యాదవ నాయకులు అందరి సహకారంతో తమ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి అనే ఉద్దేశంతోనే తాను రాజకీయ ప్రవేశం చేశానని తమ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి అంటే అందరి సహకారం ఉంటే మా చిన్న గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే పదంలోనే ఉంటానని గ్రామ అభివృద్ధి తన ధ్యేయంగా పరిగణిస్తానని తాను తెలుగు వెలుగు ప్రతినిధి కి చరవాణి ద్వారా తెలియజేశారు మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మారు మూలన ఉన్న తమ గ్రామాన్ని గుర్తించి తమకు సన్మానాన్ని నిర్వహించిన యాదవ కుల పెద్దలకు ఎంతో రుణపడి ఉంటానని పత్రిక ముఖంగా తెలియజేయడం జరుగుతుందని తాను ఎక్కడో ఉన్న వాడిని ఎంతో ఎత్తుగా మన యాదవ కుల సభ్యులు పిలిపించుకొని సన్మానించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన తెలియజేశారు మును ముందు రానున్న రోజుల్లో తమ గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేసే విధంగానే తన పరిపాలన చేస్తానని గ్రామంలోని ఉన్నటువంటి ఎటువంటి సమస్యనైనా తమ దృష్టికి తీసుకువస్తే తాను ఎటువంటి ఎవరికి ఇబ్బందులు లేకుండా సమస్యలను తీర్చగలనని నమ్మకం నాపై ఉంచి గ్రామంలోని ఎటువంటి అలజడులు జరగకుండా అందరూ తనతో కలిసి మెలిసి ఉంటే గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని తాను ఆశాభావం వ్యక్తం చేశారు గ్రామం అభివృద్ధి చెందాలి అంటే గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమని ప్రతిపక్ష నాయకులు ప్రతి సమస్యను వేలు వెత్తే చూపే విధంగానే చూస్తారని అలాంటి సమస్యలను గ్రామ ప్రజలు పట్టించుకోకుండా గ్రామ అభివృద్ధి కోసమే అందరం పాటుపడితేనే మన గ్రామం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రతి విషయం లోతుగా ఆలోచించి గ్రామ అభివృద్ధికి అందరం పాటుపడే విధంగానే ఉండాలని ఆయన తెలియజేశారు

# మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా

### రూ.2.58 కోట్లు కొల్లగొట్టిన సైబర్ మోసగాళ్లు ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు

**తెలుగు వెలుగు హైదరాబాద్,జనవరి 10 :**

పెట్టుబడుల పేరుతో మాజీ ఐపీఎస్ అధికారి భార్యకు సైబర్ నేరగాళ్లు వలవేసి, దాదాపు రూ.2.58 కోట్లు కొల్లగొట్టారు.స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్‌లో చిట్కాలు చెబుతామంటూ తొలుత వాట్సప్ సందేశం పంపించారు. ఆమెకు అవగాహన లేకపోకవడంతో.. తన భర్త నెంబరును ఆ వాట్సప్ గ్రూప్‌లో యాడ్ చేయించారు. స్టాక్స్‌లో 500శాతం లాభాలు వస్తాయని, ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని నమ్మించారు. వాట్సప్‌లో నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. దీంతో సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వరకు మాజీ ఐపీఎస్ భార్య లావాదేవీలు నిర్వహించారు. మొత్తం 19 లావాదేవీల్లో రూ.2.58 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఆపడంతో మళ్లీ పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేశారు. పెట్టుబడి పెట్టకుంటే ఇప్పటి వరకు పెట్టిన డబ్బు పోతుందని ఆమెను బెదిరించారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి భర్త గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహించినట్టు సమాచారం. కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

# అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం

### - నమాజ్ చేసేందుకు యత్నించిన కాశ్మీర్ యువకుడు

అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. కాంప్లెక్స్ ఆవరణలో నమాజ్ చేసేందుకు ప్రయత్నించిన కశ్మీర్ యువకుడిని భద్రతా సిబ్బంది శనివారంనాడు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కాంప్లెక్స్‌లోని దక్షిణ గోడల ప్రాంతం వద్ద ఉన్న సీతాదేవి వంటగది (÷ూతిబిజీ ఖీజీబనీతి) సమీపంలో ఆ యువకుడు నమాజ్‌కు ప్రయత్నించినట్టు సమాచారం. కశ్మీరీ సంప్రదాయ దుస్తులు ధరించిన యువకుడు గేట్ డీ1 ద్వారా రామాలయంలోకి ప్రవేశించాడు. అతనిని కశ్మీర్‌లోని షోపియాన్ నివాసి అహ్మద్ షేక్‌గా గుర్తించారు. అతన్ని ఆపేందుకు ప్రయత్నించగా ఒక మతానికి చెందిన వ్యక్తుల సపోర్ట్ కోరుతూ నినాదాలు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అతన్ని భద్రతా సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. రామాలయం ట్రస్టు సైతం వెంటనే స్పందించలేదు.రోవైపు.. రామాలయానికి 15 కిలోమీటర్ల లోపు నాన్-వెజిటేరియన్ ఆహారాన్ని సరఫరా చేయరాదంటూ జిల్లా యంత్రాంగం శు క్రవారం నాడు ఒక అధికారిక ప్రకటన జారీచేసింది. అతిథులకు నాన్-వెజిటేరియన్ ఆహారం, ఆల్కహాలిక్ డ్రింకులు సరఫరా చేయరాదని హోటళ్లు, వసతి గృహాలకు హెచ్చరికలు జారీచేసింది. ఆన్‌లైన్ ఆర్డర్ ఇచ్చిన టూరిస్టులకు నాన్‌వెజ్ సరఫరా చేస్తున్నట్టు తమకు సమాచారం అందడంతో రామాలయం, సమీప ప్రాంతాల్లో ఆన్‌లైన్ డెలివరీపై నిషేధం విధించామని అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ మాణిక్ చంద్ర సింగ్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా

రూ.2.58 కోట్లు కొల్లగొట్టిన సైబర్ మోసగాళ్లు ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు

**తెలుగు వెలుగు హైదరాబాద్,జనవరి 10 :**

పెట్టుబడుల పేరుతో మాజీ ఐపీఎస్ అధికారి భార్యకు సైబర్ నేరగాళ్లు వలవేసి, దాదాపు రూ.2.58 కోట్లు కొల్లగొట్టారు.స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్‌లో చిట్కాలు చెబుతామంటూ తొలుత వాట్సప్ సందేశం పంపించారు. ఆమెకు అవగాహన లేకపోకవడంతో.. తన భర్త నెంబరును ఆ వాట్సప్ గ్రూప్‌లో యాడ్ చేయించారు. స్టాక్స్‌లో 500శాతం లాభాలు వస్తాయని, ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని నమ్మించారు. వాట్సప్‌లో నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. దీంతో సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వరకు మాజీ ఐపీఎస్ భార్య లావాదేవీలు నిర్వహించారు. మొత్తం 19 లావాదేవీల్లో రూ.2.58 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఆపడంతో మళ్లీ పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేశారు. పెట్టుబడి పెట్టకుంటే ఇప్పటి వరకు పెట్టిన డబ్బు పోతుందని ఆమెను బెదిరించారు. దీంతో మోసపోయానని గ్రహించిన బాధితురాలు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి భర్త గతంలో కేంద్ర దర్యాప్తు సంస్థలో కీలక బాధ్యతలు నిర్వహించినట్టు సమాచారం. కేసు నమోదు చేసుకున్న హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు.

# అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం

అయోధ్య రామాలయం క్లాంప్లెక్స్‌లో భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. కాంప్లెక్స్ ఆవరణలో నమాజ్ చేసేందుకు ప్రయత్నించిన కశ్మీర్ యువకుడిని భద్రతా సిబ్బంది శనివారంనాడు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కాంప్లెక్స్‌లోని దక్షిణ గోడల ప్రాంతం వద్ద ఉన్న సీతాదేవి వంటగది (÷ూతిబిజీ ఖీజీబనీతి) సమీపంలో ఆ యువకుడు నమాజ్‌కు ప్రయత్నించినట్టు సమాచారం. కశ్మీరీ సంప్రదాయ దుస్తులు ధరించిన యువకుడు గేట్ డీ1 ద్వారా రామాలయంలోకి ప్రవేశించాడు. అతనిని కశ్మీర్‌లోని షోపియాన్ నివాసి అహ్మద్ షేక్‌గా గుర్తించారు. అతన్ని ఆపేందుకు ప్రయత్నించగా ఒక మతానికి చెందిన వ్యక్తుల సపోర్ట్ కోరుతూ నినాదాలు చేసినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం అతన్ని భద్రతా సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. కాగా, ఈ ఘటనపై జిల్లా యంత్రాంగం ఇంతవరకూ ఎలాంటి ప్రకటన చేయలేదు. రామాలయం ట్రస్టు సైతం వెంటనే స్పందించలేదు.రోవైపు.. రామాలయానికి 15 కిలోమీటర్ల లోపు నాన్-వెజిటేరియన్ ఆహారాన్ని సరఫరా చేయరాదంటూ జిల్లా యంత్రాంగం శుక్రవారం నాడు ఒక అధికారిక ప్రకటన జారీచేసింది. అతిథులకు నాన్-వెజిటేరియన్ ఆహారం, ఆల్కహాలిక్ డ్రింకులు సరఫరా చేయరాదని హోటళ్లు, వసతి గృహాలకు హెచ్చరికలు జారీచేసింది. ఆన్‌లైన్ ఆర్డర్ ఇచ్చిన టూరిస్టులకు నాన్‌వెజ్ సరఫరా చేస్తున్నట్టు తమకు సమాచారం అందడంతో రామాలయం, సమీప ప్రాంతాల్లో ఆన్‌లైన్ డెలివరీపై నిషేధం విధించామని అసిస్టెంట్ ఫుడ్ కమిషనర్ మాణిక్ చంద్ర సింగ్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## బ్రిటీష్ పాలకుల గుండెల్లో వణుకు పుట్టించిన రేనాటి యోధుడు వడ్డె ఓబన్న: జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎం. వెంకటాద్రి గారు

**●రాయచోటి పోలీస్ కార్యాలయంలో ఘనంగా వడ్డె ఓబన్న 219వ జయంతి వేడుకలు.**

**●ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అదనపు ఎస్పీ (అడ్మిన్) గారు.**

**తెలుగు వెలుగు న్యూస్, మదనపల్లి/రాయచోటి, జనవరి 11:**

బ్రిటీష్ వలస పాలనపై తొలి స్వాతంత్ర్య గళం విప్పిన వీర యోధుడు, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సేనాధిపతి వడ్డె ఓబన్న చరిత్ర చిరస్మరణీయమని అన్నమయ్య జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ ఎం. వెంకటాద్రి గారు కొనియాడారు.జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు,



ఆదివారం ఉదయం రాయచోటిలోని పోలీస్ కార్యాలయంలో వడ్డె ఓబన్న 219వ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న చిత్రపటానికి అదనపు ఎస్పీ గారు పూలమాలలు సమర్పించి ఘన నివాళులర్పించారు.

**ఈ సందర్భంగా అదనపు ఎస్పీ గారు మాట్లాడుతూ..**

"1807, జనవరి 11న నంద్యాల జిల్లా నొస్సం



గ్రామంలో జన్మించిన వడ్డె ఓబన్న, సామాన్యుల హక్కుల కోసం, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గొప్ప విప్లవకారుడు. 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి ముందే, దక్షణ భారతదేశంలో బ్రిటీష్ వారి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా గర్జించిన రేనాటి వీరుడు ఆయన. ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సైన్యానికి నాయకత్వం వహించి, ఆంగ్లేయుల వెన్నులో వణుకు పుట్టించిన చరిత్ర ఓబన్న గారిది. అటువంటి మహనీయుని ఆశయాలను గౌరవిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం నేడు అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోంది." అని పేర్కొన్నారు.

## విరాట్ నగర్ కాలనీలో స్వచ్ఛమైన నీటి కోసం సర్పంచ్ శ్రీను గౌడ్

**చింతపల్లి జనవరి 11 (తెలుగు వెలుగు న్యూస్)**

చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో ప్రజా సంక్షమం లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ ఆనంతుల శ్రీను గౌడ్ నాయకత్వంలో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పంచాయతీ పాలన ముందుకు సాగుతోంది. ఈ క్రమంలో గొల్లపల్లి గ్రామ పరిధిలోని విరాట్ నగర్ కాలనీలో త్రాగునీటి సరఫరాకు ఉపయోగిస్తున్న వాటర్ ట్యాంక్‌ను పూర్తిస్థాయిలో శుద్ధి చేయించారు. కాలనీవాసులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన త్రాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ శ్రీను గౌడ్ తెలిపారు. ట్యాంక్ శుద్ధి ద్వారా నీటిలో కలుషితాన్ని నివారించి, నీటి వల్ల వచ్చే వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలో త్రాగునీటి సరఫరా వ్యవస్థను పటిష్టం చేయడంతో పాటు పారిశుధ్యం, రహదారులు, వీధిదీపాలు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కారానికి కూడా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని



అన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం - ఎంపీ పుట్టా మహేష్.

**తెలుగు వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 11 ద్వారకాతిరుమల.**

కూటమి ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులంతా నిరంతరం అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు .

ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ద్వారకా తిరుమలలోని కృష్ణుని గుడి వద్ద ఉన్న మల్టీ పర్పస్ భవనంలో అదనపు వసతి గదుల నిర్మాణం ఆధునీకరణ పనులకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో కలిసి ఏలూరు ఎంపీ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సమాజంలో అన్ని కులాలు ఐకమత్యంతో ముందుకు సాగినప్పుడే అభివృద్ధి లక్ష్యలు సాధించుకోగలమన్నారు. అన్ని శుభకార్యాలకు, వేడుకలకు ఉపయోగపడే విధంగా ఈ



మల్టీ పర్పస్ భవనాన్ని ఆధునీకరించడంతో పాటు పేదలకు అందుబాటులో ఉండేవిధంగా నిర్వహణ చేపట్టాలని కోరారు. భవనంలో అదనపు వసతి గదుల నిర్మాణానికి 49 లక్షల నిధులు ఇస్తున్నట్లు ఎంపీ ప్రకటించారు. గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుతో మంచి అనుబంధం ఉందన్న ఎంపీ ఈ ప్రాంత అభివృద్ధికి కూడా తనవంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ద్వారకాతిరుమలలో అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్న ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. జేపీ ఛైర్మన్ పద్మశ్రీ మాట్లాడుతూ పుట్టా మహేష్ కుమార్ వంటి బీసీ నేత, యువకుడు ఏలూరు పార్లమెంటుకు ఎంపీగా రావటం అదృష్టం అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు,బీసీ నేతలు ,కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి రూ.5 లక్షలు విరాళం.

**తెలుగు వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 11 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి ఆదివారం గన్నవరం వాస్తవ్యులు జె.వి పూర్ణచంద్రరావు రూ. 5,00,000/- ఆలయ కార్యాలయంలో చెక్కు ద్వారా జమ చేశారు. దాతలకి దేవస్థానం ఈవో వై . భద్రాజి విరాళం బ్రాండు ను అందజేసి అభినందించారు.దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు. ఈ క్రమంలో ఏఈఓ నటరాజురావు, ఏఈఓ రమణ



రాజు ఉన్నారు.

## తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఆవకాయ అమరావతి ఉత్సవం.

**●మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.**

**తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి: (భవానిపురం )జనవరి 11:**

ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు పాటు పాల్గొన్న ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.తెలుగు సినిమా, సాహిత్యం, కళల వైభవాన్ని చాటి చెప్పేలా కూటమి ప్రభుత్వం విజయవాడ వేదికగా ఆవకాయ అమరావతి ఉత్సవాలను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించినట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట



కృష్ణప్రసాద్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, టీమ్ వర్క్స్ ఆర్ట్స్ సంయుక్త నిర్వహణలో విజయవాడలో భవానీపురం పున్నమి ఘాట్ వద్ద నిర్వహిస్తున్న ఆవకాయ అమరావతి ఉత్సవాలలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ , విజయవాడ సెంట్రల్ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు పాటు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్. మాట్లాడుతూ తెలుగు సంస్కృతి సంప్రదాయం ఉట్టిపడేలా సినిమా, సాహిత్యం, కళలు, వంటకాలు సృజనాత్మకతో కూడిన బహుముఖ ప్రదర్శనల ద్వారా ఏపీ సాంస్కృతిక వైభవాన్ని చాటేందుకు ఆవకాయ అమరావతి ఉత్సవం సరైన వేదికన్నారు.

## అయ్యప్పల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి.

**తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి (మైలవరం) జనవరి 11:**

మైలవరానికి చెందిన పలువురి అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమం ఈరోజు శనివారం మైలవరంలోని శివాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి అప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి అయ్యప్ప స్వామి కరుణాకటాక్షలతో సకల జనులందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ నూతన సంవత్సర



సందర్భంగా ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో వైసిపి మైలవరం పట్టణ అధ్యక్షులు పాల నారాయణరెడ్డి పాల్గొన్నారు.

## తంబి 81 వ వర్ధంతి మహోత్సవాలు పెద్దవుటపల్లి

**●నవదిన ప్రార్థనలు ఎనిమిదవ రోజు**

**పెద్దఅవుట పల్లి, జనవరి 11 తెలుగు వెలుగు ప్రతినిధి సురేష్**

తంబి వర్ధంతి వేడుకలలో బాగంగా ఎనిమిదవ రోజు రెవ. ఫాదర్ ఉన్నం కిరణ్ (డైరెక్టర్, సోషల్ సర్వీస్ సెంటర్, గుంటూరు మేత్రాసనం ) దివ్యబలిపూజ సమర్పించారు. "దేవుడు మానవజాతిని తన పోలికలో సృష్టించెను" (సోదర ప్రేమ) గురించి మాట్లాడుతూ మానవుడు దేవుని ప్రతిరూపం కనుక దైవిక స్వభావము, దైవీక సుగుణాలతో ఉంటారని తెలిపారు. దేవుడు మన తండ్రి, మనం ఆయన బిడ్డలము కనుక మనం ఒకరితో ఒకరు సోదర భావం తో జీవించాలని తెలిపారు. దేవుడు మనలను ఎంతగానో ప్రేమిస్తున్నారు కాబట్టి ఆయన మానవ జాతిని తన పోలికలతో సృష్టించడమే కాకుండా తన రక్తాన్ని మనకోసం సిలువలో చిందించి తన ప్రాణాన్ని మానవ జాతి కోసం అర్పించారు. కాబట్టి మనం ఆయన చూపిన మార్గం లో నడుస్తూ ఆయన సుగుణాలు అలవరచుకుంటూ, దేవుడు మనకు ఒసగిన ధన్యమైన మానవజన్మను ధన్యకరంగా స్వీకరించి, దేవునికి మహిమను చేకూరుస్తూ



జీవించాలి అని తెలియచేశారు.

దైవ సేవకుడు బ్రదర్ జోసఫ్ తంబి గురించి మాట్లాడుతూ తంబి సాటివారిని దేవుని అడుగుజాడలలో జీవింప చేయడానికి ఎంతగానో కృషి చేశారని, దేవుని యందు అపారమైన భక్తి విశ్వాసమును కలిగి జీవించారని, అందరిని దేవుని బిడ్డలుగా భావించారు. అందరిలో క్రీస్తు రూపాన్ని చూశారు. అందరిలో మంచిని, అందరినీ సమదృష్టితో చూశారని కుల, మత, భాష, ప్రాంతీయ బేధాలు లేకుండా అందరినీ ప్రేమించారని పేదలకు సహాయం చేసేవారని, వారికి సహాయం చేయడానికి భిక్షటన చేశారు. శాంతిస్థాపనకు కృషిచేశారని గుర్తుచేశారు. నేడు తంబిగారు మన మధ్యలో లేనప్పటికీ తన ప్రార్థన ద్వారా ఎంతోమంది ఎన్నో మేలులు పొందుతున్నారని, ఇవన్నీ తంబి సోదర ప్రేమకు



నిదర్శనమని తెలియచేశారు. మనం కూడా తంబి అడుగుజాడలలో నడవాలని తెలియచేశారు

నేటి నవదిన ప్రార్థనలో దేశ పాలకుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నేటి నవదిన ప్రార్థనను కొనియాడిన చిన్నవుటపల్లి సంఘస్థుల కొరకు ప్రార్థించారు. పూజానంతరం తంబి పుణ్యక్షత్ర రెక్టర్ రెవ. ఫాదర్ జోసఫ్ పాలడుగు, విచారణ గురువులు రెవ.అభిలాష్ గోపు మరియు సహాయక గురువులు కలిసి నేడు దివ్యపూజాబలిని సమర్పించిన రెవ. ఫాదర్ ఉన్నం కిరణ్ ని సన్మానించారు. తంబి పుణ్యక్షత్ర ప్రాంగణమంతా భక్తులతో, నవదిన ప్రార్థనలతో, తంబి వర్ధంతి వేడుకలకు ముస్తాబవుతూ, రంగు రంగుల లైట్లతో అందంగా, కిటకిట లాడుతున్న జనాలతో సందడిగా కన్నులకు ఆనందాన్ని, హృదయానికి సంతోషాన్ని కలిగిస్తూ పండగ వాతావరణాన్ని ముందే తలపిస్తుంది.

## శ్రీ వారి నిత్యాన్నదానానికి విరాళం.

**తెలుగు వెలుగు న్యూస్ ఏలూరు జిల్లా జనవరి 11 ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు భక్తులు ఆదివారం 2,00,117/-రూపాయలు విరాళంగా అందజేశారు .అందులో భాగంగా భీమవరం చెందిన ఎం వినోద్ చంద్ర దంపతులు1,00,001/-, మరొక దంపతులు పెంటపాడు చెందిన యన్. గనిరెడ్డి దంపతులు రూపాయలు 1, 00,116/- ఆలయ కార్యాలయం లో జమ చేశారు . దాతలకు దేవస్థానం సూపర్నెంట్ కే వి దుర్గా ప్రసాద్ విరాళం బాండ్లను అందజేసి దాత కుటుంబాలకు స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని



## మాచర్ల పట్టణం లో ఘనంగా జరిగిన వడ్డే ఓబన్న జయంతి కార్యక్రమం

**తెలుగు వెలుగు న్యూస్, మాచర్ల,జనవరి 11;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో వడ్డే ఓబన్న జయంతి సందర్భంగా వెంకటేశ్వర మహాల్ సెంటర్ వద్ద ఉన్నటువంటి వడ్డే ఓబన్న విగ్రహానికి మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు, యువ నాయకులు జూలకంటి గౌతమ్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని ఓబన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షమ సంఘ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి



అధ్యక్షులు కొమెర దుర్గారావు, టిడిపి సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు, యెనుముల కేశవరెడ్డి, మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి, కొమెర అనంతరాములు, కొమెర శివ పలువురు వడ్డెర కులస్తులందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గారావు గౌతమ్ రెడ్డి ని శాలువాతో సత్కరించారు.

## 24,25 వార్డుల్లోని మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన సంక్రాంతి సంబరాలు

**తెలుగు వెలుగు న్యూస్, మాచర్ల, జనవరి 11;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని 24,25 వార్డుల్లో గల ప్రభుత్వ మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజికవర్గ తెలుగు యువత అధ్యక్షులు కోమటివీరు మరియు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్కూల్ యాజమాన్యం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.



# గన్నవరంలో వైభవంగా 'శ్రీ లక్ష్మ నరసింహ సంక్రాంతి రైతు సంబరాలు'

## -- విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే యార్లగడ్డ

**గన్నవరం జనవరి 11 తెలుగు వెలుగు ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ యార్డు ప్రాంగణంలో "శ్రీ లక్ష్మ నరసింహ సంక్రాంతి రైతు సంబరాలు -- 2026" అత్యంత వైభవంగా నిర్వహించారు. తొలుత ఎమ్మెల్యే యార్లగడ్డ భోగి మంటలను వేసి సంబరాలను ప్రారంభించారు. తెలుగువారి సంస్కృతిని, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో రైతులను ప్రోత్సహించేందుకు ఒంగోలు, పుంగనూరు, కపిల జాతులకు చెందిన జాతీయ స్థాయి ఆవుల అందాల పోటీలు నిర్వహించి, విజేతలకు భారీ నగదు బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో ఒంగోలు జాతి ఆవుల విభాగంలో పళ్ళు కలిపిన ఆవులు విభాగం, 6 పళ్ళ విభాగం, నాలుగు పళ్ళ విభాగం , రెండు పళ్ళ విభాగం, పళ్ళు కలిపిన పుంగనూరు ఆవులు, 2,4,6 పళ్ళ పుంగనూరు ఆవులు, మరియు కపిల జాతి ఆవుల విభాగాల్లో విజేతలకు క్యాష్ బహుమతులు అందచేశారు. సుమారు 6.5 లక్షల మొత్తం బహుమతులు అందచేశారు. ఆవుల అందాల పోటీలతో పాటు గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా భోగి మంటలు, గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, కోలాటం మరియు మహిళలకు సంప్రదాయ ముగ్గుల పోటీలను నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల రంగవల్లులు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ తెలుగు పండుగలలో సంక్రాంతి అత్యంత పెద్ద పండుగ అని మన పాడిపంటలు, పశుసంపదే మనకు అసలైన ఆస్తి అని అన్నారు. నిరంతరం కష్టపడి పశుపోషణ చేస్తున్న రైతులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. అంతరించిపోతున్న మన జాతి సంపద అయిన పుంగనూరు, ఒంగోలు జాతి ఆవుల పోషణను మనం కాపాడుకోవాలి,



వాటిని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది అని పిలుపునిచ్చారు. రైతులను ప్రోత్సహించాలనే లక్ష్యంతోనే ఈ జాతీయ స్థాయి ఆవుల అందాల పోటీలు నిర్వహించామని, విజేతలకు భారీ నగదు బహుమతులు అందజేస్తున్నామని తెలిపారు. గ్రామీణ సంస్కృతిని కాపాడటంలో మహిళల పాత్ర కీలకమని కొనియాడారు. ప్రతి ఇంటి ముంగిట ముగ్గులు వేసి, గంగిరెద్దులు, హరిదాసులను ఆహ్వానిస్తూ సంప్రదాయాలను గౌరవిస్తున్న మన మహిళల కోసం ప్రత్యేకంగా ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కక్షపూరితంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులన్నింటినీ మాఫీ చేయిస్తానని ఎవరూ అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. కార్యకర్తలకు అండగా ఉండటంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా



నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కాసన్నేనీ రాజా, ఏఎంసి చైర్మన్ గూడవల్లి నరసింహారావు, జనసేన పార్టీ సమన్వయకర్త చలమలశెట్టి రమేష్ బాబు, బీజేపీ రాష్ట్ర రైతు మోర్చ అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, గన్నవరం ఉప సర్పంచ్ పాలడుగు నాని, టీడీపీ నాయకులు గూడపాటి తులసి మోహన్ , గొడ్డళ్ళ చిన రామారావు, కొలుసు రవీంద్రబాబు, మొవ్వ వెంకటేశ్వరరావు, గుజ్జర్లపూడి బాబూరావు, బోడపాటి రవి, బొప్పన హరికృష్ణ, మల్పూరి సాయి కల్యాణి, పొదిలి లలిత, మేడిపల్లి రమ , కానూరీ శేషు మాధవి, సూర్య కుమారి, మేకల స్వాతి, పాలడుగు మల్లిఖార్జున రావు, నెక్కంటి శ్రీదేవి, కొండేటి వెంకటేశ్వరరావు, కంభంపాటి లక్ష్మ నరసింహ , బుస్సే నాగ ప్రసాద్, బుస్సే సరిత మరియు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి యువత "చెడు వ్యసనాలుకు "దూరంగా ఉండాలి

**రూరల్ సిఐ , సంఘ సేవకులు లంకా కొండయ్య**

**తెలుగు వెలుగు న్యూస్ ప్రతినిధి మధిర జనవరి 11,**

మధిర మండలం పరిధి లో దెందుకు రు గ్రామం లో గత మూడు రోజులు నుండి జరుగున్న టెన్నిస్ బాల్ మెగా యూత్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమం లో పాల్గొన్న ప్రముఖులు మధిర రూరల్ సి డి మధు గారు, హెల్త్ సూపర్ వై జర్ లంకా కొండ య్య లు యూత్ కు సమాజం లో పట్టి పిడిస్తున్న చెడు రుగ్మా తలు గురించి ఫ్లెక్సీ చిత్ర పటాలు ద్వారా సంపూర్ణ ము గా అవగాహన పరిచ్చినారుఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రతి యువత మత్తు పదార్థా లుకు అనగా గంజా, డ్రగ్స్ కు, మరియు జోడా భాయ్. గుట్కా పాన్ మాసాలా లుకు, మధ్య పానం దూ మా పానం మొదలుగు చెడు రుగ్మా త లుకు దూరంగా ఉండాలి అని క్షని కా వేషం లో 100ఏళ్ళ జీవితాన్ని 20ఏళ్ళకు ముగించ వద్దు అని మంచి అలవాట్లు. మంచి భౌ సెత్ ను ఇస్తున్న ధి అని వారు సంపూర్ణ ము గా యువత కు సందేశం ఇచ్చినారు అదే విధంగా సి ఐ మధు గారిని లంకా కొండ య్య ను నిర్వహు కులు డి దినకర్ న్ పి ప్రభాకర్ రావు, పి మాధవ్ రావు లు కలిసి యూత్ మరియు కాలనీ పెద్ద లు చేతులు మీద గా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమం లో క్రికెట్ పోటి లో







పాల్గొన్న ప్రతి యువత పాల్గొన్నారు అదే విధంగా టీవీఎం స్కూల్ ల్లో వాలి బాల్ యూత్ కు కొండ య్య మార్నింగ్ వాక్ లో పిల్లలు కు చెడు రుగ్మా తలు ఐన ఎఐజ ఎయిడ్స్ పై సంపూర్ణ ము గా అవగాహన పరచినారు ఈ కార్యక్రమం లో టీవీఎం వాకర్స్ క్లబ్ పెద్ద లు విశ్రాంతి ఎంపీ డివో మాధవరపు నాగేశ్వరావు. వేములపల్లి విశ్వ నాదం మిగతా టీవీఎం వాకర్స్ క్లబ్ సభ్యులు వాలి బాల్ యూత్ పాల్గొన్నారు

# కల్యాణలక్ష్మ చెక్కుల పంపిణీ

**చొప్పదండి(తెలుగు వెలుగు న్యూస్):**



ఆదివారం రోజున చొప్పదండి మండలంలో కల్యాణలక్ష్మ చెక్కులు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారిచే అర్హులైన 38 మందికి పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, స్థానిక, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వివేకానంద విగ్రహ ఆవిష్కరణ

**చింతపల్లి జనవరి 11 (తెలుగు వెలుగు న్యూస్).**

చింతపల్లి మండల గోడకొండ్ల గ్రామంలో సోమవారం (జనవరి 12) నిర్వహించనున్న స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టనున్న కార్యక్రమాలకు చింతపల్లి మండల ఎస్సై ముత్యాల రామ్మూర్తిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి నిర్వాహకులు ఆహ్వానించారు.ఈ విగ్రహ ఆవిష్కరణతో పాటు యువతకు ప్రేరణ కలిగించే విధంగా నిర్వహించనున్న



కార్యక్రమాలకు పోలీసు శాఖ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఎస్సై రామ్మూర్తి తెలిపారు. కార్యక్రమాలు శాంతియుతంగా,సజావుగా జరిగేలా అవసరమైన భద్రతా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు

# ఎమ్మెల్యే చేతుల మీదుగా సిసి రోడ్లు, డ్రైనేజి పనులకు శంఖుస్థాపన

**చొప్పదండి(తెలుగు వెలుగు న్యూస్):**



ఆదివారము రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరి కాబడిన 15 కోట్ల నగరాభివృద్ధి నిధులతో ప్రతీ వార్డుకు రూ. 50లక్షల రూపాయల చొప్పున పట్టణములోని 1వ వార్డు, 4వ వార్డు, 7వ వార్డు మరియు 10వ వార్డుల యందు సిసి రోడ్లు మరియు సిసి డ్రైనేజిల నిర్మాణము అభివృద్ధి పనులకు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారి చేతుల మీదుగా శంఖుస్థాపన చేయడము జరిగినది. ఇట్టి కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ డి. నరేష్ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# లడ్డా క్యాటరింగ్ అండ్ బిర్యానీ పాయింట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న గౌతమ్ రెడ్డి

**తెలుగు వెలుగు న్యూస్, మాచర్ల, జనవరి 11;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణం లో ఆదివారం లడ్డా క్యాటరింగ్ ఈ బిర్యానీ పాయింట్ ప్రారంభోత్సవం లో మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనయుడు జూలకంటి గౌతమ్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిర్యానీ పాయింట్ నిర్వాహకులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కొమెర దుర్గారావు, మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి కుమారుడు రాజారెడ్డి, పల్నాడు విజన్ ఛానల్ లక్ష్మణ్, బిర్యానీ పాయింట్ నిర్వాహకులు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# స.హ చట్టంతో ఆటలాడుతున్న ధర్మారం మండల నాయబ్ తాహశీల్దార్ ఉదయ్ కుమార్

**- లేఖను పంపించారు సమాచారం ప్రతులు లేవు**
**- పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ లో ఆర్టిఐ పూర్తిగా నిర్లక్ష్యం**
**- చోద్యం చూస్తున్న అప్పిలేట్ అధికారి పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య**

**తెలుగు వెలుగు న్యూస్ : జనవరి 11 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

ధర్మారం మండలం తాహశీల్దార్ కార్యాలయంలో స.హ చట్టం కార్యకర్త , సోషల్ వర్కర్ బొబ్బిలి సత్యనారాయణ ఆర్టిఐ దరఖాస్తు చేస్తే పౌర సమాచార అధికారి నాయబ్ తాహశీల్దార్ ఉదయ్ కుమార్ సమాచారం ఇవ్వకపోవడంతో అప్పిలేట్ అధికారి పెద్దపల్లి ఆర్డీవో కి మొదటి అప్పీలు చేశారు. ఆర్డీవో కార్యాలయం ద్వారా అప్పీలు పై విచారణకు హాజరగుటకు నోటీసులను పౌర సమాచార అధికారి నాయబ్ తాహశీల్దార్ ఉదయ్ కుమార్ కి , బొబ్బిలి సత్యనారాయణకు పంపించారు. ఆ విచారణలో అప్పిలేట్ అధికారి ఆర్డిఓ గంగయ్య విచారణ చేయకపోగా ఆర్డీవో కార్యాలయంలో పనిచేసే డివిజనల్ పరిపాలన అధికారి రమేష్ ఆధ్వర్యంలో విచారణ జరిగింది. అట్టి విచారణలో బొబ్బిలి సత్యనారాయణ హాజరైన సందర్భంలో ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ఈ



విషయాన్ని అప్పీలేట్ అధికారి గంగయ్య కి తెలపడానికి వెళితే ఆర్డీవో సిసి అంజి , ఆర్డిఓని కలవనివ్వలేదు. ఆ తర్వాత కొన్ని రోజులకు ధర్మారం మండల నాయబ్ తాహాశీల్దార్ ఉదయ్ కుమార్ లేఖ.సంఖ్య.నెం. ఆర్టిఐ/బి/786/2025 తేదీ:06/01/2026 అను లేఖను బొబ్బిలి సత్యనారాయణకు పంపించారు. అట్టి లేఖలో తాను ఆర్టిఐ దరఖాస్తులో కోరిన 37 సంవత్సరాల పహానీలకు గాను కార్యాలయంలో అందుబాటులో ఉన్న ప్రతుల సమాచారం అని 12 సంవత్సరాలకు సంబంధించిన పహానీలను ఈ లేఖలో





జతపర్చనైనది అంటూ లేఖలో తెలుపుతూ ఆ ఒక్క లేఖను కూడా ఆర్టిఐ సెక్షన్ 2 జె 2 ధ్రువీకరణ లేకుండానే పంపించారు. కానీ విచిత్రం ఏమిటంటే ఆ లేఖ మాత్రమే వచ్చింది లేఖ కు ఎలాంటి జతపరిచిన సమాచార పత్రాలు లేవు ఒక లేఖను మాత్రమే పంపించారు. అట్టి లేఖ ఎన్వలప్ కవర్ బరువు గ్రాములు కూడా 20 గ్రాములే ఉంది అని తెలిపే ఎన్వలప్ కవర్ కు అంటించిన పోస్టల్ ఆన్లైన్ రిసిప్ట్ ఉంది. సమాచారం పేజీలు జత చేస్తే బరువు కూడా ఎక్కువ ఉండేది కదా అందులో ఒక్క పేజీ మాత్రమే ఉందని ఎక్కువ పేజీలు లేవనే తెలిపే నిదర్శనమే పోస్టల్ ఆన్లైన్ రిసిప్ట్. ఈ సందర్భంగా బొబ్బిలి సత్యనారాయణ మాట్లాడుతూ తాను చాలా సంవత్సరాలుగా ఆర్టిఐ దరఖాస్తులు చేస్తున్నానని మొదటిసారిగా సమాచారం పంపించామని లేఖలో తెలుపుతూ ఎలాంటి సమాచారం పంపించని మొదటి లేఖ ఇదేనని ఆర్టిఐ సమాచారం ఇప్పించడంలో అప్పిలేట్ అధికారి గా విచారణ చేయడంలో పూర్తిగా పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య విఫలమయ్యారని బొబ్బిలి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు


# దివ్య క్షత్రం భద్రాద్రి లో అత్యంతదివ్యంగా జరిగిన గోదావరి హారతి.

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి 11**
**బ్యూరో చీఫ్ టెంపుల్ టౌన్ భద్రాచలం**

భద్రాచలందివ్య క్షత్రం భద్రాచలంలో జిల్లా కలెక్టర్ శ్రీ జితేష్ వి పటేల్ స్పందనతో ప్రారంభమైన పుణ్య గోదావరి హారతి ఆదివారం దివ్యంగా కన్నుల పండుగగా జరిగింది. గోదావరిన దీహారతి తిలకించేందుకు వచ్చిన భక్తులు భక్తి పారవశ్యంతో జైశ్రీరామ్ జై జై శ్రీరామ్, గోదావరి మాతకు జై జైఅంటూ గోదావరి నదిలో నిమజ్జనం చేసే పూజా సామాగ్రిని స్పృశించి తన్మయత్వం చెందారు. తెలంగాణ, ఏపీ, చత్తీస్గడ్, కర్ణాటక నుండి వచ్చిన భక్తులు ఈ మహత్కార్యంలో పాల్గొని గోదావరి మాతకు జేజేలు పలికారు.
ఈకార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్



శ్రీ జితేష్ వి పాటిల్, రామాలయం కార్య నిర్వహణ అధికారి శ్రీ దామోదర్ రావు, పంచాయతీ సిబ్బంది, పాల్గొనగా, బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు రామావఝుల,రవి కుమార్, రామాయణ పారాయణికులు కృష్ణమాచార్యులు, కదంబరి కృష్ణ శర్మ, బి రామాచార్యులు, కంజర్ల. నంబులాద్రి



బి.తేజ మొదలగు పురోహితులు పాల్గొని గణపతి పూజ, గోదావరి అష్టోత్రం మొదలగు పూజా దికాలు నిర్వహించి ముందుగా శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి అనంతరం గోదావరినదీమాతకు హారతులు సమర్పించారు. ప్రతి ఆదివారం గోదావరి హారతి ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# ధనుర్మాస పూజా కార్యక్రమాలలో 27వ పాశురం సందర్భంగా కూడార్తై ప్రసాదం పంపిణీ

**తెలుగు వెలుగు న్యూస్ జనవరి:11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ కేశవాపురం కొండపై ఉన్నటువంటి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో ఆదివారం ధనుర్మాస పూజలు వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తజన సందోహం మధ్య గోదాదేవి రంగనాథ స్వామి అమ్మవార్లకు 27వ పాశురం సందర్భంగా 108 రకాల వంటలతో ప్రత్యేక పూజా



కార్యక్రమాలు తో కుడార్తై పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు



సుమారు 200 మంది భక్తులతో అనంతరం సామూహిక పఠనం చేసి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్త బృందం పాల్గొన్నారు

# పి4 ద్వారా గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

- కొత్తూరు బిసి కాలనీ స్మశాన వాటిక అభివృద్ధి పనుల ప్రారంభం
- ముఖ్య అతిథులుగా ఎంపీ, ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతులు
- గత ప్రభుత్వ గృహ నిర్మాణ అవకతవకలపై విచారణ
- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇంటి స్థలం దక్కేలా చర్యలు

**ఇందుకూరుపేట, జనవరి 11**







పదిమంది కోసం పనిచేసే వారిని గుర్తించి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా పి4 కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలిపారు. ఆదివారం బిజిఆర్ మైనింగ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సహకారంతో, గునపాటి రమేష్ రెడ్డి కృషితో ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామంలోని బిసి కాలనీ స్మశాన వాటిక అభివృద్ధి పనులను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్మ క్రతువుల భవనం, సిసి రోడ్డు, కాంపౌండ్ వాల్, దహనవాటికలను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు స్థానిక నాయకులు, అభిమానులు నేతలకు భారీ ర్యాలీతో స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గతేడాది ఇదే గ్రామంలో ఒక కోటి రూపాయల సిఎస్ఆర్ నిధుల ద్వారా స్మశానవాటికను అభివృద్ధి చేశారని, ఈ ఏడాది మరో కోటి రూపాయలతో రెండో స్మశానాన్ని తీర్చిదిద్దడం సంతోషకరమన్నారు. ఇలాంటి ప్రజోపయోగ కార్యక్రమాలు చేపడుతున్న రమేష్ రెడ్డిని, నిధులు అందజేసిన బిజిఆర్ మైనింగ్ కంపెనీ ప్రతినిధులను అభినందించారు. గ్రామానికి ఇలాంటి వ్యక్తులు ఐదుగురు ఉంటే అభివృద్ధి వేగంగా జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో బిసి కాలనీలో ఇచ్చిన ఇళ్ల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇంటి నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకుని గునపాటి రమేష్ రెడ్డి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఎన్నికల ప్రచారంలో గుర్తించిన తాగునీరు, స్మశాన వసతుల వంటి సమస్యలను ఎంపీ నిధులు, సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా క్రమంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పి4 కార్యక్రమం కింద గ్రామాలను, ప్రజలను దత్తత తీసుకోవాలని సూచించారని, ఆ దిశగా రమేష్ రెడ్డి అడుగులు వేయడం సంతోషమన్నారు. గత ప్రభుత్వం హౌసింగ్ వ్యవస్థను అస్తవ్యస్తం చేసి అనర్హులకు ఇళ్లు కేటాయించిందని విమర్శించారు. బిసి కాలనీలోని లేఅవుట్‌లో ఇళ్ల అమ్మకాలపై అధికారులతో మాట్లాడి అర్హులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. సంక్రాంతికి సొంత ఊర్లకు వచ్చేవారు తమ గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గునపాటి రమేష్ రెడ్డి, ఏకొల్లు పవన్ రెడ్డి, బెజవాడ వంశీరెడ్డి, కేతంరెడ్డి వినోద్ రెడ్డి, గుడి హరిరెడ్డి, మాదాల రమేష్ నాయుడు, రామచంద్రయ్య, నాగార్జున నాయుడు పాల్గొన్నారు.

# 48వ డివిజన్లో ఘనంగా హ్యాపీ సండే

- ప్రజల ఉల్లాసం కోసమే ఈ కార్యక్రమం
- మంత్రి పొంగూరు నారాయణ ముఖ్య అతిథి
- చిన్నారుల నృత్యాలు, మ్యాజిక్ షో ఆకట్టుకున్నాయి
- ప్రజలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుంది

**నెల్లూరు నగరం, జనవరి 11**





బిజీ లైఫ్ లో వారానికి ఒకసారి ఆటవిడుపు కోసం హ్యాపీ సండే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. నగరంలోని 48వ డివిజన్ లో హ్యాపీ సండే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు ఘన స్వాగతం పలికారు. చిన్నారుల, కళాకారుల సాంప్రదాయ నృత్య ప్రదర్శనలు, మ్యాజిక్ షో వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన యువ కళాకారులను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రజలకు వారంలో ఒకరోజు వినోదం కల్పించాలని 2014లోనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని తెలిపారు. ప్రస్తుతం 123 మున్సిపాలిటీల్లో ప్రతి ఆదివారం హ్యాపీ సండే నిర్వహిస్తున్నామని, ఇది ప్రజల్లో ఉల్లాసాన్ని నింపుతోందని పేర్కొన్నారు. గత పాలకులు ఈ కార్యక్రమాన్ని ఆపేసి ప్రజల సంతోషాన్ని హరించారని విమర్శించారు. తిరిగి 'మన రోడ్డు – మన స్వేచ్ఛ' పేరుతో దీనిని పునఃప్రారంభించామని వివరించారు. చిన్న పిల్లల్లో కనిపిస్తున్న ఉత్సాహం ఆనందం కలిగిస్తోందని, ప్రజలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం బాగుంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల అధికారి హిమబిందు, డిప్యూటీ మేయర్ తహసీన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి ధర్మవరం సుబ్బారావు, కో క్లస్టర్ ఇంచార్జి జాఫర్, ప్రెసిడెంట్ పెంచాల బాబు, ప్రధాన కార్యదర్శి కృష్ణం నవీన్, స్థానిక నేతలు, నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరును స్మార్ట్ సిటీ చేయడమే నా సంకల్పం

- మరమ్మత్తుల అనంతరం ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్ ప్రారంభం
- అభివృద్ధి పనులను వైసిపి ప్రభుత్వం అడ్డుకుంది
- ముంపు ముప్పు తప్పించేందుకు కాలువల ఆధునీకరణ
- మంత్రి పొంగూరు నారాయణ స్పష్టీకరణ

**నెల్లూరు టిబిఏఎన్ఏ), జనవరి 11**





నెల్లూరును స్మార్ట్ సిటీ చేయాలన్నదే తన సంకల్పమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. మరమ్మత్తులు పూర్తయిన ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్ ను ఆదివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఫ్లైఓవర్ పై స్వయంగా బైక్ నడిపారు. అంతకుముందు స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వ అవకతవకల వల్ల అభివృద్ధి కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం వచ్చాక వైసిపి ఆపేసిన పనులను పునఃప్రారంభించామని పేర్కొన్నారు.

1995లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మకూరు బస్టాండ్ ఫ్లైఓవర్ కు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. దీనిపై మరమ్మతుల కోసం రాకపోకలు నిలిపివేసి, 45 రోజుల్లో పనులు పూర్తి చేసి నేడు ప్రారంభించామని వివరించారు. 2017లో నెల్లూరు ముంపునకు గురైనప్పుడు చంద్రబాబు నగరంలోనే నాలుగు రోజులు ఉండి పరిస్థితిని సమీక్షించారని తెలిపారు. భవిష్యత్తులో ముంపు ముప్పు తప్పించేందుకు కాలువల ఆధునీకరణ పనులు చేస్తున్నామని, ఇందుకు ఆక్రమణదారులు సహకరించాలని కోరారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# వడ్డె ఓబన్న యువతకు స్ఫూర్తిదాయకం

- స్వాతంత్ర్య సమరయోధుడికి ఘన నివాళి
- ప్రభుత్వ అధికారిక జయంతి వేడుకలు
- బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం
- రైతులు, పేదల హక్కుల కోసం పోరాడిన ధీరుడు

**నెల్లూరు కలెక్టరేట్, జనవరి 11**





స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డె ఓబన్న జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ తిక్కన ప్రాంగణంలో వెనుకబడిన కులాల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో వడ్డె ఓబన్న జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1857 ప్రథమ స్వాతంత్ర్య సమరానికి ముందే బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుల్లో ఓబన్న ఒకరని కొనియాడారు. 1807 జనవరి 11న జన్మించిన ఆయన, గ్రామ రక్షకునిగా ఉంటూ రైతులు, పేదల హక్కుల కోసం నిరంతరం పోరాడారని వివరించారు.

బ్రిటీష్ కాలంలో గ్రామ రక్షకుల జీతాల రద్దు, రైతులపై అధిక పన్నుల విధింపును ప్రశ్నిస్తూ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి నేతృత్వంలోని ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. 1846లో కోవెలకుంట్ల ఖజానాపై దాడి చేసి నిధులను పీడిత రైతులకు పంపిణీ చేశారని గుర్తు చేశారు. వడ్డె, బోయ, యానాది, చెంచు వంటి వర్గాలను ఏకం చేసి బ్రిటీష్ దళాలను ఎదుర్కొన్నారని, 1846 అక్టోబరు 6న పీరుసోముల యుద్ధంలో వీరమరణం పొందారని పేర్కొన్నారు. ఆయన త్యాగం తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిందన్నారు. ప్రతి ఏటా జనవరి 11న ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం ఆయన సేవలకు తగిన గుర్తింపు అని వెల్లడించారు.

కార్యక్రమంలో బిసి సంక్షమ శాఖ అధికారి వెంకట లక్ష్మి, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్లు వల్లెపు మునిస్వామి, బత్తల క్రిష్ణయ్య, నాయకులు గుంజి సుధాకర్, ఉప్పు భాస్కర్, బాలాజీ, జనార్ధన్, రాధయ్య, బెల్లంకొండ శ్రీనివాసులు, నరసింహ గౌడ్, పద్మజ యాదవ్, వెంకట్, ఇందుమతి, దయాకర్, రామతులసి, లలితారాం, మల్లె లక్ష్మి, నరసింహులు పాల్గొన్నారు.

# మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ క్రీడాకారులకు అభినందనలు

- విమెన్, ఓవరాల్ కేటగిరీల్లో జిల్లా క్రీడాకారుల విజయం
- ప్రోత్సాహం అందించిన ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి
- విపిఆర్ ఫౌండేషన్ ద్వారా స్పోర్ట్స్ వేర్ పంపిణీ
- ఎంపీ, ఎమ్మెల్యే వేమిరెడ్డి దంపతులను కలిసిన విజేతలు

**నెల్లూరు ప్రతినిధి, జనవరి 11**





బాపట్ల జిల్లా పెదనందిపాడులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో విమెన్, ఓవరాల్ కేటగిరీలలో విజయం సాధించిన జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ క్రీడాకారులను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అభినందించారు. ఇటీవల జిల్లా నుంచి 80 మంది క్రీడాకారులు ఈ పోటీలకు వెళ్లగా, వారికి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సొంత నిధులతో విపిఆర్ ఫౌండేషన్ తరపున స్పోర్ట్స్ వేర్ అందజేశారు. పోటీల్లో ప్రతిభ చాటి గెలిచిన అనంతరం ఆదివారం నగరంలోని విపిఆర్ నివాసానికి వచ్చిన క్రీడాకారులు ఎంపీ, ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. క్రీడాకారులకు వేమిరెడ్డి మద్దతు ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి బసవయ్య, ఉపాధ్యక్షురాలు కోటేశ్వరమ్మ, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

**తిరుపతి, జనవరి 11**



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జనవరి 12 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు.

గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## ఆపత్కాలంలో ఆశాదీపం ముఖ్యమంత్రి సహాయ నిధి

- నిరుపేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భరోసా
- నేడు 16 మందికి 13.52 లక్షల చెక్కుల అందజేత
- ప్రభుత్వం, ప్రజల మధ్య మానవీయ బంధానికి ప్రతీక
- మంత్రి పొంగూరు నారాయణ వెల్లడి

**నెల్లూరు నగరం, జనవరి 11**





సమాజంలో అనారోగ్య పరిస్థితులు ఎన్నో కుటుంబాలను ఆర్థికంగా, మానసికంగా చిన్నాభిన్నం చేస్తున్నాయని, ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా ఆదుకుంటుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. ఆదివారం సాయంత్రం చింతరెడ్డిపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో 16 మంది లబ్ధిదారులకు 13,52,628 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇప్పటివరకు నగర వ్యాప్తంగా 308 మందికి 3,15,65,331 రూపాయల చెక్కులు అందజేసినట్లు వివరించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదని, ఇది ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఉన్న మానవీయ బంధానికి ప్రతీక అని మంత్రి కొనియాడారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడమే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ చెక్కుల పంపిణీ ద్వారా వారిలో మనోధైర్యాన్ని నింపి, త్వరగా కోలుకోవడానికి తోడ్పడాలని ఆకాంక్షస్తున్నట్లు తెలిపారు. నిరుపేదలు వైద్య ఖర్చుల గురించి చింతించాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ ప్రాంతీయ నియోజకవర్గ సభ్యురాలు విజేత రెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు, నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన కౌన్సిలర్లు

**ఆత్మకూరు జనవరి 11**



ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శ్రీధర్ గార్డెన్స్ లో జరిగిన వివాహ వేడుకల్లో మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మకూరు మున్సిపాలిటీకి చెందిన పఠాన్ జబ్బర్ ఖాన్ కుమార్తె కు, అనంతసాగరం మండలానికి చెందిన మస్తాన్వలి తో వివాహం జరిగింది. ఈ వివాహంలో ఆత్మకూర్ పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రారెడ్డి, 20వ వార్డు కౌన్సిలర్ సుర భాస్కర్ రెడ్డి ఐదవ వార్డు కౌన్సిలర్ మహబూబ్ బాషా 14వ వార్డు కౌన్సిలర్ పెంచలయ్య ఒకటో వార్డు కౌన్సిలర్ రాజశేఖర్ రెండవ వార్డ్ కౌన్సిలర్ శివకోటరెడ్డి నాయకులు వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు వధూవరులను ఆశీర్వదించారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456